


కమిషనర్ కష్టం!

ఎండోమెంట్ కమిషనర్‌కు కష్టాలు తప్పలేదు. ఆకివీడులో ఆక్రమణకు గురైన ఎండోమెంట్ భూములను పరిశీలించేందుకు బుధవారం వచ్చారు. అయితే కారు దిగి చూసేసరికి ఎదురుగా అంతా మట్టి రోడ్డు.. అయినా వచ్చిన పని వాయిదా వేయలేదు.. ఇదిగో ఇలా ప్యాంట్ పైకెత్తి నడుచుకుంటూ వెళ్లి భూములను పరిశీలించి వచ్చారు..

■16లో

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



పశ్చిమగోదావరి
16
గురువారం 3 ఆగస్టు 2017

జన సైనికులు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

వచ్చే అక్టోబర్ నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నా. పార్టీని ఆ దిశగానే నడిపిస్తా.. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ కొద్ది రోజుల క్రితం చెప్పిన మాట ఇది. దీని ప్రభావం జనసేన కార్యకర్తలపై పడింది. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న రోజు రానేరాబోతుందన్న ధీమా వీరిలో కనిపిస్తోంది. క్షేత్ర స్థాయిలో ఇదే హాట్ టాపిక్. ఇప్పటికే మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో జన సేనాపతి చేసిన వ్యాఖ్యలు సహజంగానే అన్ని పార్టీలనూ అప్రమత్తం చేసింది. జనసేన ఆవిర్భావం నుంచి ఆ పార్టీ బలాబలాలపై తలోమాట. ఈ పార్టీ ప్రభావం మరే పార్టీపై ఉండబోతుందనే ఆసక్తికర చర్చ. అంతకంటే మించి 2019 ఎన్నికల నాటికి జనసేన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే ఓట్ల చీలిక ఎలా ఉండబోతుంది, ఎవరికి నష్టం, ఎవరికి లాభం అనేదానిపైనా చర్చోపచర్చలు. ఇప్పుడు తాజాగా అక్టోబర్ నుంచి నేను కూడా రెడీ అంటూ పవన్ ముందుకు రావడంతో ఆయన సొంత జిల్లాలోనే కొంత కదలిక కనిపిస్తుంది. ఇప్పటిదాకా ఏ హోదా లేకున్నా కేవలం పవన్ అభిమానులుగా, జనసేనను సమర్థించే నేతలుగా కొందరు పార్టీ వ్యవహారాలను భుజాన వేసుకుని తిరుగుతున్నారు. ఇక్కడ ఉన్న సామాజిక పరిస్థితుల నేపథ్యంలో తామంతా పవన్ గ్రూప్‌అన్నట్టుగా కుర్రకారు ఇప్పటికే ఒక దారిలోకి వచ్చారు. సీనియర్లు ఎవరూ ఇప్పటిదాకా పెద్దగా బయట పడకపోయినా రానురాను పార్టీ తీరును బట్టి వీరు కూడా నేరుగా క్రియాశీలకంగా మారే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా జనసేన ఇచ్చిన పిలుపు మేరకు మంచి వాగ్ధాటి, విశ్లేషకులుగా గుర్తింపు పొందేందుకు వీలుగా దరఖాస్తు చేసుకోవాలని, వీరి సేవలను పార్టీ సద్వినియోగం చేసుకుంటుందని చేసిన సూచన ప్రకారమే మిగతా జిల్లాలతో మాదిరిగా ఇక్కడ కూడా సుమారు పది వేల మంది ముందుకొచ్చారు. ఈ దరఖాస్తులను వారం, పది రోజుల్లో పూర్తిగా పరిశీలించబోతున్నారు. ఎవరి సామర్థ్యం ఎంత అనే నిర్ధారణకు వచ్చిన తరువాత కొందరిని

■ మిగతా 15వ పేజీలో..



- దరఖాస్తు చేసుకున్న 10 వేల మంది
- క్రియాశీలక ప్రకటనపై అత్యధికులు సంతృప్తి
- పార్టీ భవితవ్యంపై తర్జనభర్జన
- అక్టోబర్ తరువాతే చేరికలు ఉంటాయని అంచనా
- జనసేనలో కొత్త కదలిక



గిరిజనులను అరెస్టు చేస్తున్న పోలీసులు

వివాదాస్పద భూమిలో అధికారుల సర్వే

అడ్డుకున్న గిరిజనులు.. 21 మంది అరెస్టు

అరెస్టులను నిరసిస్తూ సీపీఎం ధర్నా ■7లో

కొత్త గోదారి

శివకోడు- మల్కిపురం- నరసాపురం మీదుగా 216 జాతీయ రహదారి మళ్లించాలని ప్రభుత్వం ప్రతిపాదన

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వినతిపత్రం



కేంద్ర మంత్రి గడ్కరీకి వినతిపత్రం అందిస్తున్న ఎంపీలు, ఎమ్మెల్యే

నరసాపురం: నరసాపురం తీరంలో ఎన్నో ప్రాజెక్టులను ప్రతిపాదించిన ప్రభుత్వాలు అమల్లోకి తీసుకురాలేకపోతున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా వశిష్ఠ వారధి నిర్మాణానికి ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తెరపైకి తెచ్చింది. తీర ప్రాంతం మీదుగా ప్రతిపాదించిన 216 జాతీయ రహదారిని నరసాపురం- సఖినేటిపల్లి రేవుల మీదుగా మళ్లించాలని రాష్ట్ర ప్రభుత్వం బుధవారం కేంద్రాన్ని కోరింది. పార్లమెంటరీ టీడీపీ పక్షనేత తోట నర్సింహం ఆధ్వర్యంలో ఎంపీలు తోట సీతారామలక్ష్మి, హరిబాబు, కింజరపు రామ్మోహన్‌రావు నాయుడు, పి.రవీంద్రబాబు, గంగరాజు, స్థానిక ఎమ్మెల్యే మాధవ నాయుడు, ఎమ్మెల్సీ షరీఫ్‌లు కేంద్ర రవాణ శాఖ మంత్రి నితిన్

■ మిగతా 15వ పేజీలో..



యువ ఓటు పెరిగింది

ఉంగుటూరులో అత్యధికం ■3లో

ఖాతాలకు చేరని పరిహారం

ఆంధ్రా బ్యాంక్ ఖాతాలకు జమకాని సొమ్ము

లబోదిబోమంటున్న గిరిజనం ■6లో



జగన్‌తో జాగ్రత్త

ఎక్సైజ్‌శాఖ మంత్రి జవహర్

ఐరగవరంలో అభివృద్ధి పనిని ప్రారంభిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యే, జడ్పీచైర్మన్ ■16లో

గూడుకు.. గడువు ఆగస్టు 15

అప్పటిలోగా డీడీ చెల్లించాల్సిందే

కొత్త దరఖాస్తులు ఆహ్వానం ■16లో

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ interview

స్వయం సంఘాల ఆర్థిక స్వావలంబనకు కృషి

ఎన్.ప్రకాశరావు, మెప్మా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్



భీమవరం టౌన్ : పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతో రుణాలిప్పిస్తున్నాం. ఆర్థికంగా బలపడేందుకు వారు వ్యాపారాలు చేసుకుంటున్నారు. వాటికి సరైన మార్కెటింగ్‌ను కూడా అందిస్తే ప్రయోజనం ఉంటుంది. అందుకే ప్రతీ పట్టణంలోను రద్దీగా ఉండే ప్రాంతాలను ఎంపిక చేసి మహిళలు తయారు చేసి వస్తువులను ఏర్పాటు చేసి అమ్మకాలు చేసుకునేలా మెప్మా ఆధ్వర్యంలో స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. ఇక నుంచి ప్రతీ పట్టణంలో నెలకు ఒక రోజు స్టాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్న మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ఎన్.ప్రకాశరావుతో చిట్‌చాట్..

ఇప్పటి వరకు ఎక్కడైనా స్టాల్స్ ఏర్పాటు చేశారా?

జిల్లాలో ఏలూరులో ఏర్పాటు చేశాం.ప్రస్తుతం భీమవరంలో మెప్మా ఆధ్వర్యంలో మెప్మా బజార్‌ను నిర్వహించారు. త్వరలో అన్ని పట్టణాల్లో ఏర్పాటు చేస్తాం అవసరమైతే డీఆర్‌డీఏ వారిని కూడా కలుపుకుని ముందుకెళ్లే ఆలోచన చేస్తున్నాం.

జిల్లాలోని పట్టణాల్లో ఎన్ని గ్రూపులున్నాయి?

అన్ని పట్టణాల్లో 10,311 గ్రూపులున్నాయి ఇందులో అర్హత కలిగిన గ్రూపులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయిస్తున్నాం. గ్రూపునకు 10 లక్షల చొప్పున రుణం ఇప్పిస్తున్నాం. ఇందులో రూ. 5 లక్షలు సబ్సిడీ ఉంటుంది.

ఈ ఏడాది రుణ లక్ష్యం ఎంత?

ఈ ఏడాది రుణ లక్ష్యం రూ.256 కోట్లు రుణాలుగా ఇప్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నాలుగు నెలల్లో 59 కోట్లు మాత్రమే ఇప్పించగలిగాం. వచ్చే మార్చి నాటికి మిగిలిన రుణాన్ని బ్యాంకుల ద్వారా ఇప్పించేందుకు తమ సిబ్బందితో కలిసి కృషి చేస్తాం.

కొత్తగా గ్రూపుల ఏర్పాటుపై?

జిల్లాలో కొత్తగా 296 గ్రూపులు ఏర్పాటు చేయాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 113 గ్రూపులు ఏర్పాటు చేశాం. మిగిలిన గ్రూపులను ఏర్పాటుకు చర్యలు చేపట్టాం.

పట్టణాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన పథకాలేమిటి?

పట్టణాల్లోని పేద, నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. కొన్ని అంశాల్లో వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు కృషి జరుగుతోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు పట్టణాల్లోని మునిసిపాల్టీ కార్యాలయంలో ఉన్న మెప్మా కార్యాలయంలో సంప్రదించవచ్చు.

స్వయం సహాయక సంఘాలకు?

స్వయం సహాయక సంఘాలు రుణాలు తీసకుని వ్యాపారం చేసుకుంటామని ముందుకొస్తే వారికి కూడా శిక్షణ ఇప్పిస్తాం. అవసరమైతే బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించి వారు ఆర్థికంగా బలోపేతానికి తమ వంతు సహకారం అందిస్తాం.



వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహిస్తున్న మహిళలు

వరలక్ష్మీ వ్రతంతో సత్ఫలితాలు

ఉంగుటూరు: శ్రావణ మాసంలో ప్రతి హిందూ మహిళ వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చునని గీతామృతవాహిని సత్సంఘ్ సమన్వయకర్త కొచ్చర్లకోట అనురాధ అన్నారు. బుధవారం కైకరంలోని విజ్ఞాన భారతి పాఠశాలలో వరలక్ష్మీ వ్రత విధానాన్ని అనురాధ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విజ్ఞాన భారతి పాఠశాల ప్రిన్సిపాల్ రాంబాబు, విజ్ఞాన భారతి నిర్వాహకులు ఎం.వేణుగోపాలకృష్ణప్రసాద్, కరస్పాండెంట్ కె.అప్పారావు పాల్గొన్నారు.

నేడు మునిసిపల్ టీచర్ల ర్యాలీ

ఏలూరు అర్బన్ : జిల్లాలో నిషేధాజ్ఞలు అమలులో ఉన్న కారణంగా మునిసిపల్ టీచర్ల సమస్యలపై ప్యాప్టో-జాక్టో ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం అన్ని మునిసిపల్ కార్యాలయాల వద్ద నిర్వహించతల పెట్టిన ధర్నాలను ర్యాలీ, వినతిపత్రాల అందజేత కార్యక్రమంగా మార్చి నాటికి సమాఖ్య జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు బీవీ సాల్మన్‌రాజు, గోపీమూర్తి, ప్రసాద రాజులు తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యాయులందరూ తమ పరిధిలో గురువారం సాయంత్రం 4 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.



ఆందోళన నిర్వహిస్తున్న 104 ఉద్యోగులు (ఫైల్)

'జూనియర్ కళాశాలలు మార్గదర్శకాలు పాటించాలి'

ఏలూరు అర్బన్ : ప్రభుత్వ సెలవుదినాల్లో జూనియర్ కళాశాలల తరగతులు నిర్వహించవద్దంటూ, ఈ మేరకు పలు అంశాలపై మార్గదర్శకాలను ప్రభుత్వానికి సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ద్విసభ్య కమిటీ చేసిన సిఫార్సులను వెంటనే అమలు చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ)కార్యదర్శి ఎ.శ్రీకాంత్ డిమాండ్ చేశారు. కమిటీ సిఫార్సుల అమలుకు ప్రభుత్వం నూతన మార్గదర్శకాలను నెలరోజుల క్రితమే జారీచేసినప్పటికీ ఇంతవరకు ఎక్కడా అమలు కావటం లేదని విమర్శించారు. జిల్లాలో సెలవు రోజుల్లో సైతం ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలల్లో తరగతులు నిర్వహిస్తున్నా ప్రభుత్వ అధికారులకు తెలియకపోవడం విడ్డూరమన్నారు. మార్గదర్శకాలను అమలు చేయని కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఉద్యోగి

జీవో అమలు చేయండి..

ఏలూరు రూరల్ : ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ, కుటుంబ సంక్షేమ శాఖలోని చంద్రన్న సంచార చికిత్స వాహనాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్టు సిబ్బంది చాలీచాలని జీతాలతో కుటుంబాలను వెళ్లదీస్తున్నారు. సుమారు 277వాహనాల్లో తొమ్మిదేళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగులు, పీహెచ్‌సీ, సీహెచ్‌సీలలో 104 మంది మిగులు సిబ్బందికి ఏఎన్‌ఎం, జీఎన్‌ఎంలకు జీవో నెంబర్ 151 ప్రకారం వేతనాలు పెంచాలని కొన్నేళ్లుగా పోరాటం చేస్తున్నారు. ప్రభుత్వం 104 సేవలను చంద్రన్న సంచార చికిత్స మొబైల్ మెడికల్ యూనిట్‌గా పేరు మార్చింది. ఈ సేవలను నేరుగా ప్రభుత్వం నిర్వహించకుండా పీఎస్‌ఎంఆర్‌ఐ పేరుతో కార్పొరేట్ సంస్థ అయిన ఫిరామిల్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆ ఒప్పందం ప్రకారం ఉద్యోగులకు ఆర్థిక శాఖ జారీ చేసే జీవోల ప్రకారం వేతనాలు, కార్మిక చట్టాలు అమలు చేయాలి. జీవో నెంబర్ 151 విడుదలై ఏడాది కావస్తున్నా నేటి వరకు జీవోను అమలు చేయకుండా తాత్సారం చేస్తోంది. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కల్పించిన హక్కులకు ప్రభుత్వం పీఎస్‌ఎంఆర్‌ఐ మేనేజ్‌మెంట్‌తో అమలు చేయడంలో విఫలమవుతుంది. పీఎస్‌ఎంఆర్‌ఐ మేనేజ్‌మెంట్ అనేక జిల్లాల్లో ఉద్యోగస్థులను అక్రమ బదిలీలు, తొలగింపులు, చార్జిషీట్లు మెమోలు జారీ చేసి వేధింపులకు గురిచేస్తోంది. అయినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి చర్యలు లేకపోవడంతో 104 కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ సమస్యల పరిష్కారానికి ఆందోళన బాట పట్టింది. సమస్యలు పరిష్కరించాలని రోడ్డెక్కింది. జీతాలు పెంచాలని ఏడాదిగా కోరుతున్నా ప్రభుత్వం కనికరించకపోవడాన్ని నిరసిస్తూ ఆందోళన బాట పట్టారు.

151 జీవో పట్ల 104 వాహనం సిబ్బంది వేడుకోలు - కనీస వేతనాలివ్వాలని విజ్ఞప్తి

జీవో 151 ప్రకారం వేతనాలు చెల్లించాలి..



చంద్రన్న సంచార చికిత్స వాహనాల్లో తొమ్మిదేళ్లుగా పనిచేస్తున్నాం. ఏడాదిగా జీవో నెంబర్ 151 ప్రకారం వేతనాలు పెంచాలని కోరుతున్నాం. ప్రభుత్వం స్పందించడంలేదు. అన్ని కేడర్‌లకు వేతనాలు పెంచాలి. డ్రైవర్లకు హెచ్‌ఎంవీ వేతనాలు చెల్లించాలి. ఏఎన్‌ఎంలు, జీఎన్‌ఎంలు, పీహెచ్‌సీ, సీహెచ్‌ల్లో పనిచేస్తున్న 104 సర్‌ప్లస్ సిబ్బందికి ఈ జీవో ప్రకారమే వేతనాలు చెల్లించాలి.

ఎ.సునీల్ కుమార్, 104 కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు

సంచార చికిత్స పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి : చంద్రశేఖరరావు, కార్యదర్శి



చంద్రన్న సంచార చికిత్స పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలి. పెరరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా డైలీ ఫుడ్ అలవెన్సు రూ.150 పెంచాలి. పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేసి మహిళలకు 180 రోజుల వేతనంతో కూడిన మెటర్నిటీ లీవ్, కార్మిక చట్టాలు పక్కాగా అమలు చేయాలి. యాక్ట్ 2/94ను సవరించి ఉద్యోగులను రెగ్యులరైజేషన్‌లోగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనం చెల్లించాలి.

అక్రమ బదిలీలు, తొలగింపులు రద్దు చేయాలి : వెంకటేశ్వరరావు



సమస్యలు పరిష్కరించాలని ఏడాదిగా కోరుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోంది. జీతాలు పెంచమంటే మీనమేషాలు లెక్కిస్తోంది. సమస్యలు తీరే వరకు పోరాటం చేస్తాం. అక్రమ బదిలీలు, తొలగింపులు రద్దు చేయాలి. శ్రీకాకుళం, కృష్ణా, అనంతపురం, గుంటూరు జిల్లాల్లో అక్రమ బదిలీ చేసింది. చంద్రన్న సంచార చికిత్స వాహనాలకు సకాలంలో మందులు ఇస్తూ వాహనాలకు మరమ్మతులు చేయించాలి.

జీవో ప్రకారం వేతనాలివ్వాలని మంత్రికి వినతి

తాడేపల్లిగూడెం అర్బన్ : చంద్రన్న సంచార చికిత్స (104) ఉద్యోగులకు జీవో 151 ప్రకారం వేతనాలు చెల్లించాలని, చంద్రన్న సంచార చికిత్స సేవలు రాష్ట్ర ప్రభుత్వం నేరుగా నిర్వహించాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావుకు 104 వాహనం ఉద్యోగులు వినతిపత్రం అందించారు. బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద వీరంతా మంత్రిని కలిసి వారి సమస్యలను తెలిపారు. చంద్రన్న సంచార చికిత్స 2008 నుంచి సేవలందిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ఆర్థికశాఖ జారీచేసిన జీవో 3 ప్రకారం ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నారని ఆగస్టు 2016 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచుతూ 151 జీవో విడుదలచేసిందని, దాని ప్రకారం వేతనాలు చెల్లించాలని మంత్రిని కోరారు. ఇటీవల ఈ సేవలను పిరామిల్ కంపెనీకి అప్పగించిందని, ఒప్పందం ప్రకారం ఉద్యోగులకు, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికశాఖ జారీచేసిన జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు మృత్యుంజయ, ఎంఎన్‌నారాయణ, యజ్ఞకుమార్, ఉమ పాల్గొన్నారు.



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న 104 వాహనం ఉద్యోగులు



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు నాయక్

'పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించండి'

ఏలూరు ఫైర్‌స్టేషన్ : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్-327 జిల్లా అధ్యక్షుడు భూక్యా నాగేశ్వరరావు నాయక్ డిమాండ్ చేశారు. యూనియన్ కార్యాలయంలో బుధవారం కాంట్రాక్టు కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల జీవితాలు అత్యంత దయనీయంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కార్యదర్శి రాము మాట్లాడుతూ లేబర్ యాక్టు ప్రకారం జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు వై.భాస్కర్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు విధి నిర్వహణలో మరణించిన కార్మికులకు పది లక్షలు ఎక్స్‌గ్రేషియా, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వై.ఎస్.ఎన్.రాజు, సురేష్, నాగన్న, రత్నరాజు, సురేష్, టి.రామకృష్ణ, రాజేశ్వరరావు, సాయికిరణ్, బాజీ పాల్గొన్నారు.



జిల్లాలో కొత్త ఓటర్లు

◆ ఉంగుటూరు నియోజకవర్గంలో అత్యధికం ◆ ఓట్ల బదిలీ, పేర్ల మార్పునకు దరఖాస్తు

ఏలూరు సిటీ: జిల్లాలో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో 66,741 మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్త ఓటర్లుగా 35,939 మంది నమోదయ్యారు. మిగిలిన వాటిలో 3933 మంది ఒక ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి ఓటరు మార్పుకోసం దరఖాస్తు చేసుకున్నారు. 22,140 ఓట్లను వివిధ కారణాల వల్ల తొలగించడానికి దరఖాస్తులు వచ్చాయి. 3,585 ఓటర్లకు సంబంధించి చిరునామా మార్పులు, 1144 మంది ఓటర్ల జాబితాలో పేర్లు మార్పుచేయాలని దరఖాస్తు చేసుకున్నారు.

జిల్లాలో యువతీ, యువకులను గుర్తించి ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. జూలై 1 నుంచి ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించి జూలై 31 వరకు ఓటర్ల నమోదు చేశారు. ఇతరులను కూడా ఓటర్లుగా చేర్పించడంతోపాటు బదిలీలు, తొలగింపులు, చేర్పులు, మార్పులు చేయడానికి దరఖాస్తులు స్వీకరించారు. ప్రధానంగా యువ జనాభా నిష్పత్తికి అనుగుణంగా ఓటర్ల సంఖ్య 80 శాతంకన్నా ఎక్కువగా ఉండేలా చూడడం జరుగుతుంది. విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తూ ఓటు హక్కు వినియోగంపై వారికి సమగ్రంగా వివరించి ఓటరుగా వారిని నమోదు చేయడానికి కళాశాలల్లో కూడా ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

నియోజకవర్గాల వారీ కొత్త ఓటర్లు

ఓటర్ల నమోదు కార్యక్రమంలో నియోజకవర్గాల వారీగా నమోదైన కొత్త ఓటర్ల వివరాలు ఇలావున్నాయి. అత్యధికంగా ఉంగుటూరు నియోజకవర్గంలో 3,805 మంది కొత్త ఓటర్లుగా నమోదయ్యారు. కొవ్వూరు నియోజకవర్గంలో 1788 మంది, నిడదవోలు నియోజకవర్గంలో 2204, ఆచంటలో 1794, పాలకొల్లులో 3484, నరసాపురంలో 1476, భీమవరంలో 1596, ఉండిలో 3173, తణుకులో 1251, తాడేపల్లిగూడెంలో 2496, ఉంగుటూరులో 3805, దెందులూరులో 2573, ఏలూరులో 453, గోపాలపురంలో 3592, పోలవరంలో 2951, చింతలపూడిలో 3303 మంది కొత్త ఓటర్లుగా నమోదయ్యారు. తొలగింపుల దరఖాస్తులు పరిశీలిస్తే పాలకొల్లులో అత్యధికంగా 3572 మంది ఓట్లను తొలగించాలని దరఖాస్తు చేశారు. జిల్లాలో మొత్తం 22,140 ఓట్ల తొలగింపు దరఖాస్తులు రాగా కొవ్వూరులో 184, నిడదవోలులో 3408, ఆచంటలో 1475, నరసాపురంలో 737, భీమవరంలో 752, ఉండిలో 120, తణుకులో 421, తాడేపల్లిగూడెంలో 2723, ఉంగుటూరులో 2091, దెందులూరులో 1048, ఏలూరులో 1296, గోపాలపురంలో 514, పోలవరంలో 2161, చింతలపూడిలో 1638 ఓట్ల తొలగింపు దరఖాస్తులు వచ్చాయి. వేరే ప్రాంతానికి తమ ఓట్లను మార్పు చేసుకోవడానికి నరసాపురం, భీమవరం, ఉండి, తణుకు, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, పోలవరం నియోజకవర్గాల నుంచి మాత్రమే ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారు. చిరునామా మార్పులు, పేరు మార్పుల కోసం అన్ని నియోజకవర్గాల నుంచి దరఖాస్తులు వచ్చాయి. అన్నీ పరిశీలించి తదనుగుణంగా చర్యలు తీసుకున్నారు.

ప్రత్యేక ఓటర్ల కార్యక్రమం కోసం జిల్లావ్యాప్తంగా 3132 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 3132 మంది బూత్‌లెవెల్ అధికారులను నియమించి ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలల్లో కూడా ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించడంతోపాటు ఇంటింటికి తిరిగి ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని బూత్‌లెవెల్ అధికారులు చేపట్టడం జరిగింది.

జిల్లాలో 2.1 మిల్లీ మీటర్ల వర్షపాతం

ఏలూరు సిటీ: జిల్లాలో గడిచిన 24 గంటల్లో 2.1 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా గోపాలపురం మండలంలో 13.2 మి.మీ వర్షపాతం నమోదుకాగా, జీలుగుమిల్లి మండలంలో 3.6, బుట్టాయిగూడెం 10.0, తాళ్ళపూడి 1.0, కొయ్యలగూడెం 3.4, జంగారెడ్డిగూడెం 2.4, టి.నరసాపురం 11.8, లింగపాలెం 2.8, కామవరపుకోట 7.8, నల్లజర్ల 2.6, దేవరపల్లి 9.8, చాగల్లు 2.2, కొవ్వూరు 1.2, ఉంగుటూరు 2.2, ఏలూరు 3.2, దెందులూరు 8.2, ఉండ్రాజవం 4.6, పెనుగొండ 3.8, ఆచంట 2.0, యలమంచిలి మండలంలో 3.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ఏడాదిపాటు పరిచయం..
నకిలీ బంగారంతో మోసం

ఏలూరు క్రైం: ఏడాది నుండి ఒక జ్యూయలరీ షాపు యజమానికి పరిచయం ఉన్న ఒక వ్యక్తి నకిలీ బంగారు నాణేలు ఇచ్చి నగదు, మరికొంత బంగారు ఆభరణాలు తీసుకుని వెళ్ళిపోయాడు. ఆ వ్యక్తితోపాటు మరో వ్యక్తి కూడా ఉన్నాడని గుర్తించి బాధితుడు ఏలూరు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఏలూరు మినీ బైపాస్ కెకెఆర్ గ్రీన్‌సిటీలో నివాసం ఉంటున్న కందుల విజయ్‌కుమార్ ఏలూరు వన్‌టౌన్ లోని మెయిన్‌బజార్‌లో పూజిత జ్యూయలరీ షాపును నిర్వహిస్తున్నారు. ఏడాది నుంచి హృతిక్‌సింగ్ అనే వ్యక్తి తరచుగా పూజిత జ్యూయలరీ షాపుకు వస్తూ నగలను కొనడం, కొన్ని నగలను తీసుకువచ్చి తాకట్టుపెట్టడం, మళ్ళీ విడిపించుకువెళ్ళడం చేస్తున్నాడు.

గత నెల 28న 100 గ్రాముల బంగారు ఆభరణాలు తయారు చేయాలని ఆర్డర్ ఇచ్చాడు. గత నెల 31న ఆ వస్తువులను విజయ్‌కుమార్ తయారు చేయించి సిద్ధం చేశారు. అదేరోజున హృతిక్‌సింగ్, బల్దీర్‌సింగ్ కలిసి వచ్చారు. వారితోపాటు తీసుకువచ్చిన 27 బంగారపు నాణేలు(ఒక కేజీ) వారికి ఇచ్చి తాకట్టుపెట్టారు. ఆరు లక్షల రూపాయల నగదు, 100 గ్రాముల బంగారు ఆభరణాలు తీసుకుని వారిద్దరూ వెళ్ళిపోయారు. తరువాత ఆ నాణేలను పరిశీలించగా అవి నకిలీవని తేలడంతో విజయ్‌కుమార్ బుధవారం ఏలూరువన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నగర సీఐ ఎన్.రాజశేఖర్ ఆధ్వర్యంలో వన్‌టౌన్ ఎస్ఐ కె.రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న రజక వృత్తిదారులు

రజకులకు రుణాలు ఇవ్వండి

ఏలూరు రూరల్: రుణాల కోసం మూడేళ్ల క్రితం దరఖాస్తు చేసుకున్నా నేటి వరకు మంజూరు లేకపోవడంపై రజక వృత్తిదారులు బుధవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు చిలకలపల్లి కట్లయ్య మాట్లాడుతూ రజకుల చెరువులపై లీజు పెంచి పంచాయతీ అధికారులు రజకులను ఇబ్బందిపాలు చేయడం సరికాదన్నారు. జిల్లాలో సుమారు 200 రజక సొసైటీలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా వారికి న్యాయం జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూపు రుణాలను పక్కన పెట్టి రజకులకు కొత్త యంత్రాలు ఇచ్చే ప్రయత్నాలు విరమించుకోవాలని, ఈ-వాషింగ్ యంత్రాల వలన రజకులకు ఉపయోగం ఉండదన్నారు. కాంట్రాక్టర్లు కమీషన్ల కోసం ఈ పథకం ఉపయోగపడుతుందే తప్ప రజకులకు కరెంటు బిల్లులు కట్టులేరన్నారు. రజక విశ్రాంతి భవనాల మంజూరుకు బీసీ కార్పొరేషన్ శ్రద్ధచూపడంలేదన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కుమ్మరికుంట నాగన్న, వి.శ్రీహరి, ఎ.పెంటయ్య, బిక్కవోలు సుబ్బారావు, కోటిచుక్కల ప్రసాద్, పలు గ్రామాల రజకులు పాల్గొన్నారు.

6న కానిస్టేబుల్ అభ్యర్థులు హాజరుకావాలి

ఏలూరు క్రైం: ఇటీవల నిర్వహించిన పోలీసు రిక్రూట్‌మెంట్‌లో సివిల్, ఎఆర్(మెన్, ఉమెన్)లలో కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులు శిక్షణకు వెళ్ళే నిమిత్తం ఈనెల 6న ఏలూరులోని సురేష్ చంద్ర బహుగుణ పోలీసు స్కూలుకు హాజరుకావాలి. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. అభ్యర్థులకు ట్రైనింగ్ నియామకపు ఉత్తర్వులు, గుర్తింపు కార్డులు, కిట్, సామగ్రి ఇచ్చి సంబంధిత ట్రైనింగ్ సెంటర్లకు బస్సులలో పంపిస్తారు. అభ్యర్థులతోపాటు వారి బంధువులను, కుటుంబ సభ్యులను అనుమతించబడరని తెలిపారు. జిల్లాకు చెందిన అభ్యర్థులతోపాటు ఇతర జిల్లాల అభ్యర్థులు కూడా హాజరు కావాల్సి ఉంటుంది.


సమావేశంలో మాట్లాడుతున్న బీజేఎంఎం రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్.మాలతీరాణి

వసతి గృహాల్లో సౌకర్యాలపై ఆరా

బీజేఎంఎం రాష్ట్ర అధ్యక్షురాలు మాలతీరాణి

ఏలూరు రూరల్: జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలను పరిశీలించి స్థితిగతులను తెలుసుకోనున్నట్టు బీజేఎంఎం రాష్ట్ర అధ్యక్షురాలు శరణాల మాలతీరాణి అన్నారు. సుంకరవారితోటలో బుధవారం జరిగిన సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన, పార్టీ సంస్థాగత కమిటీలపై చర్చించారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు పార్టీ సంస్థాగత కమిటీలను బలోపేతం చేయనున్నట్టు తెలిపారు. కమిటీల్లో మహిళలకు ప్రాధాన్యం ఇచ్చి సంక్షేమ పథకాలపై శిక్షణ ఇవ్వనున్నట్టు చెప్పారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి స్థితిగతులను తెలుసుకోనున్నట్టు చెప్పారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు అర్జుల మురళీకృష్ణ, బీజేఎంఎం రాష్ట్ర కార్యదర్శి నిర్మలా కిషోర్, సుభద్రాదేవి, కె.సుధాకరకృష్ణ, అయినంపూడి శ్రీదేవి, బీజేపీ నగర అధ్యక్షుడు నాగం శివ, మరకా రామకృష్ణ, కోలా శివ, గొల్లవెల్లి రాజు, బి.సుబ్రహ్మణ్యం, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలిక కిడ్నాప్ కేసులో యువకుడి అరెస్ట్

ఏలూరు క్రైం: బాలికకు మాయమాటలు చెప్పి తీసుకువెళ్ళిన యువకుడిని వన్‌టౌన్ ఎస్ఐ కె.రామారావు బుధవారం అరెస్టు చేశారు. ఏలూరు వన్‌టౌన్‌లోని ఒక ప్రాంతానికి చెందిన బాలిక (పదవ తరగతి విద్యార్థిని)కు రూరల్ మండలం వెంకటాపురం పంచాయతీ నెహ్రూకాలనీకి చెందిన మావూరి ప్రభుదేవ(24) మాయమాటలు చెప్పి గత నెల 24న తనతో తీసుకువెళ్ళాడు. ఈ సంఘటనపై బాలిక కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో ఏలూరు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. నగర సీఐ ఎన్.రాజశేఖర్ ఆధ్వర్యంలో వన్‌టౌన్ ఎస్ఐ కె.రామారావు కేసు నమోదు చేసి నిందితుడైన ప్రభుదేవను బుధవారం అరెస్టు చేశారు.

ముల్పూరి స్ఫూర్తితో పనిచేయాలి

ఏలూరు రూరల్: ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ముల్పూరి రామ్మోహన్‌రావు ఉద్యమ స్ఫూర్తితో సీపీఐ కేడర్ పెరుగుదలకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి వెంకటేశ్వరరావు కోరారు. ముల్పూరి రామ్మోహన్‌రావు సంస్మరణ సభ బుధవారం ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం కపర్థిభవన్‌లో సీపీఐ, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగింది. రామ్మోహన్‌రావు యూనియన్ అభివృద్ధికి, ఆర్టీసీలో సీపీఐ నిర్మాణానికి కృషి చేశారన్నారు. రామ్మోహన్‌రావు చిత్రపటానికి బి.సుబ్రహ్మణ్యం, ఎస్.సంజీవరావు, నగర కార్యదర్శి పుప్పాల కన్నబాబు, ఈయూ ఏలూరు డిపో కార్యదర్శి వై.శ్రీనివాసరావు పుష్పమాల వేసి నివాళులర్పించారు.

ఇళ్ల చుట్టూ మురుగు

• దోమల బాధ • రోగాల భయం



శ్రీరామ్‌నగర్‌లో చెరువును తలపిస్తున్న మురుగు

ఏలూరు రూరల్: మండలంలోని శనివారపుపేట శ్రీరామ్ నగర్‌ను మురుగు ముంచెత్తింది. దోమల బాధ, రోగాల భయంతో స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. ప్రధానంగా శ్రీరామ్‌నగర్ ఆరో రోడ్డులో ఖాళీ స్థలాల్లో మురుగు నిలిచిపోతోంది. చుట్టుపక్కల అపార్టుమెంట్లలో నివసిస్తున్నవారు మురుగు కంపు తట్టుకోలేకపోతున్నారు. అపరిశుభ్రత వాతావరణంలో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ముఖ్యంగా వర్షం నీరు, మురుగునీరు బయటకు పోయే మార్గంలేక కాలనీ చివర మురుగుతో, పిచ్చిమొక్కలతో, చెత్తాచెదారంతో నిండి కనిపిస్తోంది. అప్పుడప్పుడు విష సర్పాలు కూడా సంచరిస్తున్నాయి.

ఖాళీ స్థలాల్లో మురుగు, వర్షం నీరు

శ్రీరామ్‌నగర్ రోడ్డులో అన్నీఖాళీ స్థలాలే. చినుకు పడితే నీరు నిలిచిపోతుంది. దీనికితోడు పిచ్చి మొక్కలు, దోమలకు కేరాఫ్ అడ్రస్సుగా మారాయి. మురుగు, వర్షం నీరు బయటకు పోతే దోమల ఉధృతి తగ్గుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కాలనీ చివర ఖాళీ స్థలంలో మురుగు, వర్షంనీరు కలిసిపోయి చెరువును తలపిస్తున్నాయి. మురుగు నీరు ఇక్కడ నిల్వ ఉండకుండా బయటకు పోయే మార్గం లేకుండా గృహాలు కట్టేశారు. రెండేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతుందని స్థానికులు చెబుతున్నారు. పంచాయతీకి చెందిన స్థలంలో డ్రెయిన్ నిర్మాణం చేయడానికి పంచాయతీ అధికారులు సంశయిస్తున్నారు. దీంతో మురుగు, వర్షాకాలంలో వర్షం నీరు ఇక్కడే చేరి సమీపంలో ఇల్లు కట్టాలన్నా భయపడుతున్నారు. దీనిలోమురికి గొయ్యి కాల్వలా మారి పేరుకుపోతుంది. బయటకు వస్తే దోమలు పీక్కుతింటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


ఇళ్ల మధ్యలో పేరుకుపోయిన మురుగు



పాములు, పురుగులకు నిలయం

శ్రీరామ్‌నగర్ చుట్టుపక్కల పిచ్చిమొక్కలు పెరిగి ఇబ్బందులు పడుతున్నాం. విష కీటకాలు, పాములు సంచరిస్తున్నాయి. ఎత్తుగా మొక్కలు పెరగడంతో విష సర్పాలకు, పందులకు ఆవాసాలుగా మారాయి. డ్రెయిన్ ఏర్పాటు, పిచ్చిమొక్కలు తొలగించాలని ఉన్నతాధికారులకు చెప్పినా ఫలితంలేదు.

శరత్ యాదవ్, స్థానికుడు

రోగాల భయం వెన్నాడుతోంది

అపార్టుమెంట్ వద్ద దోమలు అధికంగా ఉన్నాయి. వర్షాకాలం కావడంతో రోగాల భయం వెన్నాడుతోంది. నీరు నిలబడకుండా చూడాలి. పగలు దుర్వాసన, సాయంత్రం బయటకు రావాలంటే దోమల బెడద. కంటిపై కునుకు కరువవుతుంది. అప్పుడప్పుడు పాములు వస్తున్నాయి.

సుమ, గృహిణి



ఉద్యోగి స్వరం



సబ్జెక్ట్ టీచర్ల కొరతతో విద్యార్థులకు నష్టం

పి.సురేష్‌బాబు, ఉపాధ్యాయుడు

'ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్ సందర్భంగా కొన్ని పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల పోస్టులు బ్లాక్ చేశారు. విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో సక్రమంగా విద్య అందదు. కాబట్టి ఆయా సబ్జెక్టుల్లో టీచర్లను నియమించాలి. 2015 నుంచి రావాల్సిన పీఆర్సీ ఎరియర్స్ తక్షణం అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. పెండింగ్‌లో ఉన్న రెండు డీఏలు విడుదల చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు మేలు చేకూర్చాలి. ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఒకటవ తేదీనే జీతాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.'

● ఏలూరు రూరల్

విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానం : ఎమ్మెల్యే


భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుజ్జి, మేయర్ నూర్జహాన్

ఏలూరు రూరల్: సమాజంలో ప్రతీ మనిషికి విద్య, ఆరోగ్యం ఉంటేనే సమాజంలో ఉన్నత స్థాయికి చేరవచ్చని ఎమ్మెల్యే బడేటి బుజ్జి పేర్కొన్నారు. తూర్పువీధి శ్రీకృష్ణదేవరాయ నగరపాలక ఉన్నత పాఠశాలలో రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన రెండు అంతస్తుల భవనాన్ని, రోటరీ క్లబ్ రూ.2 లక్షలతో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. విద్యద్వారానే అభివృద్ధి సాధ్యమని, ప్రతీ విద్యార్థి కష్టపడి ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. విద్యార్థులు ప్రభుత్వం అందించే సౌకర్యాలను ఉపయోగించుకుని ఉన్నతంగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. నగరంలో అన్ని మునిసిపల్ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఏలూరు ఎలైట్ ఏర్పడిన తరువాత ప్రథమంగా ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని పాఠశాలకు అవసమైన మౌలిక సదుపాయాలను కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ గొప్ప పనులు చేస్తూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనేవారు ఎప్పుడూ గుర్తుండిపోతారన్నారు. నగర మేయర్ షేక్‌నూర్జహాన్ మాట్లాడుతూ నగరంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి దీటుగా తీర్చిదిద్ది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు కొట్టు మనోజ్, సెక్రటరీ పసుమర్తి రవితేజ, డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు, చోడే వెంకటరత్నం, విప్ గూడవల్లి శ్రీనివాస్, కార్పొరేటర్లు కోమర్తి వేణుగోపాలరావు, టి.పార్థసారధి, గాడి నాగమణి, మారం హనుమంతరావు, ఎస్ఎస్ఏ పీవో డాక్టర్ బ్రహ్మానందరెడ్డి, పాఠశాల హెచ్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి కృషి


స్థలాలను పరిశీలిస్తున్న ఐసీడీఎస్ ఏపీడీ విజయలక్ష్మి

ఏలూరు రూరల్: నగరంలోని పాఠశాల ఖాళీ స్థలాల్లో అంగన్‌వాడీ భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నట్టు ఐసీడీఎస్ ఏపీడీ వై.విజయలక్ష్మి తెలిపారు. నగరంలోని వివిధ పాఠశాలల ఆవరణలో ఖాళీ స్థలాలను బుధవారం ఆమె పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మించి చిన్నారులకు నాణ్యమైన విద్యనందించనున్నట్టు తెలిపారు. పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో అంగన్‌వాడీ తరగతులను ఏర్పాటుచేసి చిన్నారులకు బోధన చేస్తున్నామన్నారు. నగరంలో వివిధ పాఠశాలల్లో అనువైన స్థలాలను పరిశీలించి అవకాశం ఉన్న చోట భవనాలు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ డీఈ సుబ్బారావు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం

ఏలూరు రూరల్: తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యమని అంగన్‌వాడీ నాలుగో సెక్టార్ సూపర్‌వైజర్ టి.మరియమ్మ అన్నారు. ఏడు కాల్వల సెంటర్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్ మరియమ్మ మాట్లాడుతూ బిడ్డ జన్మించిన వెంటనే ముర్రిపాలు పట్టాలన్నారు. బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెంపొందడమే కాకుండా జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ఆరు నెలలపాటు బిడ్డకు తల్లిపాలు పట్టించాలన్నారు. ఏడో నెల నుంచి అనుబంధ ఆహారంతోపాటు రెండేళ్లు పాలు ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలతోపాటు అంగన్‌వాడీ కార్యకర్తలు కేఎన్‌వీ.గాయత్రి, సీహెచ్.ఆంథోనమ్మ, టి.సుజాత, పి.వెంకమ్మ, బి.రాజకుమారి, వి.శివపార్వతి, కె.శారద, కేవీ.సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

రామచంద్రరావు పేటలో..

రామచంద్రరావుపేట 37వ డివిజన్ 34 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. సెకండ్ సెక్టార్ సూపర్‌వైజర్ రూపా మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం ద్వారా తల్లీబిడ్డల అనుబంధం పెరుగుతుందని, రోగ నిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యానికి దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కనకదుర్గ, రాజేశ్వరి, ఆయాలు సుజాత, శారద, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం : కేసు నమోదు

ఏలూరు క్రైం: ఇంటి నుంచి వెళ్ళిన యువతి తిరిగిరాలేదని రూరల్ పోలీసులకు ఫిర్యాదు అందడంతో ఎస్ఐ ఎంవీ.సుభాష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకటాపురం పంచాయతీ ఇందిరాకాలనీకి చెందిన బత్తుల భవాని ఏలూరులోని ఒక షాపులో పనిచేస్తుంది. గత నెల 29న షాపునకు వెళ్ళి ఆమె తిరిగిరాలేదు. ఆమె కోసం వెతికినప్పటికి ఆచూకీ కానరాలేదు. దీంతో బుధవారం రూరల్ పోలీసులకు ఆమె తల్లి కనకదుర్గ ఫిర్యాదు చేయడంతో రూరల్ సీఐ అడపా నాగమురళీ ఆధ్వర్యంలో ఎస్ఐ ఎం.వి.సుభాష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పూల దుకాణానికి వెళ్లి..

పూల దుకాణానికి వెళ్ళిన ఒక వ్యక్తి తిరిగిరాలేదని పోలీసులకు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేశారు. బావిశెట్టివారిపేటకు చెందిన విలారి దుర్గారావు పూల వ్యాపారం చేస్తున్నాడు. గత నెల 29న ఇంటి నుంచి పూల దుకాణానికి వెళ్ళిన అతను తిరిగిరాలేదు. అతడి భార్య మహాలక్ష్మి బుధవారం వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నగర సీఐ ఎన్.రాజశేఖర్ ఆధ్వర్యంలో వన్‌టౌన్ ఎస్ఐ కె.రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపు బీఎస్ఎన్ఎల్ ఉచిత సిమ్ మేళా

ఏలూరు రూరల్: బీఎస్ఎన్ఎల్ జిల్లా అంతటా ఎంఎన్‌పి ద్వారా బిఎస్ఎన్ఎల్‌కు మారే వినియోగదారుల కోసం శుక్రవారం ఫ్రీ సిమ్ మెగా మేళా నిర్వహిస్తున్నట్టు ఆ శాఖ అధికారి కె.ఎస్.వరప్రసాద్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్‌లో, బీఎస్ఎన్ఎల్ ఫ్రాంచైజీల వద్ద, డైరెక్ట్ సెల్లింగ్ ఏజెంట్ల వద్ద 64కె, 128కె నార్మల్ మైక్రో స్మార్ట్ బిఎస్ఎన్ఎల్ సిమ్‌లు ఉచితంగా పొందవచ్చని ఆయన తెలిపారు. కేవలం నాల్గవ తేదీన మాత్రమే సిమ్‌లు పొందే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

సేంద్రియ ఎరువుల వాడకంతో అధిక దిగుబడి

ఏలూరు రూరల్: సేంద్రియ ఎరువుల వాడకంతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని జిల్లా వ్యవసాయశాఖ జేడీ గౌసియాబేగం అన్నారు. పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయంపై గ్రామస్థాయి సిబ్బందికి బుధవారం వ్యవసాయశాఖ కార్యాలయంలో పునశ్చరణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడకుండా పెట్టుబడి, ఖర్చు తగ్గించుకుని సేంద్రీయ ఎరువులు వాడాలన్నారు. ఈ ప్రకృతి వ్యవసాయ విధానం వలన భూసారం పెరుగుతుందని, కూరగాయల పెంపకం వలన విష రహిత కూరగాయలను పండించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై రైతులను ప్రోత్సహించాలని సిబ్బందిని సూచించారు. కార్యక్రమంలో అదనపు వ్యవసాయ సంచాలకులు టి.సుధారాణి, పీడీవీ.వరలక్ష్మి, జిల్లా ప్రాజెక్టు అధికారి బి.తాతారావు, వ్యవసాయశాఖ అధికారి ఎం.శ్రీనివాసరావు, సీఏలు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో బుధవారం నాటి కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	48-00
వంగ	26-00
బెండ	24-00
మిర్చి	34-00
కాకర	26-00
బీర	12-00
క్యాబేజి	16-00
క్యారెట్	28-00
దొండ	24-00
బంగాళదుంపలు	14-00
ఉల్లిపాయలు	19-00
దోస	16-00
ఆనప	12-00
పొట్లకాయ	12-00
అరటి	4-00
గోరుచిక్కుడు	26-00
చామదుంపలు	30-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	28-00
బీట్‌రూట్	34-00
కీరదోస	32-00
ఫ్రెంచ్‌బీన్స్	80-00
క్యాప్సికం	30-00
కందిపప్పు	63-00
మినపప్పు	72-00
పెసరపప్పు	71-00
చింతపండు	100-00
ఆయిల్	59-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ	: 99854 01668
ఏలూరు అర్బన్	: 9848220735
ఏలూరు క్రైం	: 9848238482
ఏలూరు రూరల్	: 9441556656
ఏలూరు టూటౌన్	: 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (బి-మాక్స్-1)	ఫిదా
విజయలక్ష్మి (బి-మాక్స్2)	మాయామాల్
అంబికా స్క్రీన్ 1	గౌతమ్ నంద
అంబికా స్క్రీన్ 2	దండుపాళ్యం-2
అంబికా స్క్రీన్ 3	డిజె దువ్వాడ జగన్నాథం
మినీ సత్యనారాయణ	గౌతమ్ నంద
సత్యనారాయణ	శమంతకమణి
సాయి బాలాజీ	నిన్నుకోరి
బాలాజీ	గౌతమ్ నంద
క్రాంతి	వాసుకి



జాలిపూడి డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న ప్రజాపరిరక్షణ కమిటీ నాయకులు

మురుగు కంపు..

జాలిపూడి డ్రెయిన్ దుస్థితి

జాలిపూడి డ్రెయిన్ మురుగునీటి పారుదల లేక ఎక్కడికక్కడే మురుగు నిల్వ ఉండడంతో స్థానికులు అనారోగ్యం పాలవుతున్నారని స్వామి వివేకానంద నగర పరిరక్షణ కమిటీ అధ్యక్షులు కోలా భాస్కరరావు అన్నారు. బుధవారం 43, 46, 47, 48 డివిజన్ల పరిధిలో గల జాలిపూడి డ్రెయిన్‌ను పరిరక్షణ కమిటీ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ డ్రెయిన్‌లో మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతుందన్నారు. దోమల బెడద, పందుల గుంపు విహారం చేస్తున్నాయన్నారు. డ్రెయిన్‌కు ఇరువైపులా చిట్టడవిని తలపించేలా మొక్కలు పెరిగి ప్రవాహానికి అడ్డంకిగా మారాయన్నారు. డ్రెయిన్‌కు ఇరువైపులా గోడలు కట్టి శుభ్రపర్చాలని కోరారు. నండూరి శ్రీనివాసరావు, ఎల్లపు మురళీ, గంటా జ్యోతిరాజు, ధనియాల ఈశ్వర్, హెచ్.సత్యనారాయణ, శెట్టి వెంకటన్న, అర్జి సురేష్ పరిశీలించారు.

ఏలూరు టూ టౌన్

గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేత దారుణం



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

ఏలూరు ఫైర్‌స్టేషన్: వంట గ్యాస్‌పై సబ్సిడీపై ఎత్తివేసి ప్రతీనెలా ధరలు పెంచాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు సీపీఎం నగర కమిటీ తెలిపింది. ప్రతీ నెలా గ్యాస్‌పై నాలుగు రూపాయలు పెంచాలనే నిర్ణయాన్ని నిరసిస్తూ జూట్‌మిల్లు సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను తగులబెట్టారు. పి.కిషోర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాలను వేస్తుందన్నారు. ఇప్పటికే రైల్వే చార్జీలు, పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం వలన సామాన్య ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాజాగా గ్యాస్ ధర లు పెంచడంతో ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఉందన్నా రు. కార్పొరేట్‌లకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న కేంద్రం పేదలకు ఇచ్చే సబ్సిడీ ఎత్తివేయడం అన్యాయమన్నారు. ఎం.శ్రీనివాస్, కె.శ్రీనివాస్, బి.జగన్నాధరావు, బి.సాయిబాబు, కె.విజయలక్ష్మి, జి.శివకుమార్, కె.సుధీర్, ఎస్.నాగరాజు పాల్గొన్నారు.

అసెంబ్లీ సీట్లు పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న హరికృష్ణ

ఏలూరు టూటౌన్: రాజ్యాంగ సవరణ చేసైనా సరే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్లు పెంచాలని అసెంబ్లీ సాధన సమితి జాతీయ కన్వీనర్ పోలిమేర హరికృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమితి కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఏపీ పునర్విభజన చట్ట ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్లు పెంచడానికి ఆర్టికల్ 170 సవరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి అసెంబ్లీ సీట్లు పెంచి తెలుగువారి ఆకాంక్ష నెరవేర్చాలని కోరారు. గౌరవ అధ్యక్షుడు పెరికే వరప్రసాద్ మాట్లాడుతూ అసెంబ్లీ సీట్ల పెంపుతో తెలుగు రాష్ట్రాల్లో కొత్త నియోజకవర్గాలు ఏర్పడి నిధులు, విధులు పెరుగుతాయన్నారు. ఏపీలో ఎస్సీ, ఎస్టీల నియోజకవర్గాల సంఖ్య 50కు పెరుగుతుందన్నారు. సమావేశంలో వై.వి.నగేష్, జిజ్జువరపు ప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఎంఆర్ టీకాలు వేయించండి

ఏలూరు టూటౌన్: ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఎంఆర్ టీకాలను పిల్లలందరికీ తప్పనిసరిగా వేయించాలని బీజేపీ రాష్ట్ర సమితి సభ్యులు చలమల సత్యనారాయణ సూచించారు. పాఠశాలల టీచర్లు, తల్లిదండ్రులు చొరవ తీసుకుని టీకాలు వేయించాలన్నారు.

చంద్రమౌళికి నివాళి

స్వాతంత్ర్య సమరయోధుడు సుంకర చంద్రమౌళీశ్వరరావు మృతికి బౌద్ధ ధర్మ ప్రచార ట్రస్టు చైర్మన్ డాక్టర్ వామనానంద తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ట్రస్టు కార్యాలయంలో సంతాప సభ బుధవారం జరిగింది. గ్రంథాలయాల అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని, ఆయన మరణం తీర్చలేని లోటన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బి.వీరబాబు పాల్గొన్నారు.

గిరిజనులను విడుదల చేయాలి

టి.నరసాపురం మండలంలో అరెస్టు చేసిన గిరిజనులను వెంటనే విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం డిమాండ్ చేశారు. రామన్నగూడెం, లింగన్నగూడెం, కన్నప్పగూడెం, మల్లప్పగూడెం గ్రామాల్లో ఆర్ఎస్ నెంబర్ 88లో 77 ఎకరాల భూమిని గిరిజనులు తరతరాలుగా సాగు చేసుకుంటున్నారని అన్నారు. రెండేళ్ల నుంచి రాజధాని అమరావతికి చెందిన కొందరు ఆ భూమి తమదేనని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. సమస్య కోర్టు పరిధిలో ఉందని, ఎలా ఆక్రమించుకుంటారని ప్రశ్నించారు. ఈ భూమి తమదేనని గిరిజనులు పట్టుపట్టడంతో 21 మందిని అన్యాయంగా అరెస్టు చేశారన్నారు. వీరిని వెంటనే అరెస్టు చేసి గిరిజనుల భూమిని వారికి అప్పగించాలన్నారు.

టెండర్ల ప్రక్రియ నిలిపివేయాలి

టెండర్ల ప్రక్రియ నిలిపివేయాలంటూ మునిసిపల్ కాంట్రాక్టు కార్మికులు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ వద్ద బైఠాయించారు. పారిశుధ్య పనులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు బుధవారం టెండర్లను తెరవడంతో కార్మికులు నగరపాలక సంస్థను ముట్టడించారు. కార్మిక నాయకుడు సోమయ్య మాట్లాడుతూ ప్రైవేటు ఏజెన్సీకి పారిశుధ్య పనులు అప్పగించే ఆలోచన విరమించుకోవాలన్నారు. టెండర్ల ప్రక్రియ నిలిపివేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశా రు. కమిషనర్ వై.సాయిశ్రీకాంత్, మెడికల్ ఆఫీసర్ ఎం.సూర్య కార్మిక నాయకులతో చర్చలు జరిపి ఈ నెల 7 వరకు టెండర్లను నిలిపివేస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు వెనుదిరిగారు. శాశ్వతంగా టెండర్లను నిలిపివేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఏఐటీయూసీ నాయకులు కె.కృష్ణమాచార్యులు, పి.కిషోర్, ఎం.శ్రీనివాసరావు, జగన్నాధరావు, కార్మికులు పాల్గొన్నారు.



ఇంట్లో చెల్లాచెదురుగా పడి ఉన్న వస్తువులు

బెండపూడివారి వీధిలో చోరీ

ఏలూరు క్రైం: ఇంటికి తాళం వేసి ఊరు వెళ్ళి వచ్చేటప్పటికి దొంగలు బంగారు ఆభరణాలు అపహరించుకుపోయారు. రామచంద్రరావుపేటలోని బెండపూడివారివీధికి చెందిన జవ్వాది జవహర్‌లాల్ నెహ్రూ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ నెల 1న సాయంత్రం ఇంటికి తాళం వేసి పోడూరు వెళ్ళారు. తిరిగి బుధవారం ఉదయం వచ్చేటప్పటికి ఇంటి తాళాలు పగులకొట్టి ఉన్నాయి. వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడవేసి ఉన్నాయి. బీరువాలోని 20 కాసుల బంగారు ఆభరణాలు దొంగలు అపహరించుకుపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఐ జి.మధుబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సుంకర సేవలు మరువలేనివి

ఏలూరు అర్బన్: గ్రంథాలయ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుంకర చంద్రమౌళీశ్వరరావు మృతికి సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ ఏవీఎన్.రాజు, కార్యదర్శి ఎల్.వెంకటేశ్వరరావు, కోశాధికారి కొండ రవి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. భీమడోలులోని సుంకర స్వగృహానికి బుధవారం వెళ్ళి భౌతికకాయానికి నివాళులర్పించారు. ఆరు దశాబ్దాలుగా గ్రంథాలయ సంఘానికి జిల్లా అధ్యక్షుడిగా, గౌరవాధ్యక్షుడిగా పలు పదవులు నిర్వహించి గ్రంథాలయ సంఘ అభివృద్ధికి చంద్రమౌళీశ్వరరావు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎంతగానో కృషి చేశారన్నారు. భీమడోలు కేంద్రంగా పింగాణి పరిశ్రమ ఏర్పాటుచేసి ఎంతోమందికి ఉపాధి కల్పించారన్నారు. బాల్యంనుంచి క్రీడల పట్ల ఆసక్తితో చెడుగుడు, ఆటల్లో ప్రావీణ్యం సంపాదించడంతోపాటు రాష్ట్ర కబడ్డీ టోర్నమెంట్లకు రిఫరీగా సేవలు అందించారని వివరించారు. సేవే జీవిత లక్ష్యంగా తన జీవితాన్ని కొనసాగించిన చంద్రమౌళీశ్వరరావు లోనిలోటు పూడ్చలేనిదని నివాళులర్పించారు.

విద్యార్థులకు ఇంగ్లీషు క్లబ్ పోటీలు

ఏలూరు అర్బన్: నెల్లూరు రవీంద్రభారతి స్కూలులో బుధవారం ఇంగ్లీషుక్లబ్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆంగ్లభాషలో స్పష్టత, మాట్లాడే విధానం, శారీరక కదలికలు వంటి మెళకువలపై అవగాహన కల్పించారు. అనంతరం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఎ.శ్రీనివాస్, సీహెచ్.సౌజన్య, ప్రిన్సిపాల్ ఏవీజీఎస్ శాస్త్రి మాట్లాడుతూ ఇటువంటి వినూత్న కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్‌కు ఉపయోగపడతాయని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఆంగ్ల భాష తప్పనిసరి అయినందున విద్యార్థిదశ నుంచే ఆంగ్లంలో ప్రావీణ్యత సాధించేలా బోధనేతర కార్యక్రమాల్లో ఒక భాగంగా ఇంగ్లీషుక్లబ్‌ను ఏర్పాటు చేసి బాలబాలికలకు తర్ఫీదు ఇస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు జేపీ పోలవరం రాక

పోలవరం: పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని గురువారం లోక్‌సత్తా జాతీయ అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ పరిశీలించనున్నారని, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బాబ్జి తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు రాజమండ్రి విమానాశ్రయం నుంచి ఆయన నేరుగా ప్రాజెక్టుకు వచ్చి పనులు పరిశీలిస్తారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

మినీ లోకం



సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	35	26
భీమవరం	36	27
తణుకు	36	26
తాడేపల్లిగూడెం	34	26
నరసాపురం	35	27
పాలకొల్లు	36	27
నిడదవోలు	34	26
కొవ్వూరు	35	26
జంగారెడ్డిగూడెం	34	26

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	6
రాణి చిన్నయమ్మారావు సదనం	15
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	8
బాలాజీ సదనం	1
ఆండాళ్ సదనం	1
పద్మావతి సదనం	1
ధర్మ అప్పారాయ సదనం	90
కాటేజీలు	10

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	67.00
లైవ్ రిటైల్	81.00
విత్ స్కిన్	113.00
స్కిన్ లెస్	134.00

గుడ్డు ధర ఒక్కింటికి రూ. 3.08

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 29,220
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 26,870
వెండి (కేజీ)	: 38,930

ఖాతాల్లో జమకాని భూ పరిహారం

లబోదిబోమంటున్న రైతులు

బ్యాంకు అధికారుల నిర్లక్ష్యమే కారణం?

వేలేరుపాడు: అధికారుల అత్యుత్సాహం, బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతుల బ్యాంక్ ఖాతాలకు జమ కావల్సిన కోట్లాది రూపాయలు జమ కాలేదు. ఇటీవల పోలవరం భూసేకరణ అధికారులు భూములు కోల్పోయిన వారికి నష్ట పరిహారానికి సంబంధించి రైతులకు చెల్లించాల్సిన సొమ్ము స్థానిక ఆంధ్రా బ్యాంక్ ఖాతాలకు జమ చేశారు. ఇదే క్రమంలో ఇతర బ్యాంకుల్లో కూడా రైతుల ఖాతాలకు నగదు జమ చేశారు. అయితే ఆంధ్రాబ్యాంక్‌లోని రైతుల ఖాతాలకు తప్ప ఇతర బ్యాంక్‌ల్లోని రైతుల ఖాతాలకు నగదు జమ అయింది. ఆంధ్రాబ్యాంక్‌లోని రైతుల ఖాతాలకు కొన్ని సాంకేతిక కారణాల వల్ల జమ కాలేదు. గత 15 రోజులుగా రైతులు ఆంధ్రాబ్యాంక్ చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్నా స్థానిక బ్యాంక్ అధికారులు మాత్రం రైతుల ఖాతాలకు సంబంధించి నగదు జమ కాలేదని సమాధానం ఇస్తున్నారు. ఈ విషయంపై భూసేకరణ అధికారులకు రైతులు మొరపెట్టుకుంటే వారు మాత్రం నష్టపరిహారం సొమ్మును 15 రోజుల క్రితమే ఆంధ్రా బ్యాంక్‌లోని ఖాతాలకు జమ చేశామని చెబుతున్నారు. దీంతో తమ డబ్బు ఏమైందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. నష్టపరిహారం సొమ్ము ఇతర బ్యాంకుల ఖాతాలకు జమ కాగా ఆంధ్రాబ్యాంక్ లోని బ్యాంక్ ఖాతాలకు నగదు జమ కాకపోవడం వెనుక అధికారుల నిర్లక్ష్యం కారణమని తెలిసింది. నూతనంగా ఏర్పాటు చేసిన ఆంధ్రాబ్యాంక్ శాఖకు ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ కేటాయించకపోవడం వల్లే ఈ సమస్య వచ్చిందని రైతుల ఖాతాలకు జమ కావాల్సిన నగదు ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ లేని కారణంగా ఆ సొమ్ము ఎస్‌బీఐకి వెళ్ళిపోయినట్టు సమాచారం. నూతనంగా ఏర్పాటు చేసిన ఆంధ్రాబ్యాంక్ ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ ఎస్‌బీఐలో రిజిస్టర్ కాలేదని, రిజిస్టర్ అయ్యేందుకు అనేక సాంకేతిక కారణాలు అడ్డంకిగా ఉన్నాయని తెలుస్తోంది. స్థానికంగా ఉన్న రైతులకు ఇతర బ్యాంక్‌ల్లో ఖాతాలు ఉన్నప్పటికీ కేవలం ఆంధ్రాబ్యాంక్‌లో ఖాతాలు తెరిస్తేనే పరిహారం సొమ్ము జమ అవుతుందని స్థానిక రెవెన్యూ అధికారులు ప్రచారం చేయడంతో రైతులు ఆంధ్రా బ్యాంక్‌లో ఖాతాలు తెరిచి ఆ వివరాలను భూసేకరణ అధికారులకు అందించారు. అయితే ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ రిజిస్టర్ కాకపోవడంతో రైతులకు అందాల్సిన కోట్లాది రూపాయల నగదు చెల్లింపులు జరిపే అవకాశం లేకుండా పోయింది. దీనిపై బ్యాంక్ అధికారుల వద్ద నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

సమస్య పరిష్కరిస్తాం: ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ సతీష్‌కుమార్

సొమ్ము జమ కాకపోవడం వెనుక తమ తప్పేమీ లేదని, తమ శాఖకు ఐఎఫ్‌ఎస్‌డీ కోడ్ ఇప్పటికే వచ్చిందని, దీని ద్వారా ఇతర ప్రాంతాల్లోని బ్యాంకులకు లావాదేవీలు జరుగుతున్నాయని, కేవలం ఎస్‌బీఐ అధికారులు ఐఎఫ్‌ఎస్‌డీ కోడ్ అప్‌డేట్ చేసుకోకపోవడం వల్లే సమస్య తలెత్తిందని, దీనిపై తమ ఉన్నతాధికారులు ఎస్‌బీఐ ప్రధాన అధికారులతో మాట్లాడుతున్నారని, 2, 3 రోజుల్లో రైతులకు నగదు చెల్లింపులు జరిపే అవకాశం ఉందని తెలిపారు.

5 నుంచి పవిత్రోత్సవాలు

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో ఆగస్టు 5 నుంచి ఆగస్టు 7 వరకు శ్రీవారి పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్టు దేవస్థానం ఈవో వేండ్ర త్రినాథరావు తెలిపారు. పవిత్రోత్సవాల్లో శ్రీవారికి నిత్యార్జిత కల్యాణాలు, ఆర్జిత సేవలు జరుగుతాయని తెలిపారు.

చంద్రగ్రహణం సందర్భంగా...

అలాగే ఆగస్టు 7వ తేదీ రాత్రి 10.48 గంటల నుంచి రాత్రి 12.52 గంటల వరకు చంద్రగ్రహణం సంభవిస్తుందని, అందువల్ల గ్రహణ కాలంనకు 12 గంటలు ముందుగా ఆగస్టు 7న ఉదయం 11 గంటల నుంచి ఆలయం మూసి వేస్తామని తెలిపారు. మరలా మరుసటి రోజు ఆగస్టు 8న ఉదయం 10.30 గంటలకు భక్తులకు దర్శనం కల్పిస్తామని తెలిపారు. ఆర్జిత కళ్యాణం నిర్వహించబడుతుందని తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా ఆగస్టు 8న తెల్లవారుజామున జరిగే సుప్రభాతసేవ జరపబడదని ఈవో తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.


దళితులకిచ్చిన హామీలు మరిచారు

మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు

పాలకోడేరు: గరగపర్రులో సాంఘిక బహిష్కరణకు గురైన దళితులకు మంత్రులు ఇచ్చిన హామీలు గాలికొదిలేశారని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్యవరప్రసాద్ ఆరోపించారు. గరగపర్రు దళితులు సాంఘిక బహిష్కరణకు గురై మూడు నెలలు అనంతరం మంత్రులు వచ్చి దళితుల సమస్యలను పది రోజుల్లో నెరవేరుస్తామని చెప్పి వెళ్ళిపోయారన్నారు.

నేటికి 9 రోజులు గడిచినప్పటికీ ఇంత వరకు ఒక్క హామీ కూడా అధికారులు నెరవేర్చకపోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వం జీవో మార్చాలని కావాలనే కాలయాపన చేస్తుందని అన్నారు. ప్రభుత్వం తలుచుకుంటే జీవో విడుదల చేయడం ఎంతసేపని, దళితులను ఇబ్బంది పెట్టాలనే ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తోందని ఆరోపించారు. మంత్రులు, అధికారులు ఇచ్చిన హామీ గురువారంతో ముగుస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి హామీలను వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. దళితులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకపోయినా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. కోరం ముసలయ్య, అలుగు రత్నంరాజు, సిరింగల స్వరూపరాణి, వెంకటరత్నం, విప్పర్తి రత్నకుమారి, వర్జీనీయమ్మ, వరలక్ష్మి, జీవరత్నం, సాల్మన్, యోనా, ఆశీర్వాదం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సీబీఎఫ్‌సీ సభ్యునిగా కంతేటి



కంతేటి వెంకట్రాజు

భీమవరం టౌన్: తాను సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సభ్యునిగా నియమితులైనట్టు ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకులు కంతేటి వెంకట్రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ శాఖల ఆధ్వర్యంలో ఆయన రెండేళ్ళ పాటు ఈ సేవలు అందించనున్నారు. ఈయన ప్రస్తుతం హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి మందిరానికి అధ్యక్షునిగా సేవలు అందిస్తున్నారు. అమెరికాకు చెందిన రీసెర్చ్ బోర్డు ఆఫ్ ఎడ్వైజర్స్‌కు సభ్యునిగాను, డిఎన్ఆర్ లా కళాశాల కో ఆర్డినేటర్‌గాను, అల్లూరి సీతారామరాజు యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేసిన సేవలకు గుర్తింపుగా ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎం. వెంకయ్యానాయుడు తనను ఈ పదవిలో నియమించారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు ఇంగువ చిన సత్యనారాయణ

జీవో 144 రద్దుకు పాదయాత్ర

బేడ జంగం హక్కుల పోరాట సమితి నాయకుడు ఇంగువ చినసత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్: ఎస్సీలుగా ఉన్న బేడ జంగాలను బీసీలుగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 144ను రద్దు చేయాలని నవంబర్ 5 నుంచి శ్రీకాకుళం నుంచి విజయవాడ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్టు బేడ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఇంగువ చిన సత్యనారాయణ వెల్లడించారు. స్థానికంగా జరిగిన సమితి జిల్లా సమావేశంలో చిన సత్యనారాయణ మాట్లాడారు. జిల్లా కార్యదర్శి ప్రసాదం ఏడుకొండలు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి స్పందన కరువైన తరుణంలో ఆందోళన చేపట్టినట్టు ఏడుకొండలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సిరగిరి శ్రీనివాసు, టేకు నరసింహస్వామి, జిల్లా కోశాధికారి బీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6 7, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. పరిచయాలు ఆనందం కలిగిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవరసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.



ఉంగుటూరు మండలం దొంతవరంలో పొలాన్ని పరిశీలిస్తున్న ఏసీబీ అధికారులు

హాస్టల్ వార్డెన్ ఆస్థుల విలువపై ఆరా

దొంతవరంలో పొలం పరిశీలించిన ఏసీబీ అధికారులు

ఉంగుటూరు : ఉంగుటూరు మండలం దొంతవరం గ్రామంలో బుధవారం ఏసీబీ అధికారులు పొలాన్ని పరిశీలించారు. గత నెలలో ఏలూరు సాంఘిక సంక్షేమశాఖ గ్రేడ్-1 వార్డెన్‌గా పనిచేస్తున్న రావిపాటి అన్నపూర్ణయ్య ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారనే విషయమై అన్నపూర్ణయ్య ఇంట్లో సోదాలు చేస్తుండగా లభ్యమైన డాక్యుమెంట్లను పరిశీలించారు. అన్నపూర్ణయ్య భార్య వెంకట బేబి పేరున ఉంగుటూరు మండలం దొంతవరంలో సర్వే నెం.105, 106 లలో 2 ఎకరాల 95 సెంట్లు భూమి ఉన్నట్లు గుర్తించారు. దాని విలువ తేడా రావడంతో ఉంగుటూరు తహసీల్దార్ సహకారంతో సంబంధిత భూమిని పరిశీలించి కొలుదైతులను ఆరాతీశారు. ఏసీబీ డీఎస్పీ గోపాలకృష్ణ విలేకర్లతో మాట్లాడుతూ అన్నపూర్ణయ్య ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తెలిపిన వివరాల్లో తేడా రావడంతో సదరు పొలాన్ని పరిశీలించడానికి వచ్చామన్నారు. ఏసీబీ సీఐ విల్సన్, తహసీల్దార్ అప్పారావు,ఉంగుటూరు ఆర్ఐ రాధాబాయ్,మండల వ్యవసాయాధికారి ప్రసాద్, సర్వేయర్ చక్రవర్తి ఉన్నారు.

వెంటాడుతున్న చిరుత భయం

తిరుమలంపాలెంలో చిరుతపులి అడుగుజాడలు అంటూ గ్రామస్థుల ఆందోళన

ద్వారకా తిరుమల : ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెం గ్రామరైతులను చిరుతపులి భయ వెంటాడుతోంది. గతంలో గ్రామశివారులో ఒక చిరుతపులి మృతి చెందింది. ఇప్పుడు మళ్ళీ చిరుతపులి అడుగు జాడలు కనిపిస్తున్నాయని రైతులు, గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. మండలంలోని మలసానికుంట, పంగిడిగూడెం గ్రామాల్లో చిరుతపులి అడుగుజాడలు కనిపించాయని గ్రామస్థులు అంటున్నారు. అయితే అటవీశాఖ సిబ్బంది మాత్రం అవి హైనా అనే జంతువు అడుగుజాడలుగా కొట్టిపారేశారు. స్థానికులను మాత్రం చిరుతపులి భయం వెంటాడుతూనే ఉంది.



మృతి చెందిన చిరుతపులి (ఫైల్‌ఫోటో)

అధికవడ్డీ వేధింపులు

పోలీసులను ఆశ్రయించిన మహిళ

భీమవరంక్రైం : తాను తీసుకున్న నగదుకు ఎక్కువ వడ్డీ వేయడమే కాకుండా తనను ఇంట్లో నుంచి గెంటి బెదిరించారంటూ దుర్గాపురానికి చెందిన యండమూరి అమృతకళ అనే మహిళ టుటౌన్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసింది. ఎస్ఐ వీరవెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం అమృతకళ తన అవసరాల నిమిత్తం రూ.10 లక్షలు అప్పు కావాలని ఒక వ్యక్తి వద్దకు ఈ ఏడాది జూన్ 23వ తేదీన వెళ్ళింది. అయితే అతను తనకు తెలిసిన మరోవ్యక్తి వద్దకు తీసుకువెళ్ళాడు. అతను రూ.8 లక్షలను ఆమెకు ఇచ్చి ఖాళీ నోట్లు, ఖాళీచెక్కులు తీసుకున్నాడు. కొద్దిరోజుల తరువాత అమృతకళ మిగిలిన 2 లక్షలు ఇవ్వమని అతని వద్దకు వెళ్ళింది. దీంతో అతను నీకు ఇచ్చిన రూ.8 లక్షలకు వడ్డీగా రూ.2 లక్షలు సరిపోయాయని బదులిచ్చాడు. ఆమె చేసేదేమీ లేక తన ఇంటిని తనఖా పెట్టి వాయిదాల పద్ధతిలో డబ్బు చెల్లించేందుకు కొంత నగదు తీసుకుని అతని వద్దకు వెళ్ళగా అతను తనకు డబ్బు వద్దని, డబ్బు ఎలా వసూలు చేసుకోవాలో తెలుసునని చెప్పి ఆమెను బెదిరించడమే కాకుండా ఇంటి నుంచి బయటకు గెంటివేశారని ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అనుమానాస్పద వ్యక్తి అరెస్ట్

భీమవరంక్రైం : బుధవారం తెల్లవారుజామున భీమవరం ఒకటవ పట్టణ పరిధిలో అనుమానంగా సంచరిస్తున్న ఓ వ్యక్తిని వన్‌టౌన్ ఎస్ఐ సీహెచ్‌వి రమేష్ అదుపులోకి తీసుకున్నారు. అత్తిలి గోగులమ్మపేటకు చెందిన కర్రి శ్రీను అనే వ్యక్తి బుధవారం తెల్లవారుజామున 3గంటల సమయంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద అనుమానంగా సంచరిస్తున్నాడు. దీంతో గస్తీ తిరుగుతున్న ఎస్ఐ రమేష్ అతడిని ఆపి ప్రశ్నించారు. పొంతనలేని సమాధానాలు చెప్పడంతో అనుమానం వచ్చి అతడిని అరెస్ట్ చేసి మండల మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచినట్లుగా ఎస్ఐ చెప్పారు.

వివాదాస్పద భూమిలో పోలీస్ బందోబస్తుతో సర్వే

21 మంది గిరిజనులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

టి.నర్సాపురం : మండలంలోని గుర్వాయిగూడెం రెవెన్యూ పరిధిలో గల ఆర్ఎస్‌నెం. 88లో 38 ఎకరాల వివాదాస్పద భూమిలో పోలీస్ బందోబస్తుతో బుధవారం సర్వే చేసి హద్దులు నిర్ణయించారు. స్థానిక గిరిజనులు సర్వేను అడ్డుకోవడంతో పోలీసులకు, గిరిజనుల మధ్య వాగ్వాదం జరిగింది.పోలీసులు 21 మంది గిరిజనులను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.తాతల కాలం నుంచి ఈ భూమిని సాగు చేసుకుంటున్నామని, 2009లో ఐటీడీఏ ద్వారా జామాయిల్ మొక్కలను 10 ఎకరాల్లో సాగు చేసుకుంటున్నామని గిరిజనులు అంటున్నారు. జామాయిల్ ఫలసాయానికి రావడంతో కోతకు అనుమతి కోరుతూ కోర్టును ఆశ్రయించామని,కోర్టు పరిధిలో ఉన్న భూమిలో సర్వే ఎలా నిర్వహిస్తారని గిరిజనులు ప్రశ్నించారు. అయితే గుంటూరుకు చెందిన పి.ఆనందరావు, రవి, జేమ్స్, కోలా విశ్వేశ్వరరావులు సర్వేనెంబర్ 88లో గల భూమిపై తమకే సర్వ హక్కులు ఉన్నాయని అంటున్న నేపథ్యంలో హైకోర్టు సూచనతో ఆర్డీవో ఆదేశాలతో సర్వే చేస్తున్నామని తహసీల్దార్ నాగరాజు తెలిపారు. చింతలపూడి సీఐ పి.రాజేష్, టి.నర్సాపురం ఎస్ఐ కె.నాగేంద్రప్రసాద్, తడికలపూడి ఎస్ఐ విష్ణువర్ధన్, ధర్మాజీగూడెం ఎస్ఐ శాంతికుమార్ పర్యవేక్షణలో భూమిని సర్వే నిర్వహించారు.



గుర్వాయిగూడెం వివాదాస్పద భూమిలో సర్వే నిర్వహిస్తున్న దృశ్యం



గిరిజనులను సముదాయిస్తున్న పోలీస్‌లు

గిరిజనులను విడుదల చేయాలంటూ సీపీఎం ధర్నా

అరెస్టు చేసిన గిరిజనులను విడుదల చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో టి.నర్సాపురం మెయిన్‌సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. జామాయిల్ కటింగ్ ఆర్డర్‌ను ఇవ్వాలని,88 సర్వే నెం. భూ రికార్డులను పరిశీలించి సమగ్ర విచారణ చేపట్టాలని, గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐ కె.నాగేంద్ర ప్రసాద్ సిబ్బందితో అక్కడికి చేరుకొని గిరిజనులతో చర్చలు జరిపి శాంతి భద్రతల కోసమే గిరిజనులను అదుపులోకి తీసుకున్నామని అరెస్టు చేయలేదని ఇరువర్గాలను పిలిచి వివాదం సద్దుమణిగేలా చర్చలు చేపడతామని హామీ ఇవ్వడంతో గిరిజనులు ధర్నా విరమించారు. సీపీఎం నాయకులు ఎ.రవి, దానియేలు, వెంకట్రావు, తెల్లం రామకృష్ణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం

11 నెలలుగా అమాయకురాలిపై దాష్టీకం
నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

జంగారెడ్డిగూడెం టౌన్ : పదకొండు నెలలుగా బాలికపై అత్యాచారానికి పాల్పడుతున్న యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎ.పోలవరం గ్రామానికి చెందిన అమాయకంగా ఉండే పదహారేళ్ళ బాలికపై ఇంటిపక్కనే నివాసం ఉంటున్న కె.శ్రీనివాస్ కన్నేశాడు. గత సంవత్సరం అక్టోబర్ నెలలో బాలిక తండ్రి భవానీ మాలలో విజయవాడ దర్శనానికి వెళ్ళడంతో బాలికకు మాయమాటలు చెప్పి అత్యాచారానికి ఒడిగట్టాడు.ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. బాలిక తల్లి మానసిక వికలాంగురాలు. అది అదునుగా తీసుకుని పలుమార్లు బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. గతనెల 30వ తేదీ ఆదివారం అత్యాచారానికి పాల్పడ్డాడు.స్నానం చేస్తున్న బాలికను చూసిన బంధువులు ఒంటిపై గాట్లు కనిపించడంతో నిలదీసింది. దీంతో అసలు విషయం బయటకు వచ్చింది. అనంతరం బాధితులు పోలీసులను ఆశ్రయించి నట్లు ఎస్ఐ కేశవరావు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. ఈ కేసును డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ దర్యాప్తు చేస్తున్నారన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువతికి తీవ్రగాయాలు

ఏలూరుక్రైం : మోటారుసైకిల్‌పై వెళ్తున్న ఒక మహిళను వెనుక నుంచి ఆటో ఢీ కొనడంతో తీవ్రగాయాలకు గురైంది. పెదవేగి మండలం వీరంపాలెం గ్రామానికి చెందిన తాతా రాధారాణి (26) ఏలూరు ప్రభుత్వాసుపత్రికి బుధవారం ఉదయం 11 గంటలకు వచ్చారు. తిరిగి మోటారు సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో దెందులూరు మండలం వీరభద్రపురం వద్ద వెనుక నుంచి ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆమె తీవ్రగాయాలకు గురై ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేరారు.

గ్యాస్ నొప్పి తాళలేక యువతి ఆత్మహత్యాయత్నం

ఏలూరుక్రైం : గ్యాస్ నొప్పి భరించలేక ఒక యువతి నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఏలూరు తంగెళ్ళమూడి ప్రాంతానికి చెందిన బోడిరెడ్డి నాగలక్ష్మి (21) ఇంటి వద్దే ఉంటున్నది. కొంతకాలంగా గ్యాస్ నొప్పితో బాధపడుతున్న ఆమె ఆ బాధ భరించలేక బుధవారం అధిక మోతాదులో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.తీవ్ర అస్వస్థతకు గురైన ఆమెను ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు.

యువకుని ఆత్మహత్యాయత్నం

ఏలూరుక్రైం :కడుపునొప్పి భరించలేక ఒక యువకుడు బాత్‌రూమ్ శుభ్రపరిచే ద్రావణ్ని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఏలూరులోని పిరంగులదిబ్బ ప్రాంతానికి చెందిన గండికోట శివప్రసాద్(22) కొంతకాలం నుంచి కడుపునొప్పితో బాధపడుతున్నాడు.బాధను భరించలేక బుధవారం బాత్‌రూమ్ శుభ్రపరిచే ద్రావణ్ని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతనిని ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు.

రైలులో ల్యాప్‌టాప్ మరిచిన ప్రయాణికుడు

బాధితునికి అప్పగించిన రైల్వే పోలీసులు



ల్యాప్‌టాప్ అందిస్తున్న రైల్వే ఎస్ఐ ప్రసాదరావు

భీమవరంక్రైం : హైదరాబాద్ నుంచి నరసాపురం వచ్చే నరసాపూర్ ఎక్స్‌ప్రెస్‌లో ఓ యువకుడు ల్యాప్‌టాప్ మరిచి పోయి రైలు దిగిపోయాడు. అ తను రైల్వే పోలీసులకు సమాచారాన్ని ఇవ్వగా వారు రైల్వే సిబ్బంది ద్వారా ల్యాప్‌టాప్‌ను సేకరించి అప్ప గించారు. భీమవరం పట్టణానికి చెందిన ఎన్‌వి సురేష్ మంగళవారం రాత్రి భీమవరం వచ్చేందుకు హైదరాబాద్‌లో నరసాపూర్ ఎక్స్‌ప్రెస్ ఎక్కాడు. రైలు భీమవరం వచ్చేసరికి కంగారులో సురేష్ తన ల్యాప్‌టాప్ మరిచిపోయాడు. గుర్తు తెచ్చుకునేసరికి రైలు వెళ్ళిపోయింది. వెంటనే రైల్వే ఎస్ఐ ప్రసాదరావుకు ఫిర్యాదు చేయగా సిబ్బందికి సమాచారం అందించి ల్యాప్‌టాప్‌ను స్వాధీనపరుచుకుని సురేష్‌కు అప్పగించారు.

వివాహిత అదృశ్యం

చాగల్లు : మండలంలోని కలవలపల్లి గ్రామానికి చెందిన వివాహిత కనబడుట లేదని ఆమె తండ్రి రామారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ దనరాజు తెలిపారు. ఆమె భర్త సత్యనారాయణ కొన్ని రోజులుగా మద్యం సేవించి భార్యతో గొడవ పడుతుండేవారన్నారు.ఈ నేపథ్యంతో జూలై 29వ తేదీ నుంచి తన భార్య కనబడుట లేదని చెప్పడంతో బంధువులు, మిత్రులను సంప్రదించినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



మృతిచెందిన చిలుకూరి నాగరాజు

ఉంగుటూరు : ఉంగుటూరు మండలం యర్రమిల్లిపాడు గ్రామంలో పొలంలో మంచినీరు తాగుతున్న సమయంలో రైతు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. చేబ్రోలు పోలీసుల కథనం ప్రకారం యర్రమిల్లిపాడుకు చెందిన చిలుకూరి నాగరాజు, సత్యనారాయణ అన్నదమ్ములు. వీరు బుధవారం పొలంలో ఎరువులు వెదజల్లేందుకు వెళ్ళారు.పనిఅయిన తరువాత పక్కనే ఉన్న రైతు పొలంలోనే బోరు వద్ద నాగరాజు మంచినీరు తాగుతుండగా ఒక్కసారిగా విద్యుత్ ప్రవహించడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. నాగరాజు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి శవపంచనామా జరిపి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

రైలు ఢీకొని మహిళ మృతి



గుర్తు తెలియని మహిళ మృతదేహం

భీమవరంక్రైం : బుధవారం మార్కెట్ సమీపంలో రైలుగేటు వద్ద బుధవారం గుర్తుతెలియని మహిళను రైలు ఢీకొన్న ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. రైల్వే ఎస్ఐ ప్రసాదరావు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 65 సంవత్సరాలు గల వృద్ధురాలిని రైలు ఢీకొనడంతో తల, మొండెం వేర్వేరుగా పడి ఉన్నాయని తమకు సమాచారం అందిందన్నారు. వృద్ధురాలు ఎరుపు, ఆకుపచ్చ చీర ధరించి ఉందని, అక్కడి వారు మాత్రం ఆమె బుధవారం మార్కెట్ ఏరియాలో భిక్షాటన చేసుకుంటూ ఉంటుందని చెప్పినట్లుగా ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించామని చెప్పారు. తెలిసిన వారు 9290704999 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

వృద్ధునికి తీవ్రగాయాలు

ఏలూరుక్రైం : మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఒక వృద్ధుడిని మరో మోటారు సైకిల్ ఢీకొనడంతో తీవ్రగాయాలకు గురయ్యాడు. ఏలూరు తాపీమేస్త్రి కాలనీకి చెందిన కొండా కృష్ణనాగేశ్వరరావు (62) ఏలూరు బ్యాంకు రోడ్డులో వెళ్తుండగా ఒక మోటారు సైకిలిస్టు ఢీ కొన్నాడు. దీంతో తీవ్రగాయాలకు గురైన అతనిని ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసులకు సమాచారం అందించారు.



రేషన్‌కు.. ఆధారమేదీ!

నల్లజర్ల : రేషన్..మళ్లీ పరేషాన్.. మీకు రేషన్ అందడంలేదా.. అయితే ఆధార్ అనుసంధానం చేద్దామనుకుంటున్నారా.. ఇక అలా కుదరదు.. ఎందుకంటే తాత్కాలికంగా ఆధార్ అనుసంధాన ప్రక్రియను ప్రభుత్వం తొలగించింది. దీంతో రేషన్ కార్డుదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రేషన్ రాకపోతే ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి నెలకొంది. గతంలో తహసీల్దార్లకు లాగిన్ ఇచ్చి వారి అనుమతితోనే రేషన్ రాని సభ్యుల ఆధార్‌కార్డును అనుసంధానం చేసేవారు. దీంతో తరువాత నెలలో రేషన్ వచ్చేది.అయితే ఆధార్ సంధానంలో అవకతవకల నేపథ్యంలో ప్రస్తుతం తొలగించింది.దీంతో అటు ప్రజలు.. ఇటు అధికారులకు రేషన్ అందకపోతే సమస్యగానే ఉంది. సాధారణంగా రేషన్‌కార్డులో ఉన్న కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా సాంకేతిక ఇబ్బందుల వల్ల రేషన్ అందకపోతే తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి రేషన్ కట్ అయిన వారి ఆధార్‌కార్డును అనుసంధానం చేస్తే మరుసటి నెలలో రేషన్ బియ్యం వచ్చేవి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు.ఎందుకంటే డీఎస్‌వో స్థాయిలో కూడా ఆధార్ అనుసంధాన ప్రక్రియ నిలిచి పోయింది.రేషన్ రాని యూనిట్లకు సంబంధించి ఆధార్ అనుసంధానం మీ సేవలకు కేటాయిస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికి గత 20 రోజుల నుంచి కేటాయించలేదు. దీంతో జిల్లా వ్యాప్తంగా రేషన్ అందని ప్రజలు ఏం జరిగిందో తెలియక ఇటు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ అటు మీ సేవల చుట్టూ తిరిగినా ఫలితం ఉండడంలేదు.

నెల రోజుల వరకు ఉండదు

ఆధార్ ఆనుసంధాన ప్రక్రియను ప్రభుత్వం నెల రోజుల వరకు నిలిపివేస్తోంది.కొత్త విధానంపై కరసత్తు చేస్తున్నట్టు సమాచారం. నెల రోజుల వరకు మా స్థాయిలో ఆధార్ అనుసంధాన ప్రక్రియ లేదు.త్వరలో ప్రభుత్వం నుంచి కొత్త విధానం వస్తుంది. ఈ మేరకు ఉత్తర్వులున్నాయి. ప్రజలు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. నెల రోజులు అనంతరం మళ్లీ మామూలుగా ఆధార్ అనుసంధానం జరుగుతుంది. అయితే కొన్ని మార్పులతో అనుసంధానం చేస్తారు.

- సయ్యద్ హుస్సేన్, డీఎస్‌వో



రోడ్డెక్కిన భారీ లారీ..

జాతీయ రహదారిపైకి బుధవారం ఒక కొత్త వాహనం వచ్చింది.. అందరూ ఆ వాహనం వైపు చూసే వారే.. ఎందుకో తెలుసా.. ఆ వాహనం టైర్లు లెక్కపెడదామని ప్రయత్నించేవారే.. అయితే ఎవరికీ వీలుకాలేదు.. చివరికి ఆ వాహన డ్రైవర్ ఒక చోట ఆ భారీవాహనాన్ని నిలుపుదల చేయడంతో వీరి చిక్కుముడి వీడింది.. మొత్తం 42 టైర్లు ఉంటాయని చెప్పాడు.. దీంతో అంతా ఆ వాహనాన్ని విచిత్రంగా చూడడం ఆరంభించారు. టైర్లు చిన్నగా ఉండడం వల్ల ఎటువంటి కుదులేకుండా ఎంత పెద్ద యంత్రమైనా తీసుకెళ్లవచ్చని.. ఇటువంటి యంత్రాలను తరలించడానికే ప్రత్యేకం తయారు చేయిస్తారని డ్రైవర్ చెప్పాడు.. వైజాగ్ నుంచి బయలుదేరి వస్తున్నట్టు చెప్పారు. ఆ వాహనంపై ఉన్న యంత్రం కూడా ఎక్స్‌కవేటర్‌లా ఉండడంతో వాహనదారులంతా ఆసక్తిగా గమనించారు. అయితే పెద్ద పెద్ద బరువులు ఎత్తే యంత్రాన్ని మోసు కెళుతుంది. తణుకు నుంచి విజయవాడవైపు దూసుకెళ్లిపోయింది.

- తణుకు

భూమిని నమ్ముకొన్నారు!!



భూ దేవిని నమ్ముకుంటే పచ్చగానే ఉంటారు.. ఈ చిత్రమే అందుకు నిదర్శనం.. ఎలాగంటారా.. నోట్ల రద్దుకు ముందు రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములపై పెట్టుబడులు పెట్టి పచ్చ నోట్లతో కళకళలాడేవారు.. ఆ తరువాత రియల్ ఎస్టేట్ భూమ్ కాస్తా పడిపోయింది.. అంతే వ్యాపారులకుఏం చేయాలో తోచలేదు.. చాలా కాలం పాటు ఆ భూములను ఖాళీగా వదిలేశారు.. అయితే మళ్లీ పచ్చగా కళకళలాడుతున్నాయి. . ఎలాగో తెలుసా .. భూములను ఖాళీగా వదిలేయలేరు కదా.. ఇదిగో పచ్చనోట్లు వస్తాయని ఆశపడి కొనుగోలు చేసిన భూముల్లో కూరగాయలు సాగు చేస్తున్నారు.. ఇలా భూదేవిని నమ్ముకుని ఉన్నంతలో పచ్చగా కళకళలాడుతున్నారు. వచ్చి నష్టాన్ని కష్టాన్ని తట్టుకునేందుకు లాభాలు వస్తాయని నమ్మి కొనుగోలు చేసిన భూమినే నమ్ముకున్నారు..

40 శాతం పెరిగిన కూరల సాగు - రియల్ ఎస్టేట్ భూములను నమ్ముకున్న రైతులు - పచ్చదనంతో కళకళలాడుతున్న ప్లాట్‌లు

వీరవాసరం: కూరగాయలు, ఆకుకూరల సాగు విస్తీర్ణం బాగా పెరిగింది. నల్లరేగడి, గరపనేలల్లోనే చేసే ఆకుకూరల సాగు.. నేడు ఎక్కడ పడితే అక్కడే సాగుచేసే స్థితికి రైతులు చేరారు. సాగునకు రియల్ ఎస్టేట్ భూములు, స్థలాలు రైతులకు అందుబాటు లోకి వచ్చాయి. గతేడాది పెద్ద నోట్లు రద్దు అనంతరం రియల్ ఎస్టేట్‌లో క్రయ, విక్రయాలు మందగించాయి. రియల్టర్లు నుంచి కొనుగోలు చేసిన స్థలాలకు లేఅవుట్ అనుమతుల్లేకపోవడంతో పలు చోట్ల నిరుపయోగంగా ఉన్నాయి. ఇవన్నీ జాతీయరహదారులు, రాష్ట్రీయ రహదారుల వెంబడి ఉండడంతో ఆ భూములు, స్థలాల్లో ఆకు, కూరగాయల సాగునకు అనువుగా మారాయి. దీంతో గతేడాదితో పోలిస్తే ఆకు, కూరగాయల సాగు 10 నుంచి 40 శాతానికి పెరిగింది.

జాతీయ, రాష్ట్రీయ రహదారులను చేర్చి సాగు

నరసాపురం డివిజన్ పరిధిలో వీరవాసరం, పాలకోడేరు, భీమవరం, పెనుమంట్ర మండలాల రహదారుల్లో ఆకు, కూరగాయల సాగు విస్తరించింది. సాగు ప్రాంతాల్లోనే ఆకు, కూరగాయల దుకాణాలు ఏర్పడంతో కొనుగోలుదారుల్లోనూ ఆసక్తి పెరిగింది. ప్రత్యేకంగా మార్కెట్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సాగు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌కే వినియోగదారుల నుంచి ఆదరణ పెరిగింది.

సాగుచేస్తున్నారిలా...

పెన్నాడ వంకాయ, నందమూరుగరువు ఆకుకూరలకు ప్రసిద్ధి.ఈ ప్రాంతాలలో వంగ, తోటకూర, గోంగూర, పాలకూరల సాగుచేస్తున్నారు. ఈ ప్రాంతాలతో పాటు శృంగవృక్షం, పెన్నాడ విస్సాకోడేరు, గాంధీనగర్, ప్రకృతి ఆశ్రమ ప్రాంతం, భీమవరం ప్రాంతాల్లోనూ పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల, బల్లిపాడు, పూలపల్లి, భగ్గేశ్వరం జాతీయ రహదారి వెంబడి సాగు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో గరపనేల గుల్లగా ఉండడంతో మొక్క పెరుగుదల ఉంటుంది. నల్లరేగడిలో కొత్తిమీర, మెంతుకూర, వంగ సాగు జోరుగా ఉంది.



గూడుకు బదులు సాగు..

రియల్ ఎస్టేట్ భూముల్లో వేసిన లేఅవుట్లకు ప్రభుత్వ పరంగా అనుమతులు లేకపోవడంతో కొనుగోలుదారులు చిక్కుల్లో పడ్డారు. కొనుగోలు చేసిన స్థలాల్లో ఇల్లు కట్టుకోలేక, వేరొకరికి విక్రయించలేక నిరుపయోగంగా స్థలాలను వదిలి వేశారు. ఇటువంటి స్థలాలు అన్నీ ఆకు, కూరగాయల సాగుకు ప్రత్యామ్నాయంగా మారాయి. ఈ స్థలాలకు లీజు తక్కువగా ఉండడం, కొందరు నిరుపయోగంగా స్థలాలను ఉంచకుండా సాగుకు అనుకూలంగా మారింది.

ఆదాయం బాగుంది : చింతపల్లి విజయభాస్కర్, వీరవాసరం



ఆకుకూరల సాగు బాగుంది. వర్షాకాలం మూడు నెలలు సాగునకు ఇబ్బంది ఉండదు. సాగులో వచ్చే సమస్యలపై అధికారులు సూచనలు చేస్తున్నారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారం కంటే ఇదే బాగుంది. కష్టపడితే ఆదాయం బాగానే ఉంది.. పంట కూడా బాగానే పండుతుంది. వ్యవసాయాధికారులు సూచనలు చేస్తే మరింత దిగుబడి సాధిస్తా. వ్యవసాయంలోనూ లాభాలు వస్తాయని ఇప్పుడే తెలిసింది.

తాజా కూరలపై ఆసక్తి పెరిగింది : పేరం లక్ష్మి, వీరవాసరం



ప్రస్తుతం వినియోగదారులు తాజా కూరగాయలు ఎక్కడ లభిస్తే అక్కడికే వస్తున్నారు. అదే మాకు మంచి చేస్తోంది. రియల్ ఎస్టేట్ భూములను కౌలుకు తీసుకుని ఆకు,కాయగూరలు సాగు చేస్తున్నాం. ఆ భూముల ఎదుటే విక్రయిస్తున్నాం. దీని వల్ల వినియోగదారులు ఆసక్తిచూపిస్తున్నారు. వ్యాపారం కూడా బాగానే సాగుతుంది. నోట్ల రద్దుకు మాకు మంచిచేసింది. లేకపోతే ఈ భూముల్లో ఎప్పుడో ఇళ్ళు కట్టేసేవారు.

కుక్క జన్మ పావనం!

ప్రేమిస్తే పోయేదేముంది.. మహా అయితే తిరిగి ప్రేమిస్తారు.. ఇది మిర్చి సినిమాలోని ప్రభాస్ డైలాగ్.. ఇది మనుషులకే కాదండోయ్.. మూగజీవాలకు వర్తిస్తుంది.. ఎందుకంటే వీధి కుక్క కనబడితే చాలు ఛీ ఛీ అంటాం.. ఏం చేస్తుందోనని భయంతో వణికిపోతాం.. కుక్కలను నిర్మూలించాలని ఆందోళనలు చేస్తాం.. అవసరమనుకుంటే మునిసిపాలిటీకి ఫిర్యాదులు చేస్తాం.. మన ఇంట్లో కుక్కను లిల్లీ.. పప్పీ.. టామీ అంటూ ముద్దు ముద్దుగా చూసుకునే మనం.. అదే జాతికి చెందిన వీధి కుక్కలను మాత్రం చాలా హీనంగా చూస్తాం.. అయితే తాడేపల్లిగూడెంకు చెందిన అప్పారావు, పావని మాత్రం వీధి కుక్కలను ప్రేమిస్తారు.. వాటికి ఏదైనా కష్టం వస్తే తమ కష్టంగా భావిస్తారు. ఇష్టంగా చూస్తారు.. ఆకలి తీరుస్తారు.. అవసరమనుకుంటే తాము పడుకునే మంచాన్నే కుక్కలకు ఇస్తారు.. నోరు లేని మూగజీవాల ఆకలి తీరుస్తూ తమ జన్మ పావనం చేసుకుంటున్నారు... అంత ప్రేమెందుకో తెలుసుకోవాలనుందా అయితే మీరే చదవండి...



మూగజీవాలకు ప్రేమ పంచుతున్న యలమాటి కుటుంబం

తాడేపల్లిగూడెం అర్బన్ : భాష తెలియాల్సిన అవసరం లేదు.. భావం తెలిస్తే చాలు..కుక్కలు ప్రేమిస్తాయి.. తమ సొంత మను కుంటే ఎంతకైనా తెగిస్తాయి.. ఎందుకంటే కుక్కలకు ఉన్న విశ్వాసం అంతా ఇంతా కాదు.. తాడేపల్లిగూడెం పట్టణంలోని ఎఫ్‌సీఐ కాలనీకి చెందిన యెలమాటి అప్పా రావు సుమారు పదేళ్ల కిందట ఆర్టీసీ ఉద్యోగిగా పదవీ విరమణ చేశారు. ఈయనకు చిన్నతనం నుంచి కుక్కలంటే ఎంతో మమకారం.. వీధి కుక్కలను కూడా చేరదీసి ఆహారాన్ని ఇస్తారు. అప్పారావు ఉద్యోగం చేసే సమయంలో ఒక కుక్కను పెంచుకునేవారు. ఇది చూసిన తన పాలేరు కూడా ఒక కుక్కను ఇవ్వమని.. పెంచు కుంటానని కోరాడు. తరువాత ఒక కుక్కపిల్లను పాలేరుకు ఇచ్చాడు. కొన్నిరోజుల తరువాత కుక్క పిల్లను పెంచలేనని ఇచ్చేశాడు..నాటి నుంచి అప్పారావు కుక్కల పెంపకానికి శ్రీకా రం చుట్టారు.ఇలా తన ఇంటిలో ప్రస్తుతం పమేరియన్ జాతి కుక్కలను ఆరింటిని పెంచుతున్నారు. వీటికి నెలకు సుమారు రూ.10 వేల వరకు ఖర్చు చేస్తుంటారు. ఉదయం పాలు ఇవ్వడంతో వీటి దినచర్య ప్రారంభమ వుతోంది. మధ్యాహ్నం భోజనం, సాయంత్రం భోజనం చేయిస్తారు. ప్రతి ఆదివారం మాత్రం ఎన్‌వీతో భోజనం.. పశువైద్యులతో ఆరోగ్యపరీక్షలు చేయించడం,మందులు వాడతారు.

50 కుక్కలకు వీళ్లే దిక్కు...

ఆ వీధిలో సుమారు 50 వరకు కుక్కలుంటాయి. ఆ కుక్కలన్నింటికీ ఆ ఇల్లే పెద్ద దిక్కు.. ఆకలైందంటే చాలు ఆ ఇంటి ముందు వాలిపోతాయి. వారు తినే అన్నాన్నే మూగజీవాలకు పెడుతూ తమ ప్రేమను చూపుతున్నారు..తండ్రి పంచే ఆస్తులను పంచుకునే పిల్లలున్న ఈ రోజుల్లో ఆయన కుమార్తె పావని కూడా తన ప్రేమను పంచుతోంది. రోజు భోజనం టైమ్ అయిందంటే చాలు ఒక పది కుక్కలకు భోజనం పెడుతోంది. ప్రస్తుతం ఎఫ్‌సీఐ కాలనీలో కొత్తగా అప్పారావు ఇల్లు నిర్మించుకుం టున్నారు. అక్కడకు కుక్కలను అలవాటు చేస్తున్నారు. వీటికి రోజు అన్న పెట్టడం, మంచినీళ్లను అందించడం పావని దినచర్యలో ఒక భాగమైంది.

ఇరుగుపొరుగుతో ఇబ్బంది ఉన్నా..

కుక్కను మించిన విశ్వాస జంతువు మరొకటి లేదు. ఎంతో విశ్వాసంతో తాముకొత్తగా నిర్మించే ఇంటిని కనిపెట్టుకుని ఉంటున్నాయి. ఇలా కుక్కలను చేరదీయడం వల్ల ఇరుగుపొరుగు వారు కొంత ఇబ్బంది పడుతున్నారు. అయినా కుక్కలను ప్రేమగా చేరదీస్తూనే ఉన్నారు. గొడవ పెడుతున్నా మూగజీవాలపై ప్రేమను వదలడంలేదు..



చూడకుండా ఉండలేను : యలమాటి అప్పారావు



రోజూ కుక్కలను చూడకుండా ఉండలేను. ఏదైనా ఊరు వెళ్లినా సాయంత్రానికి వచ్చేస్తా. అత్యవసర పనులపై రాత్రి అక్కడే ఉండిపోయినా నిద్రపట్టదు. మూగ జీవాల భావాన్ని తెలుసుకోవడం చాలా సులువు.. అవి నా జీవితంలో ఒక భాగం.

మూగజీవాలను ప్రేమించాలి : పావని



మా నాన్న కుక్కలపై చూపిస్తున్న ఆదరణ చూసి వీటిపై శ్రద్ధ పెంచుకున్నా.ఇంటిలో సభ్యులుగా కలిసిపోయి కుటుంబ సభ్యులుగా ఉంటాయి.వీటితో గడపడంలో ఉన్న సంతృప్తి వెలకట్ట లేనిది. ప్రతి ఒక్కరూ మూగజీవాలను ప్రేమించాలి.



ఎండిపోయిన తమ్మిలేరు రిజర్వాయర్

తమ్మిలేరు రైతులను ఆదుకోండి : జంగా మురళీధర్‌రెడ్డి, ఆయకట్టు నీటి సంఘం అధ్యక్షుడు, యర్రంపల్లి

తమ్మిలేరు రిజర్వాయరు ఆధారంగా రైతులకు సాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఆగస్టు నెల వచ్చినా నాట్లు పడలేదు. పడినవాటికి నీరు సరిగా లేదు. శాశ్వత పరిష్కారం లేదు. రాష్ట్రవిభజనతో ఎగువ నుంచి నీరు రాకుండా కట్టడి చేస్తున్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా శాశ్వత పరిష్కారం చేయాలి.

తమ్మిలేరు.. నీరు రాదు!

- ఆగని విభజన కన్నీళ్లు - నీరందక రైతుల ఆందోళన

చింతలపూడి : రాష్ట్రవిభజనతో సరిహద్దులో ఉన్న మండలాలకు జలనీటి సమస్యలు తప్పడం లేదు. తెలంగాణ, ఆంధ్రా సరిహద్దులో ఉన్న తమ్మిలేరు రిజర్వాయరుకు ఎగువ నుంచి ఈ ఏడాది నీళ్లు రాలేదు. దీంతో రిజర్వాయర్‌లో ఉన్న నీటి నిల్వలను బట్టి దిగువ రైతుల వరిసాగుకు నీరివ్వాలని రిజర్వాయరు సాగునీటి సంఘం రైతులు కోరుతున్నారు. ఆగస్టు నెల వచ్చినా రిజర్వాయరు ఆధారంగా 50 శాతం కూడా వరినాట్లు పడలేదు. వర్షాధారంతో వేసిన వరినాట్లకు తగిన నీరు లేదు. దీంతో రైతులు అధికారులకు సంఘ తీర్మానాన్ని లిఖితపూర్వకంగా అందజేశారు. తమ్మిలేరు రిజర్వాయరు రెండు బేషిన్లు కలిగి మూడు కాలువల ద్వారా ఇటు పశ్చిమలోని యర్రంపల్లి, యడవల్లి, అటు కృష్ణాలోని పోలవరం, చాట్రాయి ప్రాంతాలకు సుమారు 9 వేల ఎకరాలకు సాగునీరివ్వాల్సి ఉంది. అయితే ఈ ఏడాది జూన్, జూలై నెలలో కురిసిన వర్షాలు ఆధారంగా సుమారు 4 వేల 500 ఎకరాల్లో మాత్రమే వర్షాధారంగా నాట్లు వేశారు. రిజర్వాయరు పరీవాహక ప్రాంతంలో ఈ రెండునెలల్లో 486 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదై 334 అడుగుల నీటిమట్టం ఉంది.అయినా నాట్లు పడలేదు. తమ్మిలేరు రిజర్వాయరుకు ఎగువున బేతుపల్లి చెరువు నుంచి అడుగునీరు రావాల్సి ఉండగా ఇంత వరకు రాలేదు.దీంతో రిజర్వాయరులో ఉన్న నీటి నిల్వ ను బట్టి దిగువకు నీరివ్వాలని రైతులు కోరారు. దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు రైతులకు హామీ ఇచ్చారు. అయితే ఎంత వరకూ సఫలం అవుతామనేది మాత్రం తెలియరాలేదు.



'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రీ ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?

ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్

5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలీ గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7


15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరఫున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహానాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని అంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటా(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యోషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?

ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ

24. తీర ప్రాంత ప్రజలు, పర్యాటకులకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామా పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామీ నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియన్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయియు డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?

ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారెన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. ఆహార పదార్థాలు, పానీయాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్ల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.
ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

జిటిబిహెచ్

న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in


రాజ్యసభ సెక్రటేరియెట్


రాజ్యసభ సెక్రటేరియెట్ - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 115
పోస్టులు - ఖాళీలు: పార్లమెంటరీ ఇంటర్‌ప్రిటర్ (ఇంగ్లీష్ / తెలుగు 1, ఒడియా 1), అసిస్టెంట్ లెజిస్లేటివ్ / కమిటీ / ప్రోటోకాల్/ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ 20, స్టెనోగ్రాఫర్ (ఇంగ్లీష్) 11, సెక్యూరిటీ అసిస్టెంట్(గ్రేడ్ 2) 21, సెక్రటేరియెట్ అసిస్టెంట్ (ఇంగ్లీష్ 30, హిందీ 7, ఉర్దు 2), ట్రాన్స్‌లేటర్ 19, ప్రూఫ్ రీడర్ 3)
అర్హత: డిగ్రీ/ సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నిమిషానికి 40 ఇంగ్లీష్/ హిందీ పదాల టైపింగ్.
వయసు: పోస్టును అనుసరించి దరఖాస్తు నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబేషన్: రెండేళ్లు
ఎంపిక: ప్రిలిమినరీ & మెయిన్ ఎగ్జామ్స్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ద్వారా
ప్రిలిమినరీ ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 18
వెబ్‌సైట్: www.rajyasabha.nic.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these

2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these

3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these

4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these

5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these

6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these

7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700

8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these

9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these

10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a + 7) -30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$

12. I. $6a^2 -32a + 42 = 0$
II. $6b^2 +25b + 21 = 0$

13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$

14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$

15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travalled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km


2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$

3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
= 70 km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
= 72 km/hr
Speed of Train N $= \frac{285}{5}$
= 57 km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
= 90 km/hr
Speed of Train P $= \frac{315}{3}$
= 105 km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
= 54.28% » 54%

4. (2) Speed of Train M on Monday
= 72 km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
= 70 km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
= 64.28% » 64%

5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr

6. (1) By Alligation method



Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000

7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
$= 10 \times 12 : 6 \times 12 : 9 \times 6$
= 20 : 12 : 9
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900

8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ.
$2 \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day

9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
= 4050
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35}$ = ₹ 3,000

10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a + 7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a + 10) - 3(a + 10) = 0$
$\Rightarrow (a - 3)(a + 10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$

12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a - 3) - 14(a - 3) = 0$
$\Rightarrow (6a - 14)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b + 3) + 7(b + 3) = 0$
$\Rightarrow (6b + 7)(b + 3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$

13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128$ $\Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24}$ $\Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$

14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a - 3) - 12(a - 3) = 0$
$\Rightarrow (5a - 12)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b - 12) - 6(5b - 12) = 0$
$\Rightarrow (5b - 6)(5b - 12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly = $a \geq b$

15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a + 6) + 27(a + b) = 0$
$\Rightarrow (9a + 27)(a + 6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6$ = –3, –6
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
$\Rightarrow b(b - 4) + 3(b - 4) = 0$
$\Rightarrow (b + 3)(b - 4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బీఏ/ బీకాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబీఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

రేపు జీడిమామిడితోట ఫలసాయం వేలం

కామవరపుకోట : చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధీనంలోని కామవరపుకోట యార్డు వద్ద ఉన్న జీడి మామిడితోట ఫలసాయం బహిరంగవేలం ఆగస్టు 4వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి జి.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాటలో పాల్గొనదలచినవారు పాట సమయానికి ఒక గంట ముందుగా మూడు 3 వేల రూపాయలు దరావతు చెల్లించాలి. పాట కాలపరిమితి 2018 జూన్ 30వ తేదీతో ముగుస్తోందని తెలియజేశారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు 08823-222239, సెల్ నెంబరు 91823 61204 ద్వారా తెలుసుకోవచ్చన్నారు.

ఉద్యోగి స్వరం



ఇంగ్లీషులో బోధన శుభపరిణామం

టోకూరి బలరామ్,
ఉపాధ్యాయుడు, కామవరపుకోట

ప్రభుత్వం ఆదర్శ పాఠశాలల ద్వారా ఇంగ్లీషు బోధన జరపాలనుకోవడం శుభపరిణామం. అయితే ఎక్కువ విద్యార్థులున్న పాఠశాలల్లో ఇంగ్లీషు బోధనకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ అందుకు అవసరమైన పాఠ్యపుస్తకాల సరఫరా నేటికీ జరగలేదు. విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడిచింది. ఇంగ్లీషులో బోధన ప్రారంభించలేదు. ఈ దశలో ఇంగ్లీషు మీడియంలో పరీక్షలు నిర్వహించటం ఏ విధంగా సాధ్యపడుతుంది. సకాలంలో పుస్తకాలు అందించి, బోధన జరిపి, మోడల్ పాఠశాలల ఏర్పాటు లక్ష్యం నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

● కామవరపుకోట



● గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి (భారత్) గ్యాస్ ఏజెన్సీ గురువారం గ్యాస్ సరఫరా చేసే ప్రాంతాలు..

బోయిగూడెం, బట్టువారిగూడెం, నాగిరెడ్డిగూడెం, పాతచింతలపూడి, సమ్మిటవారిగూడెం, గాంధీనగర్, మారుతి నగర్, నందమూరుకాలనీ, కామవరపుకోట, కొత్తూరు

● గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు 08823 - 222340,223655,223440

ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

● చింతలపూడి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి	: 98856 65001
కామవరపుకోట	: 98662 37516
లింగపాలెం	: 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	ఏజెంట్ భైరవ
శ్రీరత్న	గౌతమ్‌నంద
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	వైరస్

రహదారులకు మోక్షం కలిగేనా...?

● వర్షాలకు గ్రామీణ రహదారులు ఛిద్రం ● ఇబ్బందులు పడుతున్న ప్రజలు



యడవల్లి గ్రామంలోని గొల్లగూడెం వెళ్లే రహదారి బురదమయంగా మారిన దృశ్యం

లింగపాలెం : మండలంలోని యడవల్లి గ్రామం నుంచి గొల్లగూడెం వెళ్లే రహ దారి నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి అధ్వానంగా తయారై నడిచేందుకు వీలు లేకుండా తయారైయిందని గ్రామానికి చెందిన పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొల్లగూడెం గ్రామంలోని రహదారులన్నీ అధ్వానంగా తయార య్యాయి. రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. కనీసం నడిచేందుకు కూడా వీలు లేకుండా రహదారులు ఉన్నా యని పలువురు వాపోతున్నారు. రహదారి పరిస్థితిపై పలు మార్లు పంచాయతీ అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మండలంలోని రహదారులన్నీ సీసీ రోడ్లుగా మార్చాలని గొల్లగూడెం గ్రామస్థులు కోరుతున్నారు.



సీఎం సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పీతల సుజాత



గురుకుల భవనాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పీతల సుజాత

'ఆరోగ్యవంతమైన సమాజంతోనే అభివృద్ధి సాధ్యం'

ఏలూరురూరల్ : ఆరోగ్యవంతమైన సమాజంతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి, చింతలపూడి ఎమ్మెల్యే పీతల సుజాత అన్నారు. ఏలూరులోని శనివారపుపేట లోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం చింతలపూడి నియోజకవర్గంలోని 22 మందికి 24 లక్షల 35 వేల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబంలో ఎవరైనా అనారోగ్యం పాలైతే ఆ కుటుంబం ఎంతో ఆవేదనకు గురవుతుందని, వారిని వైద్యానికి అవసరమైన సొమ్ములను సీఎం చంద్రబాబు అందజేసి ఆదుకుంటున్నారని అన్నారు.

రూ. వెయ్యి కోట్లతో చింతలపూడి అభివృద్ధి

రూ. వెయ్యి కోట్లతో చింతలపూడి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని మాజీ మంత్రి పీతల సుజాత తెలిపారు. నియోజకవర్గంలో అన్ని మారుమూల గ్రామాలకు సీసీ రోడ్లు, తాగునీరు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణం, ఇతర సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూశామన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేం దుకు కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. అర్హత గల ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు. పేదల సొంత ఇంటి కలను నిజం చేసేందుకు అర్బన్ హౌసింగ్ పథకంలో భాగంగా నియోజకవర్గంలో సుమారు మూడు వేల మందికి గృహాలు మంజూరు చేశామని తెలిపారు. అప్‌ల్యాండ్ ఏరియా అయిన చింతలపూడిలో భూగర్భ జలాలు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, రైతులు బాధ్యతగా పంట కుంటలు తవ్వుకోవాలని అన్నారు.

చింతలపూడి : ఏపీ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల భవనాలను ఏడాదిలోగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పీతల సుజాత అన్నారు. బుధవారం సాయంత్రం ఆమె నిర్మాణంలో నిలిచిపోయిన భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10 కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభించిన ఈ భవనాలకు 3.7 కోట్లు మాత్రమే ఖర్చయ్యాయని, భవనాలు నిర్మాణం నిలిచిపోవడంతో విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లామని, ఆయన నిధులు మంజూరు చేశారని, పనులు టెండర్ల దశలో ఉన్నాయని ఆమె తెలిపారు. ఐదెకరాల స్థలంలో ఉన్న భవనాలు ఏడాదిలోగా పూర్తిచేసి విద్యార్థులను అందుబాటులోకి తెస్తామని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఐటీఐ కళాశాలను పర్యవేక్షించారు. అక్కడి నుంచి మార్కెట్‌యార్డులో గోడౌన్‌లలో నిర్వహిస్తున్న తరగతులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏడాదిలో కొత్త భవనాల్లోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారు.

ప్రతీ ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించేందుకు చర్యలు

లింగపాలెం : ఉపాధి హామీ పథకంలో ప్రతీ ఒక్కరికి పని కల్పించేందుకు పనులు గుర్తించాలని ఎంపీడీవో కృష్ణకుమారి ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. తన ఛాంబర్‌లో బుధవారం ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం పీడీవో కృష్ణకుమారి, ఏపీవో మోహినీకుమారి మాట్లాడుతూ బాజ్‌కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికీ పని కల్పించి, కూలీలకు పనిదినాలను పెంచాలన్నారు. మండలంలో 365 రోజులు ఉపాధి హామీ పనులు చేయించాలని, ఆ దిశగా ప్రతీ ఫీల్డ్‌అసిస్టెంట్ చేయాల్సిన పనులు గుర్తించాలని అన్నారు. రైతుల పొలాల్లో పనులు గుర్తించాలన్నారు. పొలాల్లో పంట కుంటలు తవ్వే విషయంలో గత రెండేళ్లలో రైతుల్లో మార్పు లేకపోవడంతో, మండలంలోని ఐదు శాఖలను బృందంగా ఏర్పరచి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ దిశగా ప్రతీ ఫీల్డ్ అసిస్టెంట్ విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎవరైనా అవకతవకలకు పాల్పడితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధి పనుల విషయంలో రాజీ పడేది లేదన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



లింగపాలెంలో ఫీల్డ్‌అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో కృష్ణకుమారి

బెల్ట్‌షాపుపై దాడి - ఒకరి అరెస్టు

చింతలపూడి : చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కామవరపుకోటలో మేడా శివయ్య అనే వ్యక్తి నుంచి ఎనిమిది బ్రాంది నిబ్బులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సత్యనారాయణ తెలిపారు. బెల్ట్‌షాపులు నిర్వహించ వద్దని పదేపదే చెబుతున్నామని, ఇకముందు కఠినంగా వ్యవహరిస్తామని ఆయన అన్నారు. బెల్ట్‌షాపులు ఎక్సైజ్ నిబంధనల ప్రకారం నిర్వహించకూడదని హెచ్చరించారు.



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయాధికారులు

తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకోవాలి

కామవరపుకోట : వాతావరణంలో తేమ అధికంగా ఉండడం వలన రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గిపోవడంతో తెగుళ్ల ఉధృతి ఉక్కువుగా ఉందని వ్యవసాయాధికారి డి.ముత్యాల రావు తెలిపారు. బుధవారం మండలంలో వీరిశెట్టిగూడెం, ఆడమిల్లి గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వరిపొలాలు పరిశీలించారు. తెగుళ్ల ఉధృతి నివారణకుగాను ఎకరాకు 500 మిల్లీలీటర్ల హెక్సాకోనాజోల్ ఐదుశాతం ఈసీ మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు వివరించారు. అదే విధంగా వరిచేలల్లో జింకు లోపం ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందని, దాని నివారణకు కలుపు తీయకముందు 20 కేజీల ముడి జింకును ఎకరా పొలంలో చల్లుకోవాలని తెలిపారు. పైపాటుగా ఒక ఎకరాకు జింకు సల్ఫేట్‌ను ఒక లీటరు నీటికి 2.5 గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలని తెలిపారు. అపరాల పంటలైన మినుము, పెసర, బొబ్బర్లు ఆకులను కొరుకు తినే పురుగు ఆశించినట్లు కనిపిస్తోందని, దీని నివారణకు క్లోరీఫైరీఫాస్ మందు 500 మిల్లీలీటర్ల మందును 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా పంటకు పిచికారి చేయాలని తెలియజేశారు. కాగా ప్రస్తుతం ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా నూరుశాతం రాయితీపై జింకు, జిప్సం, బోరాన్ అందిస్తోందన్నారు. అవసరమైన రైతులు వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవో దేవిలలిత, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

జింక్, జిప్సం ఉచితం...

చింతలపూడి : భూసార పరీక్షలలో లోపం ఉన్న రైతులకు జింక్, జిప్సం ఉచితంగా అందిస్తున్నామని మండల వ్యవసాయాధికారి వి.ప్రదీప్‌కుమార్ తెలిపారు. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా నామవరం, ఊట సముద్రం గ్రామాల్లో రైతుల అవగాహనా సదస్సు నిర్వహించారు. మండలంలో ఇప్పటికే 6 వేల హెక్టార్లలో వరినాట్లు పూర్తయ్యాయని, భూసార పరీక్షలలో గతంలోనే సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందని, భూమిలో లోపం ఉన్న రైతులకు జింకు, జిప్సం ఉచితంగా అందజేస్తున్నామని చెప్పారు.

సకాలంలో రేషన్ అందించాలి

పెదపాడు : ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీలోగా చౌకధరల దుకాణాల ద్వారా నిత్యవసర వస్తువులను అందించాలని, కార్డుదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టాలని మండలంలోని రేషన్ డీలర్లను పెదపాడు తహసీల్దారు జీజేఎస్‌కుమార్ ఆదేశించారు. చౌకడిపోల ద్వారా సరుకులు పంపిణీపై గ్రామ రెవెన్యూ అధికారులు, డీలర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా తహసీల్దారు జీజేఎస్‌కుమార్ మాట్లాడుతూ నిర్ణీత వేళల ప్రకారం 15వ తేదీలోగా సరుకులను పంపిణీ చేసిన అనంతరం 16వ తేదీన కార్యాలయం వద్ద సమావేశం నిర్వహిస్తామన్నారు. ప్రతినెలా 20వ తేదీ నాటికి డీడీ తీసి పంపాలని ఆదేశించారు.

ఉద్యోగి స్వరం



అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలివ్వాలి

బాలిన కృష్ణప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్, పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి

పంచాయతీ కార్యాలయాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒక్కొక్క ఆపరేటర్ 2 నుంచి 3 పంచాయతీల్లో రికార్డుల నిర్వహణ, జనన, మరణ ధ్రువీకరణ, ప్రభుత్వ అనుమతులు, పనులు జమాఖర్చులు, నిధుల వినియోగంపై అన్ని ఆన్‌లైన్ సేవలు చేస్తున్నాం. కనీస వేతన చట్టం ప్రకారమైనా 15 వేలు నెలవారీ జీతం ఇవ్వాల్సి ఉన్నా గంటల లెక్కన ఇవ్వడం వల్ల చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నాం. 2015 నుంచి ఓ ప్రైవేటు సంస్థ నేటికీ నాలుగువందల మంది ఆపరేటర్లకు ఒక్కొక్కరికి రెండునెలల జీతం ఇప్పటివరకు ఇవ్వలేదు. వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతోపాటు కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి, వేతనాన్ని పెంచాలి.

● దెందులూరు

పాఠశాలకు వెళ్లేందుకు దారేదీ..?

● బురదమయమైన రోడ్డుతో విద్యార్థుల పాట్లు



విద్యార్థులు రోజూ పాఠశాలకు వెళ్లేదారి ఇదే..

కొత్తముప్పర్రు (పెదపాడు) : గ్రామాల్లో మౌలిక వసతులు, సౌకర్యాలను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో గ్రామ ప్రజలతో పాటుగా విద్యార్థులు సైతం తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. పెదపాడు మండలం కొత్తముప్పర్రు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లే రహదారిలో పెద్ద పెద్ద గోతులు పడి వాటిని పూడ్చకపోవడంతో అధ్వానంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలతో గోతుల్లో వర్షపునీరు చేరి రోడ్డంతా బురదమయంగా మారిపోయింది. ఇక్కడ కాలు తీసి కాలు వేయలేని పరిస్థితి ఏర్పడటంతో ప్రతి రోజూ పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు బురదలోనే వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రాథమిక స్థాయి పాఠశాల కావడంతో ఇక్కడంతా 10 సంవత్సరాల లోపు విద్యార్థులే ఉంటారు. బురదగా మారిన రోడ్డులో వెళ్లలేక వారు అవస్థలు పడుతున్నారని పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు. వీరే కాదు ఇటుగా నడిచే వృద్ధులు, వికలాగులు సైతం ఇక్కడ రోడ్డు దాటాలంటే సర్కస్ ఫీట్లు చేయాల్సిందే. ఇకనైనా రోడ్డుకు మరమ్మతులు చేయించాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుకుంటున్నారు.



రోడ్డుపై గోతులను దాటేందుకు వృద్ధురాలి అవస్థలు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

- పెదపాడు నీటి సంఘ అధ్యక్షుడు బొప్పిడి కాశీబాబు

పెదపాడు : అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పెదపాడు నీటి సంఘం అధ్యక్షుడు బొప్పిడి కాశీబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొత్తగా మంజూరు చేసిన వృద్ధాప్య, వికలాంగ, వితంతు పెన్షన్లను టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా అనిల్‌తో కలిసి పెదపాడు పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా అనిల్ మాట్లాడుతూ మండలంలో కొత్తగా 226 పెన్షన్లు మంజూరయ్యాయన్నారు. పెదపాడు మండలంలో మొత్తం 6,445 పెన్షన్లను అందిస్తున్నట్టు తెలిపారు. ఇందులో వృద్ధ్యాప్య పెన్షన్లు 2,453, వితంతు పెన్షన్లు 2,370, వికలాంగ పెన్షన్లు 925, గీత కార్మికులు 53, అభయ హస్తం పెన్షన్లు 644 మందికి అందుతున్నాయన్నారు. వివిధ పెన్షన్ల రూపేణా రూ. 73.77 లక్షలను ప్రతినెలా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోందన్నారు. గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వం ఇవ్వలేని విధంగా పెన్షన్లను 5 రెట్లు పెంచి పేదలకు అందిస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అనంతరం పెన్షన్ మంజూరు కాగితాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఖండవల్లి జరహో, గోగుంట సొసైటీ డైరెక్టర్ పొట్లూరి యుగంధర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పెదపాడులో వితంతు పెన్షన్లను అందజేస్తున్న పెదపాడు డీసీ చైర్మన్ బొప్పిడి కాశీబాబు తదితరులు



అంగన్‌వాడీ కేంద్రాల్లో సీమంతాలు నిర్వహిస్తున్న చిత్రం

అంగన్వాడీల్లో సామూహిక సీమంతాలు

దెందులూరు : అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆంగ్లబోధన, ఆటపాటలతో కూడిన విద్య, పాలు, గుడ్డు, మంచి పౌష్టికాహారం, గర్భిణులు, బాలింతలకు వైద్యసలహాలు, కులమత ప్రాంతాలకు అతీతంగా సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరభ్యాసాలు నిర్వహిస్తున్నామని చల్లచింతలపూడి అంగన్వాడీ టీచర్ సీహెచ్ భారతి అన్నారు. బుధవారం చల్లచింతలపూడిలో యాదవుల పేటలో కోడ్‌నెంబరు 128లో సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలను స్త్రీశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా అంగన్‌వాడీకి వచ్చే గర్భిణులకు పసుపు, కుంకుమ, రవిక, గాజులతో సామూహిక సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు.



చిన్నారులకు పెంటావాలెంట్ వ్యాక్సిన్‌ను వేస్తున్న సిబ్బంది

చిన్నారులకు నిర్ణీత సమయంలో వ్యాక్సిన్లు వేయించాలి

దెందులూరు : గ్రామాల్లో అన్ని పంచాయతీల పరిధిలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నిర్ణీత సమయంలో అన్ని టీకాలు వేసేందుకు ఆరోగ్యకార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని చల్లచింతలపూడి ఆరోగ్యకార్యకర్తలు రాధారాణి, దుర్గ అన్నారు. వీటిని తప్పనిసరిగా సమయానికి వేయించుకోవాలని వారు సూచించారు. బుధవారం చల్లచింతలపూడిలోని పీహెచ్‌సీ సబ్‌సెంటర్‌లో నెలలోని ఆఖరి బుధవారం చిన్నారులకు పెంటావాలెంట్, క్షయవ్యాధి రాకుండా బీసీజీ, పలు ఇంజెక్షన్లు, టాబ్‌లెట్లను చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు అందజేశారు.

నూరు శాతం సబ్సిడీపై జింకు

పెదపాడు : వ్యవసాయ క్షేత్రాల్లో ధాతు లోపాలను గుర్తించేందుకు ఇటీవల నిర్వహించిన మట్టి నమూనా పరీక్షల్లో జింకు లోపం ఉన్నట్టు తేలిన పొలాలకు నూరు శాతం సబ్సిడీపై జింకును అందజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని పెదపాడు మండల వ్యవసాయాధికారి గద్దే రమేష్ తెలిపారు. ముడి జింకును పెదపాడు మండల వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద అందజేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. చంద్రన్న రైతు క్షేత్రం అవగాహన కార్యక్రమం ఏవో గద్దే రమేష్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు ముడి జింకును అందజేశారు. ఏవో రమేష్ మాట్లాడుతూ జింకు లోపం గల పొలానికి ఎకరాకు 10 కేజీల చొప్పున పొలానికి దమ్ము చేసే సమయంలో వేసుకోవాలన్నారు. మట్టి నమూనాల సందర్భంగా జింకు లోపం గల పొలాలకు నిర్ధారిత సర్టిఫికెట్లను అందజేశామని, వాటిని తీసుకొచ్చి రాయితీ జింకును పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుత్తా అనిల్, వాటర్ డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ బొప్పిడి కాశీబాబు, రైతులు కిలారి సాంబశివరావు, మోహనరావు, సిబ్బంది పాల్గొన్నారు.



రైతులకు జింకు ప్యాకెట్లను అందజేస్తున్న మండల వ్యవసాయాధికారి గద్దే రమేష్



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సంఘం నేతలు

ఛలో పార్లమెంట్‌ను విజయవంతం చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు

పెదవేగి : ఈనెల 9వ తేదీన తలపెట్టిన ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం విజ్ఞప్తి చేసింది. దీనికి సంబంధించిన గోడపత్రికను పెదవేగి మండలం విజయరాయిలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఆహార భద్రతా చట్టాన్ని సక్రమంగా అమలుచేయడంలేదన్నారు. ఉపాధిహామీ పథకంలోకూడా లొసుగులు ఉన్నాయని, వాటిని సరిదిద్ది, కూలీలకు అనువైన రీతిలో పథకాన్ని అమలు చేయాలని ఆయన తెలిపారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ సంక్షేమ పథకాల అమలును నిర్వీర్యం చేశాయని ఆరోపించారు. ఆహార భద్రతాచట్టం ప్రకారం ప్రతి కుటుంబానికి 35కిలోల బియ్యం, 14రకాల నిత్యావసర వస్తువులను అందించాల్సి ఉందని, కానీ ఎక్కడా ఇవి అమలు చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యలపై పోరాడేందుకు సంబంధించి ఈనెల 9వ తేదీన ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు



దీక్షలో పాల్గొన్న నాయకులు

పెదవేగి : ఎస్సీ వర్గీకరణ కోరుతూ పెదవేగి తహసీల్దారు కార్యాలయం వద్ద ఎంఆర్‌పీఎస్ చేస్తున్న నిరవదిక దీక్ష బుధవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు దొండపాటి బాలస్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందన్నారు. వర్గీకరణ సాధనకు మాదిగ విద్యార్థి ఫెడరేషన్, ఉద్యోగ విభాగంతో కలిసి ఐక్యంగా ఉద్యమిస్తామని, అక్టోబరు 14న జరిగే కురుక్షేత్ర మహాసభను ఐకమత్యంతో కలిసికట్టుగా విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధనే మాదిగలందరి ధ్యేయం కావాలని, దీనికోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని కోరారు.

రాట్నాలమ్మ ఆలయానికి విరాళం

పెదవేగి : పెదవేగి మండలం రాట్నాలకుంట శ్రీరాట్నాలమ్మవారి ఆలయ పునర్నిర్మాణంలో భక్తులు తమవంతు భాగస్వామ్యాన్ని అందిస్తున్నారు. ఎక్కడెక్కడో ఉన్న భక్తులు సైతం తమవంతు సహకారాన్ని అందిస్తున్నారు. మృతిచెందిన వారి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ వారి వారసులు విరాళాలు అందించి, అమ్మవారిపై భక్తిని, కుటుంబ పెద్దలపై ఉన్న గౌరవాన్ని చాటుకుంటున్నారు. రాట్నాలకుంటకు చెందిన రాయల రామారావు, పంచాక్షరి జ్ఞాపకార్థం..వారి కుమారుడు వరప్రసాదరావు, కోడలు లక్ష్మీకుమారి అమ్మవారి ఆలయానికి రూ. 36వేలు విరాళం అందించారు. అలాగే వారి ఇద్దరు మనుమరాళ్ళు యార్లగడ్డ శ్రీలత, ఆమె భర్త అశుతోష్ ప్రసాద్(రాజమండ్రి) రూ.36వేలు, మేకా శ్రీలీల, శ్రీరామసురేష్(నర్సాపురం) మరో రూ.36వేలు విరాళం అందించారు. ఆ కుటుంబం మొత్తంగా రూ. 1.08 లక్షలను విరాళంగా అందించి, భక్తిని చాటుకున్నారు. దాతలను ఆలయ కమిటీ ఛైర్మన్ విజయవెంకట భాస్కరరావు, ఈవో అరుణ్‌కుమార్ అభినందించారు.

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

దెందులూరు : 9912392539
పెదపాడు : 9491555163
పెదవేగి : 9440614633

దారి కనుక్కోండి




ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?


సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



ప్రతి వంద మందిలో..


ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..



మేని ఛాయ (స్కిన్ కలర్)

తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70



కంప్యూటర్

సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93



జాతీయత

ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1



విద్య


కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99



హెచ్ఐవీ

(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)

సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99



ఆహారం

స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా తినేంత ఆహారం ఉన్నోళ్లు - 30
తినడానికి కొరత ఉండేవాళ్లు, కొన్ని సమయాల్లో అసలు ఆహారం దొరకనివాళ్లు - 50
పోషకాహారం లోపంతో ఉన్న వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించే వారు - 1




స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)



అక్షరాస్యత


అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14



విద్యుత్

విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24

లైంగికత



మహిళలు - 52
పురుషులు - 48

నవ్వుల్ నవ్వుల్



వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!
మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!
వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?
మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!
వీరేందర్ : !!!!!!!!!!

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ▸ ....
2. లఆస్యం ▸ ....
3. మాదంప్ర ▸ ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000



జవాబులు

చెప్పగలరా? : సూచన
జంతర్‌మంతర్ : 1. భూభాగం
2. ఆలస్యం 3. ప్రమాదం

పదాలు కనుక్కోండి






రంగులు వేయండి



బొమ్మ గీయండి



కొత్త గో దారి

(1వ పేజీ తరువాయి)

గడ్కరీని కలిసి వినతిపత్రం అందించారు. దీంతో పాటు ముఖ్యమంత్రి సిఫార్సు చేస్తూ ఇచ్చిన లేఖను కూడా మంత్రికి అందించారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి ఎన్‌హెచ్‌ సీనియర్‌ అధికారి శర్మను పిలిచి సర్వే చేయించాలని ఆదేశించారు. దీంతో వారధిపై ఇప్పటి వరకు అలుముకున్న నీలినీడలను తొలగిస్తూ కొత్త ఊపిరిని చ్చినట్లైయింది.

మూడేళ్ళల్లో మూడో ప్రతిపాదన

దశాబ్దాలుగా వశిష్ట వారధి కలగా మిగిలిపోయింది. ప్రతి ఎన్నికల్లోనూ హామీ తప్ప అమలుకు మాత్రం నోచుకోవడం లేదు. గత మూడేళ్ళల్లో తీరంలో డ్రెడ్జింగ్‌, రైల్వేలైన్‌ల కోసం ప్రతిపాదనలు చేసినా అవి కార్యరూపంలోకి రాలేదు. తాజాగా మరో ప్రతిపాదన ముందుకు వచ్చింది. ప్రస్తుతం తీర ప్రాంతం వెంబడి 216 జాతీయ రహదారి పనులు చురుగ్గా సాగుతున్నాయి. కత్తిపూడి నుంచి ఒంగోలు వరకు చేపట్టే ఈ రహదారి ఉభయగోదావరి జిల్లాల మీదుగా వెళ్ళ తుంది. రాజోలు నుంచి చించినాడ మీదుగా జిల్లాలోకి ప్రవేశించే ఈ రహదారి లోసరి వరకు వెళ్ళనుంది. ఈ మార్గంలో ఇప్పటికే సగం పనులు పూర్తయ్యాయి. అయితే ప్రభుత్వం తాజాగా ఈ రూట్‌ను మార్చాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేసింది. రాజోలు నుంచి సఖినేటిపల్లి రేవు వరకు ఉన్న స్టేట్‌ హైవేను జాతీయ రహదారిగా మార్చాలని కోరింది. దానిలో భాగంగా నరసాపురం- సఖినేటిపల్లి రేవుల మధ్య వంతెన నిర్మాణం కూడా చేపట్టాలని ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రాజోలు మండలం శివకోడు నుంచి రూట్‌ మార్చి వంతెన నిర్మించడం వల్ల ఈ రెండు ప్రాంతాలు పర్యాటకంగా అభివృద్ధి చెందడంతో పాటు మత్స్య సంపద ఎగుమతులకు కూడా సులభమార్గం ఏర్పడుతుందని పేర్కొంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రతిపాదించిన కొత్త రూట్‌ సాధ్యమేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



ప్రమాదానికి గురైన బస్సు వద్ద పోలీసులు

డివైడర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

తాడేపల్లిగూడెం రూరల్‌ : పట్టణంలోని తణుకు రోడ్డులో బుధవారం రాత్రి 10 గంటల సమయంలో ఆర్టీసీ బస్సు డివైడర్‌ను ఢీకొంది. అమలాపురానికి చెందిన ఆర్టీసీ బస్సు విజయవాడ నుంచి అమలాపురం వెళ్తూ ఈ ప్రమాదానికి గురైంది. బస్సు ముందుభాగం ధ్వంసమైంది. ప్రయాణికులు ఎవరు గాయపడలేదు. ట్రాఫిక్‌ మాత్రం భారీగా నిలిచిపోయింది. సీఐ మూర్తి, ఎస్‌ఐలు సూర్యభగవాన్‌, సుబ్రహ్మణ్యంలు సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

జన సైనికులు

(1వ పేజీ తరువాయి)

నియమించబోతున్నారు. పార్టీ నాయకుడు సొంత జిల్లా కావడంతో దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు. వీలు చిక్కినప్పుడల్లా కొందరు బృందాలుగా ఏర్పడి జనసేన పేరిట ఇప్పటికే కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. ఇదే తరుణంలో జిల్లాలోని తాజా పరిణామాలపై పవన్‌కళ్యాణ్‌ తన మనసులోని మాట బయటపెట్టడాన్ని కార్యకర్తలు ప్రస్తావిస్తున్నారు. తుందుర్రు ఆక్వా మెగా ఫుడ్‌ పార్కు విషయంలోనూ, గరగపర్రులో జరిగిన సంఘటనలను ఆయన ప్రస్తావించి.. అన్ని సమస్యలపై తాను అవగాహన కలిగి ఉన్నాననే సంకేతం ఇచ్చినట్లయ్యిందని పార్టీ వర్గాలు కాస్తంత ఊరటతో ఉన్నాయి. కేవలం కొన్ని పార్టీలకే ఏదీ పరిమితం కాకుండా ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాక మునుపే జనసేన కూడా ఆయా అంశాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేస్తుందన్న భావన ప్రజల్లోకి వెళ్ళిందని చెబుతున్నారు. పవన్‌కళ్యాణ్‌ అంతర్గతంగా పార్టీ వ్యవహారాలపై ఇప్పటికే దృష్టి పెట్టారు. నియోజకవర్గ స్థాయిలో ఎవరెవరు ఏ స్థాయిలో ప్రతిస్పందిస్తున్నారు, వారి పుట్టుపూర్వోత్తరాలపై కూడా నివేదికలు రాబడుతున్నారు. స్వయంగా ఆయనే వీటిని పరిశీలిస్తున్నారు. పైపైకి జనసేన ఇంకా జనంలోకి పాతుకుపోలేదనుకునేవారికి ఇదొక ఉదాహరణ మాత్రమేనని జనసేన నేత సాగర్‌ చెప్పారు. ఇంకోవైపు జనసేనకు ఇక క్షేత్ర స్థాయిలో సైన్యం అవసరం. దీనిని కూర్చు చేయాల్సిన బాధ్యతను ఇప్పటిదాకా ఎవరూ భుజానకెత్తుకోలేదు. రాజకీయ పార్టీ అంటే దీని అసలు స్వరూపం వేరే ఉంటుంది. పార్టీకి ప్రణాళిక ఉంటుంది. ఇవన్నీ కూడా సెప్టెంబర్‌ నాటికల్లా తేలతాయని మరికొందరు చెబుతున్నారు. వాస్తవానికి ఇప్పటిదాకా ఉన్న సామాజిక పరిస్థితుల నేపథ్యంలోనే తనకు కులం, మతం తెలియదని పవన్‌ పేర్కొనడం ద్వారా ఏ సామాజిక వర్గం ముద్ర తనపై పడకుండా ముందు జాగ్రత్త పడ్డారనే వాదనతో జనసేన కార్యకర్తలు ఏకీభవిస్తున్నారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో పవన్‌ భేటీకావడం, వచ్చే ఎన్నికల నాటికి పార్టీ కార్యశీలత ఎలా ఉండబోతుందనే దానిపైనే ఇప్పుడు పార్టీలో అంతర్గత చర్చ ప్రారంభమైంది. ఇప్పటికే కాపు రిజర్వేషన్లకు సంబంధించి వివాదం కొనసాగుతుండగానే పవన్‌ కీలక రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన సముచితంగానే ఉంటుందని మొదటి నుంచి ఈ పార్టీపై మొగ్గు చూపుతున్న సీనియర్లు చెబుతున్నారు. జిల్లాలో కేడర్‌ ఉంది. నడిపించగల సత్తా ఉన్న నేతలు ఉన్నారు. వీరందరినీ ఒక గాటన పెట్టి పవన్‌ ఎలా నడిపించబోతున్నారనే సస్పెన్స్‌ ఇప్పటికీ జనసేనలో ఉంది.

వృద్ధాశ్రమం మూసివేత ఉత్తర్వులపై
మధ్యంతర స్టే

హైదరాబాద్‌, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లులో 'విశ్వమానవ వేదిక' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమాన్ని మూసివేయాలంటూ ప్రభుత్వ అధికారులు ఇచ్చిన ఆదేశాలపై హైకోర్టు మధ్యంతర స్టే ఆదేశాలు జారీచేసింది. వృద్ధాశ్రమాన్ని మూసివేయాలని ఇచ్చిన ఉత్తర్వులను సవాల్‌ చేస్తూ ఆసంస్థ అధ్యక్షుడు మల్లుల సురేష్‌ హైకోర్టును ఆశ్రయించారు. దీనిని విచారించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్‌ చల్లా కోదండరాం ఈ మేరకు ఆదేశాలు జారీచేశారు. ఈ వ్యాజ్యంలో పిటిషనర్‌ తరపు న్యాయవాది వాదిస్తూ... విశ్వమానవ వేదిక అధ్యక్షునిగా ఉన్న సురేష్‌ పశ్చిమ గోదావరి జిల్లాలో నిర్మిస్తున్న ఆక్వాఫుడ్‌ ఫ్యాక్టరీకి వ్యతిరేక ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటున్నారని కోర్టుకు దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయనపై పలు అక్రమ కేసులు బనాయించారన్నారు. ఇక్కడ నిర్వహిస్తున్నా వృద్ధాశ్రమంలో 30 మంది నిరాశ్రయులైన వృద్ధులు ఉన్నారని తెలిపారు. వీరితో పాటు సమీపంలోనే నివశిస్తున్న మరో 120 మంది పేదలకు ఆహారం అందిస్తున్నారని వివరించారు. వృద్ధాశ్రమంపై జరిగిన దాడిలో స్థానిక పోలీసుల పాత్రపై ఆశ్రమంలోని పెద్దలు డీజీపీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. స్థానిక నాయకుడు ఒకరు ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుపై సంక్షేమశాఖ అసిస్టెంట్‌ డైరెక్టర్‌ షోకాజ్‌ నోటీసులు ఇచ్చారని, వాటికి పిటిషనర్‌ సంస్థ ఇచ్చిన వివరణను పరిశీలించకుండానే ఆశ్రమానికి ఇచ్చిన లైసెన్సును రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. దీనికి ప్రధాన కారణం ఆక్వాఫుడ్‌ ఫ్యాక్టరీ నిర్మాణానికి వ్యతిరేకంగా చేస్తున్న ఉద్యమాన్ని అణచివేయడానికే ఇలా చేస్తున్నారని తెలిపారు. పిటిషనర్‌ తరపు వాదనలు విన్న న్యాయమూర్తి వృద్ధాశ్రమాన్ని మూసివేయాలంటూ అధికారులు ఇచ్చిన ఉత్తర్వులను నిలుపుదల చేస్తూ మధ్యంతర ఆదేశాలు జారీచేశారు. పూర్తి వివరాలతో కౌంటర్‌ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు.

మండలస్థాయి బ్యాంకర్ల సమావేశాలు

● 11 వరకు సమావేశాలు ● సంక్షేమ రుణాలపై సమీక్ష

ఏలూరు సిటీ: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి జిల్లాలోని వివిధ సంక్షేమ రుణాల అమలుతీరుపై సమీక్షించడానికి మండలస్థాయిలో బ్యాంకర్ల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా లీడ్‌ బ్యాంకు మేనేజర్‌ పి.సూర్యారావు బుధవారం తెలిపారు. బుధవారం ఏలూరులో సమావేశం నిర్వహించారు. ఈ నెల 11 వరకు జిల్లాలో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. సంక్షేమ పథకాల రుణాలు అమలు, కౌలు రుణాల పంపిణీపై సమీక్షిస్తామన్నారు. 2016-17 సంవత్సరానికి సంబంధించి రుణాలు అమలుతీరు, 2017-18 సంవత్సరానికి వివిధ కార్పొరేషన్లకు సంబంధించి సంక్షేమ రుణప్రణాళికపై చర్చిస్తామన్నారు. సమావేశాలకు తహసీల్దార్లు, ఎంపీడీవోలతోపాటు ఆయా మండలాల్లోని అన్ని బ్యాంకుల అధికారులు, మండలంలోని ప్రధాన శాఖల అధికారులు హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

సమావేశాల వివరాలు

3న భీమడోలు, ద్వారకాతిరుమల, దెందులూరు, జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, వేలేరుపాడు, కుకునూరు, 4న చింతలపూడి, టి.నరసాపురం, లింగపాలెం, కామవరపుకోట, 5న నిడదవోలు, చాగల్లు, కొవ్వూరు, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, నల్లజర్ల, 7న గణపవరం, నిడమర్రు, పెంటపాడు, 8న భీమవరం, పాలకోడేరు, వీరవాసరం, ఆకివీడు, కాళ్ళ, ఉండి మండలాలు, 9న గోపాలపురం, తాళ్ళపూడి, దేవరపల్లి, కొయ్యలగూడెం, పోలవరం, 10న పెనుమంట్ర, అత్తిలి, పెనుగొండ, ఇరగవరం, తణుకు, పెరవలి, ఉండ్రాజవరం, 11న నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి, పాలకొల్లు, ఆచంట, పోడూరు మండలాల్లో సమావేశం నిర్వహిస్తారు.

రైతులకు యాంత్రీకరణ భారం

పంపిణీలో నూతన విధానం

వెనుకాడుతున్న రైతాంగం

ఏలూరు సిటీ: వ్యవసాయరంగంలో ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంలో రూపొందించిన యంత్రాలను ప్రవేశపెట్టారు. యంత్రపరికరాలను రైతులకు సబ్సిడీపై అందించడంలో ఈ ఏడాది కొన్ని మార్పులు తీసుకువచ్చారు. స్మామ్‌ పథకానికి సంబంధించి యంత్రపరికరాలను డీబీటీ విధానంలో రైతులకు అందజేయాలని నిర్ణయించారు. ఈ విధానంలో సబ్సిడీ మాత్రమే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు చేరుతుంది. మిగిలిన సొమ్ము రైతులు సొంతగానే భరించాలి. ఇతర పథకాల్లో మాత్రం రైతులకు సబ్సిడీపై పరికరాలు అందిస్తారు. ఇప్పటికే నగదు కష్టాలు, దీంతోపాటు వ్యవసాయానికే పెట్టుబడులు పెట్టలేని పరిస్థితుల్లో యాంత్రీకరణ పరికరాలకు కూడా పెట్టుబడులు పెట్టాలంటే భారమేనని రైతులు పేర్కొంటున్నారు.

స్మామ్‌ పథకంలో యాంత్రీకరణ రాయితీలు

కూలీల కొరతను అధిగమించటానికి వ్యవసాయ యాంత్రీకరణపై రైతులు దృష్టి సారించారు. యాంత్రీకరణ పరికరాలు కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా రాయితీలు ఇస్తూ వచ్చింది. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం సబ్‌మిషన్‌ ఆన్‌ అగ్రికల్చరల్‌ మెకనైజేషన్‌ (ఎస్‌ఎంఏఎం) పథకంలో జిల్లాకు రూ.23.45 కోట్లు యంత్రపరికరాల కొనుగోలు సబ్సిడీకి కేటాయించారు. రైతులకు డైరెక్ట్‌ బెనిఫిట్స్‌ ట్రాన్స్‌ఫర్‌ (డీబీటీ) పేరుతో ముందుగానే పరికరానికి సంబంధించిన మొత్తాన్ని రైతులు చెల్లించాలంటూ నిబంధన ప్రవేశపెట్టారు. రైతు పరికరం కొనుగోలు చేసిన తర్వాత బిల్లు, పరికరం వివరాల ఫొటో వ్యాపారి లాగిన్‌ నుంచి వ్యవసాయ శాఖకు పంపుతారు. తర్వాత రైతు ఖాతానుంచి యంత్రానికి సంబంధించిన మొత్తం వ్యాపారి ఖాతాకు బదలాయింపు జరుగుతుంది. సరైన అవగాహన లేక రైతులు యంత్రపరికరాలను కొనుగోలు చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు. చిన్న సన్నకారు రైతులు ఒకేసారి పెద్దమొత్తంలో పరికరాలు కొనుగోలు చేయలేని పరిస్థితి ఉంది.

ఉదాహరణకు ఒక రోటోవేటర్‌ ఖరీదు రూ.లక్ష ఉంటే గతంలో 50 శాతం రైతు సొమ్ము చెల్లిస్తే 50 శాతం రైతు రాయితీపై రైతుఖాతా నుంచి వ్యాపారి ఖాతాకు బదలాయింపు జరిగేది. ఇప్పుడేమో ఆ పరికరం ధర మొత్తాన్ని రైతులు చెల్లించాలంటూ ప్రభుత్వం నిబంధన విధించింది. జిల్లాలో 2017-18 సంవత్సరానికి ఈ పథకంలో 6,625 పరికరాలు మంజూరు కాగా 30 మినీట్రాక్టర్లు, 1100 ట్రాక్టర్‌ డ్రాన్‌ పరికరాలు, 3 వేలు పవర్‌స్ప్రేయర్లు, 840 రోటోవేటర్లు, 1500 పవర్‌ టిల్లర్లు ఉన్నాయి. జిల్లాకు రూ.23,45,80,000 మంజూరైంది. లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి మండలాల ద్వారా రైతులకు ఈ పరికరాలు మంజూరు చేస్తారు.

రైతు రథం పథకం

రైతు రథం పేరిట జిల్లాకు 520 పెద్దట్రాక్టర్లు మంజూరయ్యాయి. ఈ పరికరాలపై సబ్సిడీ మంజూరు విషయంలో స్పష్టత లేదు. రైతులకు ఎంతమొత్తంలో రాయితీ అందుతుందో తెలియని పరిస్థితి ఉంది. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం ట్రాక్టర్ల కొనుగోలుకు సంబంధించి రెండుచక్రాల ట్రాక్టర్లు లక్షా 50 వేలు, నాలుగు చక్రాల ట్రాక్టర్లు రెండు లక్షల రూపాయల వరకు సబ్సిడీ అందిస్తారని తెలుస్తోంది.

ఎన్‌డీపీ పథకం :

ఇది పూర్తిగా రాష్ట్రప్రభుత్వ పథకం. 815 యూనిట్లకు సంబంధించి పరికరాలు రాయితీపై అందించడానికి రూ.12.15 కోట్లు ట్రెజరీ బడ్జెట్‌ కేటాయించారు. గతంలో ఉన్న పద్ధతుల ప్రకారమే ఈ పరికరాలను అందిస్తారు. ఈ పథకంలో 200 ట్రాక్టర్‌డ్రాన్‌ పరికరాలు, 30 వరికోత యంత్రాలు, 3 ఇంటర్‌ కల్టివేషన్‌ సామగ్రి, 33 పోస్ట్‌హార్వెస్టింగ్‌ సామగ్రి, పది మినీ ట్రాక్టర్లు మంజూరు చేస్తారు. దీనికి సంబంధించి కూడా లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంది. ఈ పరికరాల కొనుగోలుకు సబ్సిడీ బ్యాంకులకు నేరుగా చేరుతుంది.

సబ్సిడీపై స్పష్టత లేదు

వ్యవసాయాంత్రీకరణలో భాగంగా యంత్రపరికరాలకు సంబంధించి ఇప్పటికీ సబ్సిడీపై స్పష్టత కనిపించడం లేదు. పరికరాల ధర కూడా పూర్తిస్థాయిలో నిర్ణయం కాలేదని తెలుస్తోంది. జీఎస్టీ అమలులోకి రావడంతో పరికరాల ధరలు కూడా పెరిగాయని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు ఈ పరికరాలను సబ్సిడీపై అందించడంలో జాప్యం జరుగుతోందని విమర్శలు సర్వత్రా వినవస్తున్నాయి. ఇప్పటివరకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలపై ఐదుశాతం పన్ను ఉన్న జీఎస్టీ ప్రభావంతో ఆ పన్ను 12 శాతానికి చేరింది.

దీంతో పరికరాల కొనుగోలు విషయంలో జాప్యం జరుగుతోందని చెబుతున్నారు. ఇక నూతనంగా ప్రవేశపెట్టిన సబ్సిడీ విధానం కూడా రైతులకు అనుకూలంగా లేదని పలువురు రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సార్వాసాగు ప్రారంభమై నెలకావస్తుండడంతో పరికరాలను త్వరితగతిన అందజేయాలని రైతులు కోరుతున్నారు. అదేవిధంగా రైతులకు రాయితీ కల్పించే విషయంపై పాత విధానాన్ని అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయండి

- శిక్షణ ముగింపులో ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్

తేతలి (తణుకు రూరల్) : ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఎక్సైజ్ శాఖా మంత్రి కెఎస్ జవహర్ అన్నారు. తణుకు మండలం తేతలిలో నిర్వహిస్తున్న ఉభయ గోదావరి, కృష్ణా జిల్లా టీడీపీ నాయకత్వ శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత్తంగా ప్రచారం చేయాలన్నారు. వార్డు స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్నారు. అర్థంలేని ప్రతిపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.అనంతరం శిక్షణా కేంద్రం డైరెక్టర్ మద్దిపాటి వెంకట్రాజు మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూడాలన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు నాయకత్వ లక్షణాలను పెంపొందించే లక్ష్యంతోనే శిక్షణా శిబిరం ఏర్పాటు చేశామన్నారు.

ఏడో బ్యాచ్‌లో ఉత్తమ ప్రతిభ కనభరిచిన నాయకులకు మంత్రి జవహర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శిక్షకులు గమనం, శివశ్రీ, ప్రసంగీ తదితరులు పాల్గొన్నారు.



ఇరగవరం మండలంలో సీసీరోడ్డును ప్రారంభిస్తున్న మంత్రులు

జగన్ వస్తున్నాడు..జాగ్రత్త!

జగన్ వస్తున్నాడని ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులతో జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కెఎస్.జవహర్ అన్నారు. బుధవారం ఇరగవరం మండలంలో ఆయనతోపాటు మంత్రులు కొల్లు రవీంద్ర, పితాని సత్యనారాయణ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ జగన్ వస్తున్నాడు.. జాగ్రత్తగా ఉండాలన్నారు. దోచుకోవడానికి వస్తున్నాడని, ప్రమోటర్‌గా ప్రశాంత్ కిషోర్‌ను ఏర్పాటు చేసుకున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ ఇతరులను ఆదర్శంగా తీసుకుంటారు... జగన్ మాత్రం డబ్బులు ఇచ్చి ఇతరులను తెచ్చుకుంటున్నారన్నారు. మేధావుల మౌనం మంచిది కాదని సీఎం చంద్రబాబుకి, జగన్ దుర్మార్గపు నీతికి ఉన్న తేడాను ప్రజలకు తెలియజేయాలన్నారు. మంత్రి రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయాక అస్తవ్యస్థంగా ఉన్నపుడు 16 వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉంటే అభివృద్ధి వైపు చంద్రబాబు నడిపిస్తున్నారన్నారు. రాజధాని నిర్మాణం కోసం 33 వేల ఎకరాల భూములను రైతులు స్వచ్ఛందంగా ఇస్తే జగన్ అడ్డుపడుతున్నారన్నారు. జిల్లాలో మెగా ఆక్వా ఫుడ్ పార్కు నిర్మాణంపై కూడా జగన్ అడ్డు పడుతున్నారన్నారు. కిడ్నీ సమస్య కోసం పవన్ కళ్యాణ్ సీఎంతో కలిస్తే దానిని కూడా రాజకీయం చేస్తున్నారన్నారు. సీఎం, పవన్ కలిస్తే జగన్‌కు చెమటలు పడుతున్నాయన్నారు. ఎన్ని పాదయాత్రలు చేసినా జగన్ దోచుకున్న లక్ష కోట్లను ప్రజలు మరచిపోరని వారు అన్నారు.

ఆక్రమణకు గురైన దేవస్థాన భూమి స్వాధీనం



బోర్డును ఏర్పాటు చేస్తున్న దృశ్యం

ఆకివీడు:ఆక్రమణలో ఉన్న దేవస్థాన భూములు ఒక్కొక్కటిగా స్వాధీనం చేసుకుంటున్నామని దేవదాయశాఖ కమిషనర్ సీహెచ్ దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం ఆకివీడు వచ్చిన ఆయన మాట్లాడుతూ మీ ఇంటికి-మీ భూమి ద్వారా రైతుల భూములు మినహా దేవస్థాన భూములు వేలల్లో ఆక్రమణలో ఉన్నాయని, వాటిలో ఆకివీడు దేవస్థానాలకు చెందిన భూములు కూడా ఉన్నాయని తెలిపారు. ఆకివీడు మాదివాడ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన సర్వే నెంబర్-290/3లో రెవెన్యూ పరిధిలోని 2.71ఎకరాలు భూమిని స్థానికంగా ఓ వ్యక్తి గతంలో ఆక్వా చెరువుగా మార్చి సాగు చేసుకుంటున్నట్లు అధికారులు గుర్తించి గుంటూరు జిల్లా కాకానిలో ఎండోమెంట్ ట్రిబ్యునల్ కోర్టులో కేసు వేశారన్నారు. ఆ భూమి దేవస్థానానికి చెందినదని వెంటనే దేవదాయశాఖ స్వాధీనం చేసుకోవాలని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు.

ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక రెవెన్యూ, పోలీసులు, దేవస్థాన ఈవో చంద్రశేఖర్, చైర్మన్ పోశింశెట్టి నారాయణరావు, సభ్యులు, అధికారుల సమక్షంలో వర్షంలో తడుస్తూ కొలతలు కొలిచి బోర్డు ఏర్పాటుచేసి కమిషనర్ ఆ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి దాకా సాగు చేసుకుని పంటను అనుభవించినందుకు కోర్టు ఆదేశాల మేరకు సదరు వ్యక్తిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

జిల్లాలో ఆక్రమణకు గురైన దేవస్థాన భూములు 2,300 ఎకరాలు

జిల్లాలో దాదాపు 2,300 ఎకరాలదాకా దేవస్థాన భూములు ఆక్రమణకు గురైనట్టు దేవదాయశాఖ కమిషనర్ దుర్గాప్రసాద్ అన్నారు. ఎనిమిది నెలలుగా ఈ ఆక్రమణ భూములకు సంబంధించి ప్రభుత్వం జడ్జిని నియమించడంతో ఒక్కొక్కటిగా స్వాధీనం చేసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఏలూరులోని 1.27 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామని, అదేవిధంగా నర్సాపురం, జంగారెడ్డిగూడెం, ఏలూరు పరిధిలో కొన్ని భూములకు సంబంధించి కొన్ని సమస్యలు కారణంగా స్వాధీనం చేసుకోలేకపోయామన్నారు. జిల్లాలో 220 కేసులు ఫైల్ చేశామని ఉత్తర్వులు వచ్చిన తరువాత వాటిని స్వాధీనం చేసుకుంటామన్నారు.

ఆగస్టు 15 తుదిగడువు

అప్పటిలోగా డీడీలు చెల్లించాల్సిందే
ప్రధానమంత్రి అవాస్‌యోజన-ఎన్టీఆర్ నగర్‌లో కాలపరిమితి ఇది
కొత్తదరఖాస్తులకు ఆహ్వానం

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

పట్టణాల్లో నిర్మిస్తున్న ప్రధానమంత్రి అవాస్ యోజన - ఎన్టీఆర్ నగర్‌లో ఎంపికైన లబ్ధిదారులు డీడీలు చెల్లించేందుకు గడువు ముంచుకొస్తోంది. ఆగస్టు 15లోగా నిర్ణీత రుసుమును చెల్లించాలని ప్రభుత్వం గడువు విధించింది. తదుపరి నిర్ణయం తీసుకుంటే తప్ప గడువులోగా డీడీలు చెల్లించిన వారికే ఎన్టీఆర్ నగర్‌లో చోటు లభిస్తుంది. జిల్లాలో భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం పట్టణాల్లో ప్రధానమంత్రి అవాస్‌యోజన - ఎన్టీఆర్ నగర్‌లను నిర్మిస్తున్నారు. అర్బన్‌హౌసింగ్‌లో భాగంగా మూడు పట్టణాల్లో 22,035 ఇళ్ళకు లేఅవుట్‌ను సిద్ధం చేశారు. లబ్ధిదారులను గుర్తించారు. వారంతా ఆగస్టు 15లోగా నిర్ణీత రుసుమును తామవంతుగా డీడీ రూపంలో చెల్లించాల్సి ఉంది. జి+3లో నిర్మాణాలు చేపడుతున్నారు. భీమవరం పట్టణంలో 9,500, పాలకొల్లులో 7,159, తాడేపల్లిగూడెంలో 5,376 ఇళ్ళను నిర్మించనున్నారు.

మూడు కేటగిరిల్లో నిర్మాణాలు చేపడతారు. 'ఎ' కేటగిరిలో 300, 'బి' కేటగిరిలో 365, 'సి' కేటగిరిలో 430 చదరపు అడుగుల వంతున అర్బన్‌హౌసింగ్‌లో నిర్మించాలని ప్రణాళిక చేశారు. 'ఎ' కేటగిరిలో కేవలం రూ.500ల డీడీ చెల్లిస్తే సరిపోతుంది. అదే బి.కేటగిరికి వచ్చేసరికి లబ్దిదారుడి వంతుగా రూ.50వేలు చెల్లించాలి. అది నాలుగు విడుతల్లో ఏడాదిలోగా చెల్లించేందుకు అవకాశం కల్పించారు. ఒక్కో విడతలో రూ.12,500లు డీడీ రూపంలో మునిసిపల్ కమిషనర్లకు అందజేయాలి. ఇక సి.కేటగిరికి వచ్చేసరికి లబ్ధిదారుల వంతు రూ.లక్ష చెల్లించాలి. నాలుగు విడతల్లో ఆ మొత్తాన్ని డీడీ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. తొలి విడతగా రూ.25వేలు కట్టుకోవాలి.

పట్టణాల వారీగా ఇప్పటి వరకు చెల్లింపులిలా..

పట్టణం	ఎ కేటగిరి	బి కేటగిరి	సికేటగిరి	మొత్తం
భీమవరం	470	851	248	1569
పాలకొల్లు	105	44	157	306
తాడేపల్లిగూడెం	288	95	557	940

కొత్తవారికి అవకాశం..

భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు పట్టణాల్లో కొత్తవారికి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారు. ప్రస్తుతం లబ్ధిదారుల ఎంపిక జరిగినప్పటికి డీడీలు చెల్లించకుండా కొందరు వెనకుతగ్గే అవకాశం ఉందని అధికారుల అంచనాతో ఉన్నారు. ఆలోటును భర్తీ చేసేందుకు కొత్తవారికి అవకాశం ఇవ్వాలని సంకల్పించారు. ఫలితంగా కొత్త దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇప్పటికే ఎంపికైన లబ్ధిదారులు డీడీలు చెల్లించకపోతే కొత్తవారికి ఆ స్థానంలో చోటు కల్పిస్తారు. అయితే ఆగస్టు 15లోగా ఎంపికైన లబ్ధిదారులు డీడీలు చెల్లించుకోవాల్సి ఉంటుంది. అయితే ఆగస్టు 15లోగా 12,13,15 తేదీలు సెలవు దినాలు. కావున ముందుగానే డీడీలు చెల్లించాలి. లేదంటే గడువు పెంచితే తప్ప లబ్ధిదారులకు మరో అవకాశం ఉండదు.

ప్రపంచ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ పోటీలకు హారిక

రూ.1.30 లక్షల చెక్ అందజేసిన ఆంధ్రాసుగర్స్



సర్టిఫికెట్, కప్, మెడల్‌తో క్రీడాకారిణి వెలుదుర్తి హారిక

తణుకు : ప్రపంచ యూనివర్శిటీ బ్యాడ్మింటన్ పోటీలకు వెలుదుర్తి హారిక ఎంపికైంది. ఈ మేరకు బుధవారం వివరాలను వెల్లడించారు. తణుకు పట్టణంలోని పాతూరుకు చెందిన శ్రీనివాస్, చిన కృష్ణవేణి దంపతుల కుమార్తె హారిక చిన్నతనం నుంచి బ్యాడ్మింటన్‌పై ఆసక్తి చూపించేది. ఆ ఆసక్తే నేడు ప్రపంచస్థాయి పోటీలకు ఎంపికయ్యేలా చేసింది.ఆలిండియా ఛాంపియన్ యూనివర్శిటీ పోటీల్లో జూలై 17వ తేదీన అర్హత సాధించింది. ప్రపంచ యూనివర్శిటీ బ్యాడ్మింటన్ చాంపియన్ పోటీలు ఈ నెల 19 నుంచి 30వ తేదీ వరకు తైపేలో జరగనున్నాయి. ఈ పోటీల్లో తలపడేందుకు సిద్ధమవుతోంది. పోటీలకు అర్హత సాధించడం పట్ల మాజీ కేంద్ర మంత్రి బోళ్ళ బుల్లిరామయ్య, ఆంధ్రాసుగర్స్ జెఎండీ పెండ్యాల అచ్యుతరామయ్య అభినందించారు. అంతే కాకుండా పోటీలకు హాజరయ్యేందుకు ఆంధ్రాసుగర్స్ నుంచి రూ.1.30 లక్షల చెక్కును హారిక తల్లిదండ్రులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికవడం గర్వకారణమన్నారు. మాజీ ఎమ్మెల్యే వైటీ రాజా, సిటీకేబుల్ ఎండీ చిట్టూరి కృష్ణకన్నయ్య పోత్సాహంతో చెక్కును అందజేసినట్టు తెలిపారు.



హారిక తల్లిదండ్రులకు చెక్కును అందజేస్తున్న బోళ్ళ బుల్లిరామయ్య, పెండ్యాల అచ్చిబాబు

6న తణుకులో రెడ్డి వధూవరుల పరిచయ వేదిక

పెనుమంత్ర : రెడ్డి జన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల ఆరో తేదీన తణుకులో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న పడాల త్రిమూర్తిరెడ్డి కస్తూరి కల్యాణ మండపంలో రెడ్డి వధూవరుల పరిచయవేదిక నిర్వహిస్తామని అల్లం భాస్కరరెడ్డి, గుడిమెట్ల లక్ష్మణరెడ్డి తెలిపారు. మండలంలోని రెడ్డి వధూవరుల కుటుంబాలు పరిచయ వేదికకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పరిచయవేదికకు వధూవరులు రానవసరం లేదని వారి ఫొటోలు, పూర్తి వివరాలతో తల్లిదండ్రులు రావచ్చన్నారు. ఇతర వివరాలకు సెల్ నెంబరు 94404 86177 సంప్రదించాలన్నారు.

ఉద్యోగి స్వరం



వీఆర్‌ఏలకు పదోన్నతి కల్పించాలి

కొసన శ్రీనివాస్,
మండల వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు

విద్యార్హత కల్గిన వీఆర్‌ఏలకు పదోన్నతి కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి. తక్షణమే వీఆర్‌ఏలను రెగ్యులైజ్ చేసి జీతం రూ.10,500 పెంచాలి. వీఆర్‌ఏలను పార్ట్‌టైమ్ విధులకే ఉపయో గించుకుంటూ పరిమితి సమయం నిర్ణయించాలి. సీనియారిటీ ఉన్న వీఆర్ ఏలకు వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో ఉపయోగించుకుని న్యాయం చేయాలి. ఏళ్ల తరబడి పరిష్కారం కాకుండా ఉన్న వీఆర్‌ఏల సమస్యలను పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

● పోడూరు

వచ్చే నెల నుంచి రేషన్ పంచదార

మంత్రి పితాని సత్యనారాయణ



పెనుమంత్రలో తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతున్న మంత్రి పితాని సత్యనారాయణ

పోడూరు : వచ్చే నెల నుంచి రేషన్ కార్డుదారులందరికీ పంచదార ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. పోడూరు మండలంలోని గ్రామాలలో కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోడూరు ఎంపీపీ గుంటూరి వాణి అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి పితాని మాట్లాడుతూ పంచదారను రేషన్‌లో సబ్సిడీపై ఇవ్వడం వలన రూ.560 కోట్లు ప్రభుత్వంపై భారం పడుతోంద న్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌తో సతమతమవుతున్నా పేదలకు అందించే సంక్షేమ పథకాలు యధావిధిగా అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, వితంతులు, వికలాంగులను ప్రభుత్వం ఆదుకుంటోందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ కుటుంబానికి దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లను మంజూరు చేసి పొగరహిత జిల్లాగా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. ప్రతీ పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని త్వరలో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్కా నాగేశ్వరరావు, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు కొరిపల్లి రామచంద్రరావు, పెనుమదం సొసైటీ అధ్యక్షుడు దొంగ సూర్యప్రసాద్, ప్రపంచ పర్యావరణ అవార్డు గ్రహీత ఎంపీటీ వెంకటరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మేడపాటి నర్సి రెడ్డి, ఊడిగి శ్రీనివాసరావు, దేవరపు దొరబాబు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం చేస్తాయని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. పోడూరు శివారు అంబటివాణిచెర్వు వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో చేపట్టిన నీడ నిచ్చు మొక్కలు పెంపకం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పితాని మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కలు పెంపకం కార్యక్రమాన్ని డ్వాక్రా మహిళలుకు అప్పగించి ఉపాధి కల్పించిం దన్నారు. కిలోమీటరు మేర మొక్కలు సంరక్షించేందుకు ఒక్కో మహిళకు రూ.2లక్షల 20 వేలు వేతనాన్ని ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. ఈ పథకాన్ని డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి సర్పంచ్ కుసుమే మోషేన్ అధ్యక్షత వహించగా ఐకేపీ అధికారిణి ఎ.భాగ్య లక్ష్మి, సూపర్‌వైజర్ విజయకుమారి, ప్లాంటేషన్ మిత్ర పాలా నాగలక్ష్మి, బొడ్డు బాబీ, గ్రామకార్యదర్శి కె.నారాయణమూర్తి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



పోడూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి పితాని సత్యనారాయణ

దాతల సహకారం అభినందనీయం

పెనుమంత్ర : తహసీల్దార్ కార్యాలయాన్ని ఆధునికీకరించటంలో దాతలు అందించిన సహకారం అభినందనీయమని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. పెనుమంత్రలో ఆధునికీకరించిన తహసీల్దార్ కార్యాలయాన్ని మంత్రి పితాని సత్యనారాయణ బుధవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి పితాని మాట్లాడుతూ మండ లంలోని ప్రజలకు రెవెన్యూ శాఖ మరింత సమర్ధవంతంగా సేవలు అందించాలన్నారు. తహసీల్దార్ కార్యాలయాన్ని ఆధనికీకరించటంలో సహకారం అందించిన దాతలను మంత్రి సత్కరించారు. పెనుగొండ ఏఎంసీ చైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ, ఎంపీపీ కె.సరోజిని, టీడీపీ మండల అధ్యక్షుడు తమనంపూడి శ్రీనివాస రెడ్డి, బులి రామిరెడ్డి, తహసీల్దార్ పి.వెంకట్రావు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆచంట పీహెచ్‌సీలో వైద్యం చేస్తున్న దృశ్యం

అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి వైద్యం

ఆచంట: గుర్తు తెలియని వ్యక్తి అతిగా మద్యం సేవించి అపస్మారక స్థితిలో వల్లూరు-పాలకొల్లు రోడ్డుపై పడిఉండగా స్థానికులు, గ్రామ రెవెన్యూ అధికారి దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఆయనకు ప్రథమ చికిత్స చేయించి అక్కడ నుంచి 108 వాహనం ద్వారా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నేడు వైసీపీ సమావేశం

పెనుగొండ : వైసీపీ మండలస్థాయి సమావేశం గురువారం పెనుగొండలో నిర్వహిస్తున్నామని మండల కన్వీనర్ దంపనబోయిన బాబూరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుపతి పెదకాపు తెలిపారు. ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి ఆచంట నియోజకవర్గ సమన్వయ కర్త కవురు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.

సినిమా గైడ్

ఆచంట :	
కళ్యాణ చక్రవర్తి	గౌతమ్‌నందా
వల్లూరు :	
విజయకృష్ణ	గౌతమ్‌నందా
పెనుగొండ :	
వినర్వా	డీజే

ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఎంపీపీకి వినతి

ఆచంట: ఆచంట శివారు స్టువర్టుపురం పాఠశాలలో ఉపాధ్యాయుల కొర తను తక్షణం తీర్చాలని కోరుతూ ఎంపీపీ మేకా పద్మకుమారికి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మల్లు వలస భవాని, సభ్యులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ భవాని మాట్లాడుతూ తమ పాఠశాలలో ఇప్పటి వరకు ఐదుగురు ఉపాధ్యాయులు పనిచేసేవారని, రేషనలైజేషన్ పేరుతో ఇద్దరు ఉపాధ్యాయులను తగ్గించడం, అలాగే బదిలీపై పాఠశాల హెచ్‌ఎం వెళ్లడంతో ప్రస్తుతం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండటంతో విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. ప్రస్తుతం 87 మంది విద్యార్థులు ఉన్నారని, ఇద్దరు ఉపాధ్యాయులతో బోధన చేయడం కష్టమని తక్షణం పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని ఎంపీపీని కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేకా పద్మకుమారి మాట్లాడుతూ విషయాన్ని అధి కారుల దృష్టికి తీసుకుని వెళ్లి ఉపాధ్యాయులును నియమించే ఏర్పాటు చేస్తామన్నారు.



ఎంపీపీ పద్మకుమారికి వినతి పత్రం అందజేస్తున్న విద్యాకమిటీ చైర్మన్ భవాని



పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్యకుమార్

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి

పోడూరు : తెలుగు జాతి ఖ్యాతిని దేశవ్యాప్తం చేసిన మహోన్నతి వ్యక్తి పింగళి వెంకయ్య అని మండల రిసోర్స్ గ్రూప్ సభ్యుడు కొల్లాబత్తుల సూర్యకుమార్ అన్నారు. గుమ్మలూరు మండల ప్రాథమిక పాఠశాల(మెయిన్)లో బుధవారం జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 141వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సూర్యకుమార్ మాట్లాడుతూ దేశ భక్తుడు, నిరాడంబరుడు, బహుభాషా కోవిదుడు పింగళి వెంకయ్యను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశానికి సేవ చేయడమే జీవితానికి పారితోషికం అన్న స్ఫూర్తితో దేశభక్తిని అలవరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐ.రాంబాబు, జీఎల్‌ఎన్ మూర్తి, కె.వేదకుమారి, సీఆర్పీ యమ్.శాంతకుమారి, ఏఎన్‌ఎం జి.శేషారత్నం, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



కుకు వాహనాలు ప్రారంభిస్తున్న సర్పంచ్ ఆశాజ్యోతి

కుకులతో చెత్త చకా.. చకా..

పెనుగొండ : స్వచ్ఛభారత్‌లో భాగంగా పారిశుధ్య నిర్వహణకు జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన కుకు వాహనాలతో పారిశుధ్యం నిర్వహణ సులభతరమవుతుందని పెనుగొండ సర్పంచ్ యాదాల ఆశాజ్యోతి తెలపారు. ఇంధనం లేకుండా కేవలం బ్యాటరీ సాయంతోనే నడిచే కుకు వాహనాలను జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వుల మేరకు రూ.1.60 లక్షలతో ఒక్కో వాహనాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. చిన్న చిన్న వీధులు, సందుల్లోకి కూడా ఈ వాహనాలు సులభంగా తిరుగుతాయని అన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు తిరుపతి పెదకాపు, సూరిశెట్టి అయ్యన్న, కార్యదర్శి జీవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వర్షంలో పాఠశాలకు వెళుతున్న చిన్నారులు

ఆచంటలో భారీ వర్షం

ఆచంట: మండలంలో బుధవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. సుమారు రెండు గంటలపాటు ఏక ధాటిగా కురిసిన వర్షంతో రోడ్లన్నీ నీటితో నిండిపోయాయి. విద్యార్థులు పాఠ శాలకు వెళ్లే సమయంలో వర్షం పడటంతో చిన్నారులు ఇబ్బందులు పడ్డారు. వర్షానికి వరినాట్లు పలు చోట్ల పాడై కుళ్లిపోతున్నాయి.

పెనుగొండ : మండలంలో బుధవారం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం దెబ్బకు పలుచోట్ల చెట్లు నేలకొరిగాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పెనుగొండ-సిద్ధాంతం రోడ్డులో రామన్నపాలెం బస్టాండ్ వద్ద రావి చెట్టు కొమ్మలు విరిగి రోడ్డుపై పడ్డాయి.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

టీకాలు వేయించుకోవాలి

పెనుగొండ : తట్టు, రుబెల్లా వంటి ప్రాణాంతక వ్యాధులను టీకాలు వేయించుకుని తరిమికొట్టాలని రామన్నపాలెంలోని వైఎస్ పాలెం ఎంపీ యూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. విశ్వనాధం పిలుపునిచ్చారు. ఎంఆర్ టీకాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.





ఆర్టీసీ సమాచారం..

హైదరాబాద్ వెళ్ళే సర్వీసులు : రాత్రి 8గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కైకలూరు, 9గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి), గం.9.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.15ని.లకు బీహెచ్ఈఎల్ (గరుడ, ఏపీ), జీడిమెట్ల రాత్రి గం.8.15ని.లకు, ఈసీఐఎల్, రాత్రి 9గంటలకు..

విజయవాడ : ప్రతీ 20నిమిషాలకు బస్ సర్వీస్ కలదు.

విశాఖపట్టణం : ఉదయం గం.6.30ని.లకు, ఉదయం గం.7.30ని.లకు, రాత్రి గం.8.45ని.లకు, గం.9.10ని.లకు, గం.10.10ని.లకు, గం.10.40ని.లకు. సాయంత్రం గం.5.45ని.లకు బత్తిలి(వయా విశాఖపట్టణం).

తిరుపతి : ఇంద్ర ఏసీ సాయంత్రం 6గంటలకు. ఉదయం గం.10.30ని.లకు. ప్రతీ ఆదివారం తెల్లవారుజామున 5గంటలకు తూర్పు గోదావరి జిల్లా 'వెల్ల'కు బస్సు ఉంది. ప్రతీ శనివారం ఉదయం గం.4.30ని.లకు ద్వారకాతిరుమలకు బస్సు ఉంది. డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ సెల్ నెం : 9959225485, ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఎంక్వైరీ 08816239100, రిజర్వేషన్ కౌంటర్ నెంబరు 9666089036.

రహదారుల మరమ్మతులు చేయాలి

భీమవరం అర్బన్: పట్టణంలో ఇటీవల వేసిన కొత్త రోడ్లు మినహా, దాదాపు అన్ని రహదారులు పెద్దపెద్ద గుంటలు పడి ప్రయాణం చేయనంత అధ్వానంగా తయారయ్యాయని, వీటిని తక్షణమే పూడ్చి వినియోగదారులకు రక్షణ కల్పించాలని వినియోగదారుల పరిరక్షణ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెంటే సోమేశ్వరరావు, ఉన్నమట్ల కరుణాకరరావులు మునిసిపల్ అధికారులను కోరారు. రెండో పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి ఫుట్ఓవర్ బ్రిడ్జి వరకు రోడ్డు దుస్థితి మరీ ప్రమాదకరంగా ఉందని, అడుగడుగునా గోతులతో పాదచారులు, వాహనదారులకు ప్రయాణం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. నిత్యం రద్దీగా వుండే ఇటువంటి రహదాలపై అధికారులు దృష్టి సారించాలన్నారు.

సినిమా గైడ్

అన్నపూర్ణ	గౌతమ్‌నంద
పద్మాలయ కాంప్లెక్స్ :	వైశాఖం, శమంతకమణి
నటరాజ్	దువ్వాడ జగన్నాథమ్
కిషోర్ హాల్	ఫిదా, గౌతమ్‌నంద
విజయలక్ష్మి కాంప్లెక్స్ :	నిన్నుకోరి, దండుపాళ్యం-2
గీతా మల్టిప్లెక్స్ :	గౌతమ్‌నంద ఫిదా, శమంతకమణి, వైశాఖం, నిన్నుకోరి, వార్ ఆఫ్ దిప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, డన్‌కిర్క్

భారీ వర్షం..స్తంభించిన జనజీవనం

భీమవరంటౌన్ : పట్టణంలో బుధవారం ఉదయం భారీ వర్షం కురవడంతో జన జీవనానికి అంతరాయం ఏర్పడింది.



బురద మయంగా మార్కెట్ రోడ్డు

ఉదయం ఒక్కసారిగా భారీగా గాలులతో పెద్ద పెద్ద చినుకులతో వర్షం కురవడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. విద్యార్థులు కూడా కళాశాలలకు, స్కూల్స్‌కు వెళ్ళేందుకు తడిసి వెళ్ళారు. దాదాపు అరగంటకు పైగా వర్షం కురవటంతో ఎక్కడి వారు అక్కడే నిలిచిపోయారు. రోడ్లపై చెట్లుకొమ్మలు పడటంతో వాహనదారులు ఇక్కట్లు పడ్డారు. బస్ కాంప్లెక్స్‌లో ఇన్ గేటు వద్ద నీరు నిలచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. టూటౌన్‌లోని పోలీస్ స్టేషన్ సమీపంలో గోతులు పడిపోవడంతో అందులో వర్షపునీరు నిలచిపోవడంతో వాహనదారులు అగచాట్లు పడ్డారు. ఈ ప్రాంతంలోనే సంత ఏర్పాటు చేసుకునేందుకు వ్యాపారులు ప్రయత్నాలు చేస్తుండగా వాన పడటంతో ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం నుంచి ఎండ రావడంతో వ్యాపారాలకు కొంత వెసులుబాటు కలగడంతో వ్యాపారాలు సజావుగా సాగాయి.



బస్ కాంప్లెక్స్‌లో నిలిచిపోయిన వర్షపు నీరు



మెప్మా బజార్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజిబాబు

'మెప్మా' బజార్లతో మహిళలకు ఆసరా

భీమవరం టౌన్ : మహిళలు తయారు చేసిన వాటిని విక్రయించుకునేందుకు వీలుగా ఇటువంటి బజార్‌లను మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చెయ్యడం వల్ల వారికి కొంత ఆసరా ఇచ్చినట్లవుతుందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు.మునిసిపాల్టీలోని మెప్మా ఆధ్వర్యంలో బుధవారం రైతు బజార్‌లో స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన వస్తువులు, ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకంపై ఏర్పాటు చేసిన మెప్మా బజార్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొంది వ్యాపారం ప్రారంభించినా మార్కెటింగ్‌పై అంతగా అవగాహన ఉండదని, దీనివల్ల వారు కొంత ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. మునిసిపల్ కమిషనర్ సిహెచ్ నాగనరసింహారావు మాట్లాడుతూ ప్రతీనెల ఒక రోజు ఇటువంటి బజార్‌ను ఏర్పాటు చెయ్యాలనే ఆలోచనలో ఉన్నారని వివరించారు. అక్కడ అమ్మకం చేస్తున్న సమోసాలను కొనుగోలు చేసి అక్కడ వారికి అందజేశారు. ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, ఏఎంసీ వైస్‌ఛైర్మన్ చెల్లబోయిన వెంకట సుబ్బారావు, ప్రభుత్వాసుపత్రి సలహాసంఘ అధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు తోట భోగయ్య, కౌన్సిలర్లు నందమూరి ఆంజనేయులు, వేలూరి సుబ్రహ్మణ్యశర్మ, కార్యదర్శి ఉప్పులూరి చంద్రశేఖర్, ఫైలా ఉమామహేశ్వరి, ఉండి మారెమ్మ, షైలాబత్తుల బజాక్ బాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు వేలూరి సీతామహాలక్ష్మి, ఫణికుమార్, నాని బాబు, ప్రసాద్,సంతోషమ్మ, పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

నేడు మావుళ్ళమ్మకు శ్రావణ సారె

భీమవరంటౌన్ : మావుళ్ళమ్మ అమ్మవారికి దేవస్థానం ఏర్పాటు చేసిన సంప్రదాయ శ్రావణమాస సారె కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ధర్మకర్తల మండలి సభ్యులు అమ్మవారికి సారె అందించనున్నారు.

రేపు పార్వతి, అన్నపూర్ణకు సారె

పంచారామక్షేత్రమైన గునుపూడిలోని సోమేశ్వర జనార్ధనస్వామివారి ఆలయంలో పార్వతీ అమ్మవారికి, అన్నపూర్ణదేవికి శ్రావణమాసం సందర్భంగా సారెను అందించనున్నారని దేవస్థానం ఈవో సతీష్‌కుమార్ తెలిపారు.

రవీంద్రభారతి స్కూల్‌లో ఇంగ్లీక్లబ్ వేడుకలు

భీమవరంఎడ్యుకేషన్ : పట్టణంలోని రవీంద్రభారతి స్కూల్‌లో ఇంగ్లీష్‌క్లబ్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్‌ఆయినుల్ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు ప్రాముఖ్యతను తెలిపారు. అనంతరం జూలైలో జరిగిన పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు.డివిజనల్ డీన్ విజయకుమార్, ఇన్‌ఛార్జి రమేష్ బాబు, పీఈటీ గణేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సురక్షా పథకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ వైద్యుడు కృష్ణకిశోర్

ఎస్‌బీఐలో సంపూర్ణ కేన్సర్ సురక్షా పథకం

భీమవరం : భారతీయ స్టేట్‌బ్యాంకు నిర్వహిస్తున్న ఎస్‌బీఐ లైఫ్‌లో సంపూర్ణ కేన్సర్ సురక్షా అనే కొత్త బీమా పథకాన్ని భీమవరం డివిజనల్ కార్యాలయంలో బుధవారం భీమవరం ఏరియా ప్రభుత్వాసుపత్రి వైద్యుడు కృష్ణకిషోర్ ప్రారంభించారు.పథకానికి సంబంధించిన బ్రోచర్‌లను ఆయన ఆవిష్కరిస్తూ మారిన పరిస్థితులు, ఆహారపు అలవాట్ల వల్ల కేన్సర్ విస్తరిస్తోందని, మన దేశంలో 30 శాతానికి కేన్సర్ రోగులు రోజురోజుకు పెరుగుతున్నారని చెప్పారు. ఈ వైద్యానికి మధ్యతరగతి ప్రజలకు స్తోమత లేకపోయిందని, అలాంటి వారికి ఎస్‌బీఐ లైఫ్ అందిస్తున్న కేన్సర్ సురక్షా పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎస్‌బీఐ లైఫ్ డివిజనల్ మేనేజర్ మూర్తి మాట్లాడుతూ ఈ పాలసీ తక్కువ ప్రీమియంతో ఆరేళ్ళ వయసు నుంచి 65 ఏళ్ళ వయసు వారు వినియోగించుకోవచ్చునన్నారు. వైద్యఖర్చుల కింద రూ.10 నుంచి రూ.50 లక్షల వరకూ బీమా కవరేజీ పొందవచ్చునన్నారు. ఇందులో చేరటానికి ఏ విధమైన వైద్యపరీక్షలు అవసరం లేకుండా 150 శాతం కవరేజీ పొందవచ్చునని ఆయన వివరించారు.

పేదల ఆకలి బాధ తీర్చడం అదృష్టం

భీమవరంటౌన్ : సమాజంలో అభాగ్యులకు, పేదలకు మన సంపాదనలో కొంత భాగాన్ని దైవ కార్యంగా భావించి అన్నదానం చేసి వారి ఆకలి బాధ తీర్చడం అదృష్టంగా భావించాలని వైసీపీ పట్టణ కన్వీనర్ కోడే యుగంధర్ అన్నారు. ఆదివారం బజార్‌లోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద పేదలకు అన్నదానానికి కైలా పాండు రంగారావు సహకారం అందించారు. మావుళ్ళమ్మ సేవాసమితి కార్యదర్శి రేవూరి గోగరాజు,యాదవ సంఘం అధ్యక్షుడు గొరిపర్తి సత్యనారాయణ, నిర్వాహకుడు ఈపి శేషు, కోరశిఖ లక్ష్మి నారాయణ, మన్నే సత్యనారాయణ, ఆబోతుల చిన్నరాజా, అల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కెఆర్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ

భీమవరంఎడ్యుకేషన్ : ప్రముఖ స్టీల్ స్ట్రక్చర్స్ డిజైన్ సంస్థ కాడ్‌ప్లాయ్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీని ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసేందుకు కళాశాలతో ఎంఓయూ కుదుర్చుకుంది. కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, సంస్థ ఇన్‌స్టిట్యూషనల్ మేనేజర్ అనూప్ రమన్‌లు బుధవారం కళాశాలలో ఒప్పంద పత్రాలను అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పార్థసారధివర్మ మాట్లాడుతూ విద్యార్థులకు కళాశాల స్థాయిలోనే పారిశ్రామిక అవసరాలకు సరిపడా శిక్షణ పొందేందుకు ఇటువంటి ఒప్పందాలు విద్యాప్రగతికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రధానంగా సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు విద్యార్థి దశలోనే ఉద్యోగావకాశాలు లభ్యమవుతాయన్నారు.



పింగళి వెంకయ్య జయంతిలో పాల్గొన్న విద్యార్థులు

పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

భీమవరంఎడ్యుకేషన్ : ఝాన్సీలక్ష్మీబాయి మునిసిపల్ గరల్స్ హైస్కూల్‌లో శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి ఆధ్వర్యంలో జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ముందుగా వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ పింగళి వెంకయ్య జాతీయ జెండాను రూపొందించారని, 1916లో అఖిల భారత కాంగ్రెస్ మహాసభలో ఆ జెండాను ఎగురవేశారన్నారు. 1921లో విజయవాడలో జరిగిన జాతీయ కాంగ్రెస్ మహాసభలో ఈ జెండాను మహాత్మాగాంధీ ఆవిష్కరించారన్నారు. అలాంటి గొప్పవారిని ఆదర్శంగా తీసుకుని దేశం కోసం విద్యార్థులు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని సూచించారు. కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో రూపొందించిన జాతీయ జెండాను అందరూ గౌరవించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించిన ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు.



భాష్యం స్కూల్‌లో టీకా వేస్తున్న డాక్టర్ దుర్గాప్రసాద్

విద్యార్థులకు రుబెల్లా వ్యాధి నివారణ టీకాలు

భీమవరంఎడ్యుకేషన్ : ముందస్తు నివారణ టీకాలతోనే రోగాలను అరికట్టగలమని, దీనిపై విద్యార్థులు అవగాహన కలిగి వుండాలని డాక్టర్ దుర్గాప్రసాద్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు బుధవారం రుబెల్లా, తట్టు నివారణ టీకాలు వేసే కార్యక్రమం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల్లో పిల్లలకు తప్పనిసరిగా టీకాలను వేయించుకోవాలని సూచించారు. టీకాల వల్ల ఏ వ్యాధులను నివారించవచ్చు అన్న దానిపై కూడా విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఏ ఒక్కరూ టీకాను వేయించుకోకుండా ఉండరాదని, తెలియని వారికి విద్యార్థులకు అవగాహన కల్పించి మరీ టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో బాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ హనుమంతరావు, వైద్యసిబ్బంది, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

భీమవరం ఎడ్యుకేషన్ : జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో స్వాతంత్ర్యదినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు సర్వోదయ మండలి ప్రధాన కార్యదర్శి యిందుకూరి ప్రసాదరాజు బుధవారం తెలిపారు. మార్గదర్శి మహాత్మాగాంధీ అనే అంశంపై పోటీలు జరుగుతాయ న్నారు.వ్యాసాలు 50 పంక్తులకు మించకుండా తెలుగు, ఇంగ్లీషు భాషల్లో రాయవచ్చునన్నారు. ముందుగా పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తారని వాటిని పాఠశాల హెచ్ఎంల ధృవీకరణతో జిల్లా సర్వోదయ మండలి గాంధీ కస్తూరిబా భవనంలో ఈనెల 10వ తేదీలోపు అందించాలని, వాటిలో కొన్ని ఎంపికచేసి జిల్లాస్థాయి పోటీలు నిర్వహించి ఆగస్టు 15వ తేదీన బహుమతులు అందిస్తారన్నారు.

ఉద్యోగి స్వరం



బదిలీల జాప్యంతో ఉపాధ్యాయులకు ఇక్కట్లు

గోడ ప్రకాషరావు, ప్రాథమిక పాఠశాల
రాయకుదురు

ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియ సాగదీతగా జరిగింది. సీఎస్‌సీ నుంచి ఉపాధ్యాయులకు సంబంధించిన సీనియర్ల జాబితాలు సరైన సమయానికి రాకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒకే పేరుతో ఉన్న గ్రామాల వల్ల ఉపాధ్యాయులు నష్టపోయారు. ఈ కన్‌ఫ్యూజన్ వల్ల దగ్గరలో ఉన్న పాఠశాలలు కోరుకోవడం మాని దూర ప్రాంత పాఠశాలలకు బదిలీపై వెళ్ళవలసి వచ్చింది. విద్యాసంవత్సరం ప్రారంభానికి జరగాల్సిన ఉపాధ్యాయుల బదిలీలు ఆలస్యంగా జరగడం వల్ల ఈ ఇబ్బందులు ఎదురయ్యాయి. హడావుడి కౌన్సెలింగ్‌లో కొందరికి లాభం జరిగినా మరికొందరికి నష్టం జరిగింది. వెబ్ కౌన్సెలింగ్ ప్రక్రియను ఉపాధ్యాయులు వ్యతిరేకించినప్పటికీ వెబ్, మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారా ఉపాధ్యాయ బదిలీలు విజయవంతంగానే పూర్తిచేశారు.

● వీరవాసరం

సినిమా గైడ్ :

వీరవాసరం :

వీరహనుమాన్	గౌతమ్‌నంద
రామకృష్ణ (కొణితివాడ)	ఫిదా



దక్షిణపు వీధిలో నిలిచిన నీరు



వెలమపేట మధ్య వీధిలో..



జాతీయ రహదారి పై గోపురం గుడి వీధిలో..

వర్షం వస్తే..రహదారులు చెరువులే..

వీరవాసరం : మండల కేంద్రం.. 24 వేల జనాభా కలిగిన గ్రామం.. గ్రామం మొత్తం అక్కడక్కడ రహదారులను చేర్చి నిర్మించిన డ్రైయినేజీలు వేళ్ళ మీద లెక్కించేవే. ఇవి కూడా పూడిక తీయకపోవడం వల్ల నీరు వెళ్ళే మార్గం లేక మూసుకుపోయాయి. వర్షా కాలం వచ్చింది. కనీసం గ్రామంలో కచ్చాడ్రైయిన్లు కూడా తవ్వలేదు. అతి నుంచి భారీ వర్షం కురిస్తే వీరవాసరం రహదారులన్నీ జలమయమే. రహదారులపై నీరు నిలిచి ప్రయాణికులను, వాహనదారులను అసౌకర్యాలకు గురిచేస్తున్నాయి. వర్షపునీరు ఎక్కడికక్కడ నిలిచి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి.



తూర్పుచెరువు బస్టాండ్ సెంటర్‌లో..

మత్స్యపురి,బిజి పాలెంలో పొలంబడి

వీరవాసరం : మత్స్యపురి, బలుసుగొయ్యిపాలెంలో వ్యవసాయ శాఖ బుధవారం పొలంబడి నిర్వహించింది. రైతులకు సార్వాలో తీసుకోవలసిన పలు సూచనలపై అధికారులు సూచనలు ఇచ్చారు. ఇటీవల వర్షాలకు నీటి ముంపునకు గురైన చేలల్లోని నీటిని బయటకు తరలించేందుకు రైతులు చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు.లేనట్లయితే వరి వేళ్ళల్లో సల్ఫర్ చేరి వేర్లు నల్లబడి మొక్క గిడసబారినట్లు ఉంటుందని, దీనివల్ల నష్టం వాటిల్లుతుందని తెలియజేశారు. ముందుగా నీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అదేవిధంగా బలుసుగొయ్యిపాలెంలోనూ సార్వాసాగుకు సంబంధించి సూచనలు ఇచ్చారు. గ్రామంలో ఏ రైతుకైనా రుణమాఫీ రాని పక్షంలో సంబంధిత పత్రాలతో వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సంప్రదించి పరిష్కారం పొందవచ్చన్నారు.ఏఎంసీ డైరెక్టర్ అప్పారావు, హరే రాంబాబు, సాగి రామకృష్ణంరాజు,దిగమర్తి భాస్కరరావు, భాస్కరరావు, ఎంపీఈవోలు మోహన, భూలక్ష్మి పాల్గొన్నారు.



మాదకద్రవ్యాలు వాడరాదని కరపత్రాలు ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఐ బలరామరాజు,రంగసాయి తదితరులు

జీవీఐటీలో మాదక ద్రవ్యాలపై అవగాహన

భీమవరం రూరల్ : మాదకద్రవ్యాలు విషయ వలయమని, విద్యార్థులు వాటి పట్ల అప్రమత్తంగా వుండి బాధ్యత గల పౌరులుగా సమాజానికి సేవలందించాలని భీమవరం ఎక్సైజ్ సీఐ కె.బలరామరాజు అన్నారు. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్, నన్నయ్య యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ సలహా సంఘం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిషేధంపై జీవీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బలరామరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టలేకపోవడం, పాశ్చాత్య ప్రభావం ఇలా ఎన్నో కారణాల వల్ల కొందరు ప్రాణాంతకమైన డ్రగ్స్‌కు ఆకర్షితులై జీవితాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల సంఘటనలు మీ దృష్టికి వస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలని వివరాలు గోప్యంగా ఉంచుతామని విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గ్రంధి సురేష్, జాయింట్ సెక్రటరీ ఆరేటి కాశీవిశ్వేశ్వరరావు, డైరెక్టర్ అప్పారావు, రంగసాయి,ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ కురెళ్ళ భాస్కరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



టీడీపీ సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి

మత్స్యపురిలో గ్రామ టీడీపీ సమావేశం

వీరవాసరం : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాల్సిన బాధ్యత కార్యకర్తలు, నాయకులపై ఉందని, దీనికోసం కృషి చేయాలని మత్స్యపురి గ్రామ టీడీపీ కమిటీ అధ్యక్షుడు చింతా కనకయ్య కోరారు. బుధవారం మత్స్యపురిలో గ్రామ టీడీపీ సమావేశం నిర్వహించారు. ఇటీవల మత్స్యపురి గ్రామానికి ప్రభుత్వపరంగా లభించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మత్స్యపురి గ్రామానికి 25 పింఛన్‌లు మంజూరయ్యాయని, గ్రామంలో 90 శాతం అర్హులైన వారందరికీ పింఛన్లు అందాయని తెలియచేశారు. అలాగే ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద 99గృహాలు మంజూరయ్యాయని, వీటిని లబ్ధిదారులకు అనుకూలంగా నిర్మించేలా తమ వంతు సహకారం చేయాలని తెలియచేశారు. మత్స్యపురి గ్రామానికి భూగర్భ డ్రైయినేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులును కోరుతూ తీర్మానం చేశారు. గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాలను సర్పంచ్ పిప్పళ్ళ నాగ వెంకటశ్రీరామ్ కార్యకర్తలకు తెలియచేశారు. సమావేశంలో చింతా నారాయణమూర్తి,జవ్వాది నాని, బోడపాటి పెదకాపు, చెన్నంశెట్టి ఫణిరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

పెదగరువులో కేవీపీఎస్ సమావేశం

భీమవరంరూరల్ : గరగపర్రులో దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో పెదగరువులో దళితపేట నన్నేటి నతానియేలు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేవీపీఎస్ డివిజన్ కన్వీనర్ ఇంజేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ గరగపర్రులో దళితులకు ఆర్భాటంగా హామీలు ఇచ్చారే తప్ప ఏ ఒక్క హామీ కూడా ఆచరణలో అమలు కాలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ప్రకారం నష్టపరిహారం ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో స్పష్టత లేదని విమర్శించారు. ఈనెల 4న దళితులకు ఇచ్చిన హామీల అమలు కోరుతూ చేపట్టిన సంఘీభావ సదస్సులో అభ్యుదయవాదులు,దళిత సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘాలు, సంఘ పెద్దలు పాల్గొని గరగపర్రు దళితులకు మద్దగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో కాంతారావు, రాజారత్నం, పిల్లి యేసు, తోటే సుభాకర్, యాకోబు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న బృందం

వ్యర్థాల నుంచి సంపదపై శిక్షణ

చినఅమిరం గ్రామపంచాయతీకి శిక్షణ కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు

భీమవరం రూరల్ : చినఅమిరం పంచాయతీలో గల వ్యర్థాల నుంచి సంపద కేంద్రం(డంపింగ్‌పార్కు)ను గ్రామంలో పరిశుభ్రతను గతనెలలో పంచాయతీరాజ్ కమిషనర్ పంపిన అధికారుల బృందం తనిఖీ చేశారు. ఆ తనిఖీ బృందం నివేదిక ఆధారంగా ఆగష్టు 1 నుంచి చినఅమిరంను స్థానిక శిక్షణా కేంద్రం హోదా కల్పిస్తూ పంచాయతీరాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల నుంచి ఈ శిక్షణా కేంద్రంలో సమీప మండలాలు కాళ్ళ, ఉండి, పాలకోడేరు అదే విధంగా భీమవరం మండలానికి చెందిన మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆ మండలాల్లోని సర్పంచ్‌లు, కార్యదర్శులు, పంచాయతీ సభ్యులకు ఘన వ్యర్థాల నిర్వహణ, పేడ, తడిచెత్త ఉపయోగించి ఊబరైజేషన్ విధానంలో వర్మీకంపోస్టు ఎరువు తయారు చేయడం, జీరోవేస్ట్ గ్రామాలుగా ఎలా తీర్చిదిద్దాలి అనే అంశాలపై బ్యాచ్‌ల వారీగా ఈ శిక్షణ కేంద్రం రిసోర్స్‌పర్సన్ బి.కృష్ణమోహన్ శిక్షణ ఇస్తారన్నారు. జిల్లాలో తొలి శిక్షణ కేంద్రంగా ప్రభుత్వ గుర్తింపు సాధించిన చినఅమిరం గ్రామాన్ని తూర్పుగోదావరి జిల్లా మేడపాడు పంచాయతీ బృందం బుధవారం సందర్శించి శిక్షణ ఇవ్వడంలో పాటించాల్సిన మెళుకువలు, పద్ధతుపై ఇక్కడి క్షేత్ర శిక్షకులకు అవగాహన కల్పించారు. గ్రామ ఉపసర్పంచ్ బుద్దరాజు శ్రీనివాసరాజు, జిల్లా కో-ఆర్డినేటర్ లక్ష్మి, జిల్లా రిసోర్స్ పర్సన్లు సుందరి, కామేశ్వరరావు, స్థానిక ఇన్‌ఛార్జి కార్యదర్శి రామకృష్ణ, ఎఫ్‌టీసీ ఎడ్వర్డ్, పంగిడి, బుట్టాయిగూడెం క్షేత్ర శిక్షకులు ఉన్నారు.



వర్షపునీటితో నిండుగా ప్రవహిస్తున్న గునుపూడి సౌత్‌డ్రెయిన్

నిండుగా మురుగు డ్రెయిన్లు

చేలలోని నీరు బయటకు వెళ్ళడం లేదంటూ రైతుల ఆవేదన

భీమవరం రూరల్ : ఒక మోస్తరు వర్షాలకే పంట, మురుగుకాలువలు వర్షపునీటితో నిండుగా ప్రవహించడంతో మండలంలోని నాట్లు పూర్తయిన చేలల్లో నీరు బయటకు వెళ్ళని పరిస్థితి నెలకొంది. దీంతో నాట్లు దెబ్బతినే అవకాశం ఉంటుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. నాలుగు రోజుల క్రితం కురిసిన ఓ మోస్తరు వర్షాలకే కాలువల్లో నీరు పెరిగిపోవడంతో చేలల్లో నీరు బయటకు వెళ్ళడానికి వీలు లేకుండాపోయింది. పదిరోజుల క్రితం వేసిన నాట్లు కూడా వర్షపు నీటిలో తేలియాడుతున్నాయి. దీంతో అలా ఎక్కువ రోజులు నీరు చేలల్లో ఉండటం వల్ల నాట్లు దెబ్బతినే అవకాశం ఉందన్న ఆలోచనలో రైతులు పడ్డారు. అయితే కాలువల ఎగువ నుంచి నీరు ఎక్కువగా రావడంతో దిగువన నీరు పెరిగిపోయింది. దీనితో దిగువ ప్రాంతంలో కాలువల్లో వర్షపునీరు గట్లు బరాబరీ సాగుతుంది. అది తగ్గితేనే గాని సార్వానాట్లలోని వర్షపునీరు బయటకు వెళ్ళే అవకాశం ఉండదని రైతులు చెబుతున్నారు.

జాతీయ పతాక దినోత్సవం

భీమవరం ఎడ్యుకేషన్ : శ్రీరాంపురం సర్ సీవీ రామన్ పాఠశాలలో బుధవారం జాతీయ పతాక దినోత్సవం నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్లు పరసా రాజా, రాంబాబులు మాట్లాడుతూ విద్యార్థులు సమాజ అభివృద్ధికి వారివంతు కృషి చేయాలని పలువురికి సహకారం అందించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని సూచించారు. స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది ప్రాణత్యాగాలు చేశారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం పింగళి వెంకయ్య జన్మదినోత్సవ వేడుకలను కూడా నిర్వహించి పింగళి వెంకయ్య గురించి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నాగమణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిపాల విశిష్టతపై అవగాహన

నల్లజర్ల : తల్లిపాల విశిష్టతపై అవగాహన అవసరమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నయోమి రాణి అన్నారు. ప్రపంచ తల్లి పాల దినోత్సవం సందర్భంగా బుధవారం పుల్లలపాడు ముసుళ్లకుంట గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పావులూరి శ్రీనివాసరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.



తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఉద్యోగి స్వరం



ఉద్యోగ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలి

ఎస్.కె.ఖాసిం, వీఆర్వో సంఘ నాయకుడు

"ఉద్యోగులకు పాత పింఛన్ విధానాన్ని అమలు చేసి వారి కుటుంబాలకు భద్రత కల్పించాలి. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ విధానంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో బయోమెట్రిక్ యంత్ర పరికరాలు అందుబాటులో లేకపోవడం, ఉన్నప్పటికీ విద్యుత్, నెట్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఉన్నతాధికారులు బయోమెట్రిక్ యంత్రాలను ప్రతీ గ్రామ పంచాయతీ కార్యాలయంలోకి అందుబాటులోకి తీసుకొచ్చి నెట్, కరెంట్ సౌకర్యం కల్పించాలి."

● గోపాలపురం



నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	8.00	12.00
50 కేజీల బస్తా..		
	400	600

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :	
వెంకటేశ్వర	గౌతమనంద
త్రినాథ్	ఫిదా
రామనాథ్	గౌతమనంద
యర్నగూడెం :	
నల్లజర్ల :	
శ్రీనివాస	గౌతమనంద
అనంతపల్లి :	
అన్నపూర్ణ	గౌతమనంద

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

గోపాలపురం : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. పశువుల ఆస్పత్రి పక్క వ్యవసాయ శాఖ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన నూతన భవనాన్ని ఎమ్మెల్యే ముప్పిడి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్ద పీట వేసిందన్నారు. రైతు అభివృద్ధిని కాంక్షించి వ్యవసాయానికి ఉపయోగపడే యంత్రాలు, ఎరువులు, విత్తనాలు రాయితీపె రైతులకు అందజేస్తుందన్నారు. రైతు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయనే ఉద్దేశంతో ఎన్నడూ ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతు రుణమాఫీ వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రాజధాని నిధులు రూ.కోటితో నిర్మించబోయే మండల పరిషత్ నూతన భవనానికి ఆయన భూమి పూజ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలా నూరు శాతం అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రమైన గోపాలపురంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, కార్యాలయాలు, పాఠశాలలు, నూరుశాతం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముళ్లపూడి



మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

వెంకట్రావు, జడ్పీటీసీ ఈలి పద్మజారాణి, దేవరపల్లి, పోలవరం, కొయ్యలగూడెం, ఏవోలు, ఏడీఏ కమలాకర్ శర్మ,ఎస్‌జేవీ రామ్మోహనరావు, ఏవో పవన్‌కుమార్, టీడీపీ నాయకులు ఈలి శరత్ బాబు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యేష్ట శ్రీనివాసరావు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మద్దిపాటి రమేష్, ఎంపీడీవో కె.ఆర్.ఎస్.కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

'మట్టి పరీక్షలు చేయించుకోవాలి'

ద్వారకా తిరుమల : రైతులు తమ పంట పొలాలను మట్టి పరీక్షలు చేయించుకోవాలని భీమడోలు ఏడీఏ జయదేవరాజన్ తెలిపారు. మండలంలోని రాళ్లకుంట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు వ్యవసాయాధికారులు పంట మెళకువలపై బుధవారం అవగాహన కల్పించారు.భూసారాన్ని బట్టి పంటలు వేసుకోవాలని తెలిపారు. జింకులోపం ఉంటే వందశాతం రాయితీపై జింకు సల్ఫేట్ అందజేస్తామన్నారు. వ్యవసాయాధికారి కె.కమల్‌రాజ్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన స్ప్రింకర్లు, డ్రిప్‌లు సబ్సిడీపై అందజేస్తామని తెలిపారు. అలాగే ట్రాక్టర్లు కావాల్సిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో జడ్పీటీసీ మొగతడకల లక్ష్మీరమణి, మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకులు ఘంటా బాబ్జి, ఏఈవో సిద్ధయ్య, ఎంపీఈవో జ్యోతి, గంగాధర్, వాసిరెడ్డి నరసింహరావు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం

దేవరపల్లి :ఉపాధి హామీ పథకంలో పనిచేసే కార్మికుల బ్యాంక్ ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేస్తామని ఈ మేరకు ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు మండలంలోని వివిధ పంచాయతీ కార్యాలయాల వద్ద సమావేశాలు ఏర్పాటు చేశామని ఎంపీడీవో కె.కోటేశ్వరరావు తెలిపారు. 3న బంధపురం, 5న ధుమంతునిగూడెం, ఎర్నగూడెం, 4న గౌరీపట్నం, లక్ష్మీపురం, పల్లంట్ల, 7న కృష్ణపాలెం, సంగాయిగూడెం, 8న త్యాజంపూడి, 9న కురుకూరు గ్రామాల్లో ఆధార్ అనుసంధానం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామాల్లోని ఫీల్డ్ అసిస్టెంట్లు, బ్యాంక్ వద్దకు ఉపాధి హామీ కూలీలతో వెళ్లి చేయించాలని కోరారు.

15న రుణాల దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

దేవరపల్లి : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్‌లకు రుణాల కోసం ఈనెల 15న దరఖాస్తు చేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని దరఖాస్తు చేసుకున్న వారంతా హాజరు కావాలని ఎంపీడీవో కె.కోటేశ్వరరావు కోరారు.

'చేప పిల్లల పెంపకానికి చర్యలు'

దేవరపల్లి : జిల్లాలో వివిధ చెరువుల్లో చేప పిల్లల పెంపకానికి చర్యలు చేపడుతున్నట్టు ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ జాయింట్ సెక్రటరీ అంజనీ పేర్కొన్నారు. బుధవారం యర్నగూడెంలో గండిచెరువును ఆమె పరిశీలించారు. గండిచెరువులో ఆపాలు కట్టి 3 లక్షల చేప పిల్లలు వేశారు. చెరువులో చేపలు పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరగా ఈ అభ్యర్ధనను ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఫిషర్ మన్ సొసైటీ అధ్యక్షుడు రాముడు, కార్యదర్శి రాము పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో కార్నియాల సేకరణ

ద్వారకా తిరుమల : తిమ్మాపురం గ్రామానికి చెందిన వడ్లమూడి సత్యనారాయణ భార్య సత్యవతి కార్నియాలను నిడదవోలు ఆర్‌ఆర్ లయన్స్ కంటి ఆస్పత్రి వైద్యులు సేకరించారు. ద్వారకా తిరుమల లయన్స్ అధ్యక్షుడు ఒంటిపల్లి ప్రసాద్ సత్యవతి బంధువుల అనుమతితో కార్నియాల సేకరణకు ఆస్పత్రి బృందానికి సమాచారం ఇచ్చారు. కార్యక్రమంలో లయన్ సభ్యులు ఘంటా బాబ్జి, మొగతడకల శ్రీనివాసరావు, ఎన్.రామకృష్ణ పాల్గొన్నారు.

యువతిని కిడ్నాప్ చేశారంటూ ఫిర్యాదు

దేవరపల్లి : యర్నగూడెం గ్రామానికి చెందిన ఒక యువతిని స్థానిక యువకుడు రామకృష్ణ కిడ్నాప్ చేసినట్టు దేవరపల్లి స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. యువతి అమ్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని దేవరపల్లి ఎస్‌ఐ పి.వాసు తెలిపారు.



ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే ముప్పిడి

పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తాం : బాపిరాజు

నల్లజర్ల : గ్రామాల్లోని నిరుపేదలకు తామే స్వయంగా ఇళ్లు కట్టించి ఇస్తామని జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. జగన్నాథపురంలో సర్పంచ్ గొడుగు బాబూరావు ఇంటికి వచ్చిన జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు ఇళ్లను సందర్శించారు. ప్రభుత్వ రుణంతో పాటు తన నిధులతో ఇంటిని 15రోజుల్లో నిర్మించి ఆంధుడు వెంకన్నకు అప్పగించారు. ఇదే తరహాలో ప్రతీ గ్రామంలో ఉన్న నిరుపేదలకు ఇళ్లు కట్టించేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ గొడుగు బాబూరావు, టీడీపీ మండలాధ్యక్షులు ఏలేటి సత్యనారాయణ, యలమాటి శ్రీనివాసరావు, గుదే సుబ్బారావు, బేతిన రాయుడు పాల్గొన్నారు.

జగన్నాథపురంలో ఎన్టీఆర్ గృహావిష్కరణ

జగన్నాథపురం సర్పంచ్ గొడుగు బాబూరావుకు చెందిన ఎన్టీఆర్ గృహాన్ని బుధవారం జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఇల్లు కావాల్సిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు యలమాటి శ్రీనివాసరావు, టీడీపీ మండలాధ్యక్షుడు ఏలేటి సత్యనారాయణ, గుదే సుబ్బారావు, చుక్క శ్రీను, కొయ్యలమూడి రమణ పాల్గొన్నారు.

తల్లిపాలు పిల్లలకు ఆరోగ్యకరం

ద్వారకా తిరుమల : తల్లిపాలు పిల్లలకు వ్యాధి నిరోధక శక్తిని అందిస్తాయని జడ్పీటీసీ మొగతడకల లక్ష్మీరమణి అన్నారు. మండల కేంద్రమైన ద్వారకా తిరుమల అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన లక్ష్మీరమణి మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు శ్రేయస్కరమన్నారు. తల్లిపాల వల్ల పిల్లల్లో ఎదుగుదలకు, శరీర దృఢత్వానికి ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి మేరీ కేథరిన్, అంగన్‌వాడీ టీచర్ వనజ, వెంకాయమ్మ పాల్గొన్నారు.

లక్ష్మీనర్శింహస్వామికి ప్రత్యేక పూజలు

ద్వారకా తిరుమల : ఐఎస్ జగన్నాథపురంలోని సుందరిగిరిపై ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేసి హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తరించారు.

అర్హులకే భూములను పంచాలి : సీపీఐ

గోపాలపురం : భీమోలు గ్రామ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూములను అర్హులకే పంచాలని సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం ఆర్‌అండ్‌బీ బంగ్లా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ ఆధ్వర్యంలో ర్యాలీ అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ ఎన్.నరసింహమూర్తికి అందజేశారు.ఈ సందర్భంగా డేగా ప్రభాకర్ మాట్లాడుతూ భీమోలు గ్రామానికి చెందిన పేదల భూముల్లో కొందరు పెద్దలు చొరబడి సాగు చేయడం అన్యాయమన్నారు. కొందరు పెద్దలు పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని పేదలు సాగు చేస్తున్న భూములపై కన్నువేసి ఆ భూములను కొల్లగొట్టేందుకు తప్పుడు రికార్డులను సృష్టించి అక్రమ పద్ధతిలో భూములను లాక్కునేందుకు యత్నిస్తున్నారన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట కొద్దిసేపు బైఠాయించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా వ్యవసాయ శాఖ అధ్యక్షుడు, కార్యకర్తలు కాకులపాటి వెంకటేశ్వరరావు, గోపాలపురం శాఖ కార్యదర్శి అడ్డగర్ల రమేష్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

220 పింఛన్ల మంజూరు

దేవరపల్లి : మండలానికి నూతనంగా 220 పింఛన్లు మంజూరయ్యాయని ఎంపీడీవో కె.కోటేశ్వరరావు తెలిపారు. నూతనంగా మంజూరైన పింఛన్‌దారులకు గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా నగదు పంపిణీ చేసినట్టు తెలిపారు.ఇందిరమ్మ కాలనీలోని అంగన్‌వాడీ భవనం, బంధపురంలోని అంగన్‌వాడీ కేంద్రాల భవనాలను గురువారం ఎమ్మెల్యే ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. పింఛన్ దారులు, ఆయా గ్రామ కార్యదర్శులు తప్పక ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఆశ్రమానికి గ్యాస్ పొయ్యి అందజేత

జంగారెడ్డిగూడెం : ప్రాణశక్తిని అందించే అన్నం పర మాత్మ స్వరూపమని రోటరీ కోశాధికారి సూర్యనారాయణ రెడ్డి (ఎస్ఆర్ఎంటిరెడ్డి) అన్నారు. బుధవారం రోటరీ అధ్య క్ష, కార్యదర్శులు చల్లారి మాణిక్యాలరావు, జవ్వాజి ఉమా వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీదత్త వెంకయ్యస్వామి ఆ శ్రమ అన్నదాన నిర్వహణకు సూర్యనారాయణరెడ్డి గ్యాస్ పొయ్యిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ స్థాయికి తగ్గ సేవ చేస్తే సమాజంలో మంచి మార్పులు వస్తాయన్నారు. రోటరీ అధ్యక్షుడు చల్లారి మా ణిక్యాలరావు మాట్లాడుతూ జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ఈ సేవా కార్యక్ర మాన్ని నిర్వహించామన్నారు.

కాలుష్యం కోరల్లో పట్టణం..!

- ఫ్యాక్టరీల నుంచి రసాయనాలు విడుదల
- దుర్వాసనతో అనారోగ్యం.. వాతావరణంలో పొగ కాలుష్యం
- భావితరాలకు ముప్పేనంటున్న పెద్దలు

మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే భావితరాలకు అవి సంరక్షిస్తాయి... మానవ జీవ నాడికి మూలం మొక్కల పెంపకం అనే బలమైన మాటలు ఏ సమావేశంలో చూసినా అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతూనే ఉంటారు. కానీ వారి పరిధిలో జరిగే కాలుష్యాన్ని అరికట్టేందుకు మాత్రం ముందుకు రారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు నాటాలని అధికారులు అత్యుత్సాహం చూపుతున్నారే తప్ప వేరే మార్గాల్లో వచ్చే కాలుష్యాన్ని నివారించేందు కు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనేది ప్రతీ సామాన్యుడి ప్రశ్న. దీనికి అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ ఎటువంటి సమాదానం చెప్పలేరు ఇది వాస్తవం. పట్టణాల్లో ఉన్న ప్యాక్టరీలు వాటి నుంచి వెలువడే కాలుష్య కారకాలు వాతావరణాన్ని ఎంత నష్ట పరుస్తున్నాయో ఒక్కసారి అర్థం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మొక్కలను నాటడంతో పాటు కాలుష్యాలతో పెనుప్రమాదాన్ని సృష్టించే వారిపై కూడా చర్యలు తీసుకుంటేనే భావితరాలకు మంచి ఫలితాలుంటాయని అభిప్రాయపడుతున్నారు. **- జంగారెడ్డిగూడెం**



ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న పొగ

పట్టణంలోని ఉప్పలమెట్ట సమీపంలోని జాతీయ రహదారిపై ఉన్న ఒక ఫ్యాక్టరీ నుంచి వ్యర్థ రసాయనాలు బయటకు వచ్చి ఒ క చెరువులా మారింది. ఆ ఫ్యాక్టరీ నుంచి వచ్చిన వ్యర్థాలు ఒక చెరువు లా మారి అక్కడే కుళ్ళి పేరుకుపోయింది. అక్కడకు చేరిన వ్యర్థ నీరు ఎటూ వెళ్ళేందుకు దారి లేక రోజులు, వారాలు, నెలల పాటు అక్కడే తిష్ట వేస్తుంది. ఇక్కడ వాతారణాన్ని చూస్తేనే వాంతులు అయ్యే పరిస్థితిలో ఉన్నాయి. ఇంత దారుణ పరిస్థితులు ఉన్నా ఎవ్వరూ పట్టన ట్టు ఉండడం పట్ల పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం అయితే చాలు పలు ఫ్యాక్టరీల నుంచి వచ్చే కాలుష్య పొగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫ్యాక్టరీ నుంచి విడుద లయ్యే కెమికల్ వాటర్ రోడ్డును కూడా ముంచేయడంతో వాహనదా రులు ఇబ్బందులు పడుతున్నారు.. బుధవారం కొంత మంది ద్విచక్రవా హనదారులు ఆ నీళ్లలో నుంచి రోడ్డుపై నుంచి వెళ్లేందుకు ప్రయత్నిం చడంతో కాళ్లపై దద్దుర్లు రావడంతో ఆస్పత్రికి వెళ్లినట్టు సమాచారం.



జాతీయ రహదారి వద్ద ఒక ఫ్యాక్టరీ నుంచి వచ్చిన రసాయనాలు

ఇదే విధంగా చాలామంది చర్మ వ్యాధులతోపాటు అనారోగ్యాలకు గురవుతున్నామని వాపోతున్నారు. పచ్చదనం కనుమరుగవుతుంది.. కాలుష్యం పెరిగిపో తుంది.. భావితరాల వారికి కాలుష్యం ఒక శాపంగా మారనుందనడానికి ఇవే నిదర్శనం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఉద్యోగి స్వరం



బయోమెట్రిక్ వేస్తేనే జీతాలు.. అనే
నిబంధన సడలించాలి

బానారి బాలకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు

‘అగస్టు నెల నుంచి బయోమెట్రిక్ వేస్తేనే జీతాలు చెల్లిస్తాం అనే నిబంధన సడలించాలి. ఏజెన్సీ ప్రాంతం కావడంతో సిగ్నల్స్ సమస్య తలెత్తుతుండడంతో ఒకో రోజు బయోమెట్రిక్ వేయలేని పరిస్థితి ఏర్పడింది. సిగ్నల్స్ కోసం వేచి చూస్తే అక్కడ పాఠశాల సమయం మించి పోతుంది. దీంతో ఉపాధ్యాయులు ఒత్తిడి ఎదుర్కోక తప్పదు. దీనిని పరిగణనలోకి తీసుకొని బయోమెట్రిక్ విధానాన్ని ఏజెన్సీ మండలాల్లో సడలించాలి.’

● కుక్కునూరు

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	ఫిదా
సౌభాగ్య	నిన్నుకోరి
,, స్క్రీన్-2	వైరస్
శ్రీ పద్మ	వాసుకి
శ్రీ రాజరాజేశ్వరి	గౌతమ్‌నంద

అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేయొద్దు : సీఐటీయూ

జంగారెడ్డిగూడెం : రాష్ట్ర వ్యాప్తంగా 3,126 అంగన్‌వాడీ కేంద్రాలను కుదించి 1,026 కేంద్రాలుగా మార్చే నిర్ణయాన్ని ఉ పసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ని అంగన్‌వాడీ సెంటర్లను కుదించే నిర్ణయాన్ని వెనక్కి తీసు కోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక నగర పంచాయతీ కార్యాల యం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రాలను కుదిం చడం వల్ల గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు అంగన్‌వా డీ సేవలు దూరమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ దాదాపు 70శాతం మంది మహిళలు, 50 శాతం మంది పిల్ల లు రక్తహీనతతో బాధపడుతున్నారని ఈ పరిస్థితుల్లో సెంట ర్లను కుదించడం తగదన్నారు. ప్రభుత్వమే అంగన్‌వాడీలను గర్భిణులు, బాలింతలకు దూరం చేస్తూ బీఎల్‌వో, ఆన్‌లైన్ డ్యూటీ, స్మార్ట్ పల్స్ సర్వేలు వంటి అదనపు పనులు అప్పగి స్తూ వ్యవస్థను దెబ్బ తీస్తున్నారన్నారు. అంగన్‌వాడీలకు అద నపు పనులు అప్పగించడం మానుకోవాలని ప్రీస్కూళ్లను మె



ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

రుగపర్చాలని కోరారు. అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చే యాలని చూస్తే ఊరుకోబోమన్నారు. అనంతరం వినతిపత్రా న్ని కమిషనర్ వెంకటేశ్వరరావుకు అందజేశారు. కార్యక్రమం లో ప్రాజెక్ట్ నాయకులు సీఎహెచ్ శ్రీదేవి, ఎస్‌కె.సఫియా, ఎం. సత్యనారాయణ; ఎన్.గవరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



‘రవీంద్ర భారతి’లో ఇంగ్లీష్ క్లబ్

జంగారెడ్డిగూడెం : రవీంద్రభారతి పాఠశాలలో ఇంగ్లీష్ క్లబ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ జి. ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం మనం మాట్లాడుతున్న భాషల్లో ఇంగ్లీష్‌కు చాలా ప్రాముఖ్యత ఉందని తెలియజేశారు. అనంతరం ఇంగ్లీష్ క్లబ్ విన్నర్స్‌కు సర్టిఫికెట్‌లు అందజేశారు.

ఎంఆర్‌పీఎస్ నిరసన

జంగారెడ్డిగూడెం టౌన్ : ఎంఆర్‌పీఎస్ నిరసన దీక్షలు ఆర్డీవో కార్యాలయం వద్ద 14 వ రోజుకు చేరుకున్నట్టు రాష్ట్ర ఎంఆర్‌పీఎస్ నాయకుడు సిద్దుమాదిగ తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకర ణ సాధన కోసం దీక్షలు జరుగుతున్నా తెలు గు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పందించకపో వడం సిగ్గు చేటన్నారు. మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం ఢిల్లీలో కేంద్ర సహాయ మంత్రి హంసరాజ్‌ను కలిసి ఎస్సీ వర్గీకరణపై చొరవ తీసుకోవాలని కోరారన్నా రు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ని యోజకవర్గాల పెంపుపై ఉన్న శ్రద్ధ ఎస్సీ వ ర్గీకరణపై లేదన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్దత కల్పించి న్యాయం చేయాలని, లేని పక్షంలో దండోరా ఉద్యమం మరింత ఉధృతం చేస్తా మన్నారు. దీక్షలో తలారి ప్రకాష్, రామకృష్ణ, దుర్గారావు, దేవులపల్లి మండల ఉపాధ్యక్షుడు దిద్దే రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్‌ఐ నూతన కమిటీ ఎన్నిక

జంగారెడ్డిగూడెం టౌన్ : డీవైఎఫ్‌ఐ పైడిపాక, రామయ్యపేట గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నట్టు డివిజన్ కమిటీ సభ్యుడు ప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15మంది సభ్యులతో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నామన్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే కోళ్ళ ఫారం సమస్యపై డీవైఎఫ్‌ఐ ఆందోళన చేపడతా మన్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా దారిపత్తుల సర్వేశ్వరరావు, కార్యదర్శిగా చిందాడ శివ ఎన్నికయ్యారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వాసితుల కాలనీలో అనేక సమస్యలతో బాధపడుతున్నామని, పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా వారు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ సభ్యులు, రమేష్, రాజేష్, పోసిరావు, సాయి ప్రకాష్, నాగేంద్ర, నాగు, తదితరులు పాల్గొన్నారు.



డీవైఎఫ్‌ఐ పైడిపాక, రామయ్యపేట గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

జంగారెడ్డిగూడెం	:9603519823
,, టౌన్	:9866666757
కుక్కునూరు	:9440255016
వేలేరుపాడు	:9440242054

కుక్కునూరు/వేలేరుపాడు

కుక్కునూరులో భారీ వర్షం

కుక్కునూరు : కుక్కునూరు మండలంలో మంగళవారం ఉద యం భారీ వర్షం కురిసింది. ఉదయం రెండు గంటల పాటు ఏక ధాటిగా వర్షం కురవడంతో రహదారుల మీదుగా వర్షపు నీరు ప్ర వహించింది. అలాగే చెరువులు వర్షపు నీటితో నిండాయి. అయితే మెట్ట భూముల్లో ఇప్పటికే వేసిన పత్తి పంటలకు వర్షం మేలు చేసింది. కానీ నల్లరేగడి భూముల్లో పత్తి, మొక్కజొన్న పంటలను వేయడానికి రైతులు సన్నద్ధమవుతున్నారు. అయితే వర్షం కారణం గా పొలాల్లో దుక్కులు రావడానికి మరింత జాప్యం జరుగుతుం దని రైతులు వాపోతున్నారు. అలాగే జామాయిల్ తోటలకు వర్షం మేలు చేకూర్చింది. అయితే వాతావరణ విపత్తుల శాఖ కుక్కునూ రు మండలంలో పిడుగులు పడే అవకావం ఉందని హెచ్చరిం చడం జరిగింది. దీంతో తహసీల్దార్ నాగరాజునాయక్ ఈ విష యాన్ని గ్రామ సేవకుల ద్వారా గ్రామాల్లోని ప్రజలకు తెలియ జేయడం జరిగింది.

ఫీల్డ్ అసిస్టెంట్‌ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కుక్కునూరు : ఉపాధి హామీలో ఫీల్డ్ అసిస్టెంట్‌ల భర్తీకి దర ఖాస్తులు కోరుతున్నట్టు ఎంపీడీవో దుర్గాప్రసాద్ తెలిపారు. మండ లంలోని సీతారామనగరం, శ్రీధరవెలేరు, పెదరావిగూడెం, ఉప్పే రు, అమరవరం, దామరచర్ల, గొమ్ముగూడెంలలో పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. కనీస విద్యార్హత పదో తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి గలవారు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఆంధ్రజ్యోతి
కొవ్వూరు టౌన్
5 గురువారం 3 ఆగస్టు 2017
। కొవ్వూరు । కొవ్వూరు టౌన్ ।



ఉద్యోగి స్వరం



వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి

ఎన్ఎస్‌వీ రామకృష్ణ, వైద్యవిధాన పరిషత్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

‘ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు హెల్త్ కార్డులు అందించాలి. ప్రభుత్వ శాఖల ఉద్యోగుల మాదిరిగా ట్రెజరీ ద్వారా వేతనాలు అందజేయాలి. వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలి. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల స్థానంలో కొత్త వారిని నియమించకపోవడంతో పనిభారం తగ్గించేందుకు హ్యూమన్ రిసోర్స్‌ను పెంచాలి. ’

● కొవ్వూరు



ఆర్టీసీ సమాచారం..

- ఉదయం 8గంటలకు కొవ్వూరు-ఇచ్ఛాపురం(డీలక్స్ సర్వీసు వయా విశాఖ, టెక్కలి)
- రాత్రి 7-15కు కొవ్వూరు-హైదరాబాద్,(బీహెచ్ఈఎల్) రిజర్వేషన్ సౌకర్యం కలదు.
- ఉదయం 5-15కు, మధ్యాహ్నం 2-15కు కొవ్వూరు నుంచి విజయవాడ
- ఉదయం 7-20కు, కొవ్వూరు-భద్రాచలం
- ఉదయం 9-15, రాత్రి 9-15కు కొవ్వూరు నుంచి రాజమండ్రి, గుంటూరు మీదుగా మాచర్ల
- ఆర్టీసీ ఎంక్వయిరీ.. 08813-231514

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు	: 94900 86600
తాళ్లపూడి	: 94410 87274
చాగల్లు	: 94404 15499

సినిమా గైడ్

కొవ్వూరు :	
గాయత్రి	గౌతమ్ నంద
అనన్య	ఫిదా
చాగల్లు :	
వెంకటకృష్ణ	గౌతమ్ నంద
వెంకట్రామా	ఫిదా

కదలని ‘ఆరికరేవుల’!


శిథిలావస్థకు చేరుకుంటున్న పైపులైన్లు

భూసేకరణ అడ్డంకితో నిలిచిన ఎత్తిపోతల పథకం పనులు.. నేటికీ స్పందించని అధికారులు

కొవ్వూరు మండలం ఆరికరేవుల గ్రామంలో చేపట్టిన ఎత్తిపోతల పథకం భూసేకరణ అడ్డంకితో నిలిచి పోయింది. 2006లో 15.26 కోట్ల రూపాయల వ్యయంతో కొవ్వూరు, తాళ్లపూడి, దేవరపల్లి మండలాల్లోని ఆరు గ్రామాల్లో 5 వేల ఎకరాలకు సాగు నీరందించేందుకు ఈ పథకం ప్రారంభించారు. 90శాతం పనులు పూర్తయినప్పటికీ పెనకనమెట్ట గ్రామం వద్ద రెండున్నర కిలోమీటర్లు భూసేకరణ అడ్డంకిగా నిలిచింది. దీంతో పనులు నిలిచి పోయాయి. దీంతో రెండున్నర కిలోమీటర్లు భూసేకరణ చేపట్టాలని అధికారులు భూసేకరణకు మంజూరు చేశారు. పెరిగిన ధరలు నేపథ్యంలో 2.60 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని గుర్తించి ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందించారు. దీనిపై రాష్ట్ర ఫైనాన్స్ కార్యదర్శి పథకం పూర్తిస్థాయిలో పూర్తవడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ప్రస్తుత ధరలకు అనుగుణంగా ఎనిమిదిన్నర కోట్ల రూపాయలతో ప్రభుత్వానికి నివేదికలు సమర్పించారు. పైపులైన్ కోసం తీసుకువచ్చిన పైపులు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. కుమారదేవం నుంచి పెనకనమెట్ట వరకు వేసిన పైపులైన్‌లు కొంత మంది దోచుకుంటున్నారంటూ కాంట్రాక్టర్ సైతం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సంఘటనలు ఉన్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. **- కొవ్వూరు**



పేదల సంక్షేమమే ధ్యేయం

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కె.ఎస్.జవహర్

కొవ్వూరు టౌన్ : పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కెఎస్.జవహర్ అన్నారు. బుధవారం స్థానిక లిటరరీ క్లబ్ కల్యాణ మండపంలో కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోకి దొంగ పార్టీలు, దొంగ నాయకులు వస్తున్నారు జాగ్రత్తగా ఉండాలన్నారు. వైసీపీ నాయకురాలు తానేటి వనిత, ఆమె తండ్రి టీడీపీలో ఎమ్మెల్యే పదవులు అనుభవించి నేడు ఆ పార్టీనే దూషించడం బాధాకరమన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 650కోట్ల రూపాయలతో అభివృద్ధి చేపట్టామని రాబోయే రోజుల్లో అన్ని గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఏర్పాటు చేస్తామన్నారు.

జగన్ వస్తున్నాడు జాగ్రత్త... వైసీపీ నాయకులు అవసరమైనప్పుడే ప్రజల్లోకి వస్తారని మంత్రి జవహర్ విమర్శించారు. 16నెలలు జైలులో ఉండి వచ్చిన జగన్ ఎప్పుడు బయట ఉంటారో.. ఎపుడు జైలుకు వెళతాడో తెలియదన్నారు. ప్రజలు అభివృద్ధికి పాటుపడుతున్న చంద్రబాబుకు అండదండలు అందించాలన్నారు. మునిసిపల్ చైర్‌పర్సన్ రాధారాణి మాట్లాడుతూ పట్టణంలో ప్రతీ నెలా 29 లక్షలు ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు పట్టణంలో 2 వేల 645 మందికి వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్‌లు అందించేవారని కొత్తగా 160 మందికి పింఛన్‌లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఎంపీడీవో ఎ.రాము మాట్లాడుతూ కొవ్వూరు మండలంలోని 16 గ్రామాలకు 6 వేల 800 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లు పంపిణీ చేశామని ఆగస్టు నెల నుంచి కొత్తగా 285 మందికి పింఛన్‌లు మంజూరయ్యాయన్నారు. అనంతరం మంత్రి జవహర్ లబ్దిదారులకు పింఛన్‌లు పంపిణీ చేశారు. పింఛన్‌లు తీసుకోవడానికి వచ్చిన వృద్ధులకు మునిసిపల్ రాధారాణి, సుబ్బరాయచౌదరి దంపతులు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సుబ్బరాయచౌదరి, జడ్పీటీసీ శ్రీదేవి, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ వేగి చిన్న, కాకర్ల బ్రహ్మాజీ, బూరుగుపల్లి రాఘవులు, గారపాటి వెంకటకృష్ణ, కమిషనర్ నాగేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.





ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను పంపిణీ చేస్తున్న మంత్రి జవహర్... కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు

కార్మికుల పట్ల నిర్లక్ష్యం విడనాడాలి

కొవ్వూరు : భవన నిర్మాణ కార్మికుల పట్ల కార్మిక శాఖాధికారులు నిర్లక్ష్య వైఖరి విడనాడాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సహాయక కార్మిక కమిషనర్ కార్యాలయం ఎదుట ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిర్మాణ రంగ కార్మికులు ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీ.రమణ మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ఎత్తి వేయాలని ప్రభుత్వం కుట్ర పన్నుతుందని విమర్శించారు. కొత్త కొత్త నిబంధనలు రూపొందించి కార్మికులకు సంక్షేమ పథకాలు అందకుండా నిర్వీర్యం చేస్తున్నారన్నారు. నిర్మాణ సంక్షేమ బోర్డులో ఉన్న 1600 కోట్ల రూపాయలు ఇతర కార్యక్రమాలకు తరలించడం బాధాకరమన్నారు. కొత్తగా నమోదైన నిర్మాణ కార్మికులకు కార్డులు అందించడం లేదని సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. ఏపీ సీఎల్‌సీ రాష్ట్ర కార్యదర్శి నంబూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ కార్మిక శాఖా కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంతో కార్మిక సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. అనంతరం కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వి.శేఖర్‌కు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సీహెచ్.రమేష్, పి.నాగేశ్వరరావు, ఆర్.సతీష్, నక్కా వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న ఐఎఫ్‌టీయూ కార్మికులు

కేఆర్‌సీ తహసీల్దార్‌గా పద్మావతి

కొవ్వూరు :కోనేరు రంగారావు కమిషన్ తహసీల్దార్‌గా పీవీబీఎల్. పద్మావతి బాధ్యతలు స్వీకరించారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో పద్మావతి బాధ్యతలు చేపట్టారు. పద్మావతి ఇప్పటి వరకు భీమడోలు తహసీల్దార్‌గా పని చేసి బదిలీపై కొవ్వూరు ఆర్డీవో కార్యాలయానికి వచ్చారు.

పోటీలో 15మంది అభ్యర్థులు

కొవ్వూరు టౌన్ : ది కొవ్వూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన పాలకవర్గం ఎన్నికలకు 15మంది అభ్యర్థులు పోటీలో నిలిచారని ఎన్నికల అధికారి అసిస్టెంట్ రిజిస్ట్రార్ పీఎస్‌వీఎస్ శివనాగరాజు తెలిపారు. బుధవారం స్థానిక అర్బన్ బ్యాంక్‌లో నామినేషన్‌ల పరిశీలన నిర్వహించారు. 11నియోజకవర్గాలకు సంబంధించి 15మంది అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్‌లు సక్రమంగా ఉన్నాయన్నారు. గురువారం సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్‌లు ఉపసంహరణకు గడువు కేటాయించామన్నారు. ఉపసంహరణ అనంతరం నియోజకవర్గాల్లో ఒక్క నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులను విజేతలుగా ప్రకటిస్తామన్నారు. అనంతరం అధికారుల ఆదేశాల మేరకు ఆఫీసు బ్యారర్ ఎన్నిక నిర్వహిస్తామని ఎన్నికల అధికారి శివనాగరాజు తెలిపారు.



ఐసీడీఎస్ పేరుతో ముద్రించిన అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన గుడ్లు

ఐసీడీఎస్ ముద్రతో వెరీ 'గుడ్డు'..!

తాళ్ళపూడి : అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే గుడ్లపై ఐసీడీఎస్ పేరు ముద్రించడం వెరీగుడ్ అని ప్రజలు అంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే గుడ్లు పక్కదారి పట్టకుండా ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నెల ప్రారంభం నుంచి ప్రీస్కూల్‌లో అటెండెన్స్, వారికి అమలు చేసే మధ్యాహ్న భోజనం, అలాగే గర్భిణులు, బాలింతలకు అందించే పౌష్టికాహారం సైతం ట్యాబ్‌లలో పొందుపర్చాల్సిన బాధ్యత ఆయా కేంద్రాల నిర్వాహకులపై ఆధారపడి ఉంది. ఈ మేరకు అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులకు ట్యాబ్‌లపై అవగాహన కల్పించడానికి మూడు దఫాలుగా శిక్షణ ఇచ్చారు. దీంతో కేంద్రాలకు సరఫరా చేసే ఆహార పదార్థాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదు. మండలంలో 55 అంగన్‌వాడీ కేంద్రాలకు గాను కొన్ని కేంద్రాలకు మాత్రమే గుడ్డు మీద ఐసీడీఎస్ ముద్రణతో సరఫరా చేశారు. కొన్ని కేంద్రాలకు పూర్వం మాదిరిగానే సరఫరా చేశారు. ఇక నుంచి అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే అన్ని పౌష్టికాహార పదార్థాలపై ఐసీడీఎస్ పేరుతో ముద్రించి సరఫరా చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



పింగళి వెంకయ్య జయంతి వేడుకను నిర్వహించిన విద్యార్థులు

పింగళి వెంకయ్యకు ఘన నివాళి

తాళ్ళపూడి : జాతీయ జెండా రూపొందించిన పింగళి వెంకయ్య దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని విజేత పబ్లిక్ హైస్కూల్ కరస్పాండెంట్ మోపిదేవి విజయలక్ష్మి అన్నారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి వేడుకను ప్రధానోపాధ్యాయుడు జేవీ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. 1021మార్చి 31న బెజవాడలో నిర్వహించిన జాతీయ కాంగ్రెస్ సమావేశంలో గాంధీజీ పింగళిని జాతీయ జెండాను నమూనాను కోరగా మూడు గంటల వ్యవధిలో జాతీయ పతాక చిత్రాన్ని ఆయన గాంధీజీకి అందజేశారని విద్యార్థులకు తెలియజేశారు. 1947 జూలై 22న మెవ్వన్నెల జెండాను రాజ్యసభ ఆమోదించిందన్నారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీ, కిరణ్, నర్సింహమూర్తి పాల్గొన్నారు.

డివైడర్‌పైకి దూసుకెళ్లిన బస్సు

తృటిలో తప్పిన పెనుప్రమాదం

పెరవలి : అన్నవరప్పాడు వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో మంగళవారం అర్ధరాత్రి జాతీ య రహదారిపై ఒక ప్రైవేటు బస్సు డివైడర్‌పైకి దూసుకెళ్లడంతో ఇద్దరు ప్రయాణికులకు స్వల్పగాయాలయ్యాయి. మితిమీరిన వేగంతో మరో బస్సు ఈ బస్సును తప్పించే క్రమంలో ఈ సంఘటన జరిగిందని స్థానికులు చెబుతున్నారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని ప్రయాణికులను వేరే బస్సుల్లో పంపించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకు న్నారు. తృటిలో పెనుప్రమాదం తప్పిందని ప్రయా ణికులు ఊపిరి పీల్చుకున్నారు.

తల్లి పాలే బిడ్డకు అమృతం

ఎంపీపీ కాసాని అనంతలక్ష్మి



పెద్దేవంలో తల్లిపాల వారోత్సవాల్లో మాట్లాడుతున్న ఎంపీపీ

పెద్దేవం(తాళ్ళపూడి) : ముర్రుపాలు శిశువులకు అమృతంలా పని చేస్తాయని ఎంపీపీ కాసాని అనంతలక్ష్మి అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు తప్పక తాగించాలన్నారు. తల్లిపాలతో పెరిగిన పిల్లలు జీవితాంతం ఆరోగ్యంగా ఉంటారన్నారు. కొంత మంది తల్లులు తమ శరీర సౌష్టవం కోసం శిశువులకు పాలు ఇవ్వకుండా అశ్రద్ధ చేస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయన్నారు. సర్వే ఆధారంగా కేవలం 41.6 శాతం మంది తల్లులు మాత్రమే ముర్రు పాలు పట్టిస్తున్నారన్నారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా పెద్దేవం గ్రామపంచాయతీ కార్యాలయంలో మలకపల్లి సెక్టారు సూపరువైజరు ఆశారోహిణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ, జడ్పీటీసీ క్రైగాల మంగాభవాని పాల్గొన్నారు. అనంతరం అవగాహన ర్యాలీని ప్రారంభించారు. అనంతరం సూపరువైజర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణులకు, కౌమారదశలో బాలికలకు తల్లిపాల ఆవశ్యకతను తెలియజేయాలన్నారు. తల్లిపాలు వృద్ధి చెందడానికి శిశువు అనారోగ్యాల బారిన పడకుండా ఉండడానికి ప్రతీ రోజు ఆరు నెలలు పాటు విధిగా బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. అనంతరం బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ కొయ్యా లక్ష్మీకాంతం, హెల్త్ సూపర్‌వైజరు శ్రీనివాసరాజు, ఎంపీహెచ్ఈఓ ఎన్వీ.శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల విశిష్టతపై అవగాహన

ఉండ్రాజవరం : ఉండ్రాజవరంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహిం చారు. సూపర్‌వైజర్ విజయలక్ష్మి మాట్లాడు తూ తల్లిపాల వల్ల బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి తల్లిపాలు తాగించేలా తల్లులు అలవాటు చేసుకోవాలన్నారు. తల్లిపాల వల్ల బిడ్డకు కలిగే ప్రయోజనాల గురించి ఆమె వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నేడు కొత్త పింఛన్ల అందజేత

ఉండ్రాజవరం : ఉండ్రాజవరం హై స్కూల్ ఆవరణలో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు మండలంలో మంజూరైన కొత్త పింఛన్‌లను బూరుగుపల్లి శేషారావు పంపిణీ చేస్తారని ఎంపీడీవో బి.వీరాస్వామి చెప్పారు. మండలంలోని 15 గ్రామాల్లో 952 కొత్త పింఛన్‌లు వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ పింఛన్లను ఎమ్మెల్యే శేషారావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేస్తారన్నారు. మండలంలోని లబ్ధిదారులంతా ఉండ్రాజవరం రావాలని ఆయన కోరారు.

రెండో రోజూ ఎంఆర్ టీకా

ఉండ్రాజవరం : మండలంలో రెండవ రోజు బుధవారం విద్యార్థులకు రుబెల్లా టీకా వేశారు. పాఠశాలలో మండల వైద్యాధికారి ఏహెచ్ విజయకుమారి ఆధ్వర్యంలో విద్యార్థులకు టీకా వేయించారు. తల్లిదండ్రులు తొమ్మిది నెలల నుండి 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఈ టీకా వేయించాలని విజయకుమారి సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కె.గంగాధరనాయుడు, సీహెచ్ ఎన్ ఏసు మేరి, సూపర్‌వైజరు బ్యాగేశ్వ రరావు, శ్రీనివాస్, ఏఎన్ఎంలు, ఆశ కార్య కర్తలు పాల్గొన్నారు.

చాగల్లులో భారీ వర్షం

చాగల్లు : మండలంలో బుధవారం ఉదయం భారీ వర్షం కురిసింది. సుమారు గంట సేపు కుండపోతగా వర్షం కురుస్తూనే ఉంది. రోడ్లు, డ్రెయిన్లు జలమయమయ్యాయి. పల్లపు ప్రాంతాల్లో వర్షం నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడ్డారు. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. వారం రోజులుగా వర్షాలు లేక తీవ్ర ఎండలు, విపరీతమైన ఉక్కపోతలతో ఇబ్బంది పడిన భారీ వర్షంతో సేద తీరారు. రైతులకు ప్రస్తుతం కురిసిన వర్షం చాలా ఉపయోగకరమని వరి చేలకు మేలు చేస్తుందని అంటున్నారు. ఉద్యానవన పంటలకు కూడ ఉపయోగమేనని అంటున్నారు.



తాడిపర్రులో వాటర్‌ప్లాంట్ పనితీరును పరిశీలిస్తున్న ఏఈ సూర్యనారాయణరాజు

'చెత్తను రోడ్లపక్కన వేయవద్దు'

ఉండ్రాజవరం : గ్రామాల్లో చెత్తను రోడ్డుపక్క వేయవద్దని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సూర్యనారాయణ రాజు సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో రక్షిత మంచి నీటి పథకాల నిర్వహణ, పనితీరు, పారిశుద్ధ్యం, డ్రెయిన్ల పనితీరును ఆయన పరిశీలించారు. తాడిపర్రులో ఆయన సిబ్బందితో మాట్లాడుతూ తాగునీటి పథకాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. డ్రెయిన్లలో సిల్టును తొలగించాలని సూచించారు. స్థానికంగా నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్ పనితీరును పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పొలం గట్లపై గడ్డి పీకేయండి

చాగల్లు : ప్రస్తుతం వరి పిలకలు వేసే దశలో ఉన్నదని, ఈ దశలో పొలం గట్లపై గడ్డి లేకుండా చూసుకోవాలని వ్యవసాయ అధికారి కే ఏసుబాబు అన్నారు. మండలంలోని కలవలపల్లి, దారవరం గ్రామాల్లో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం జరిగింది. వ్యవసాయ అధికారి కే.ఏసుబాబు, ఇతర సిబ్బంది క్షేత్ర ప్రదర్శన చేసిన అనంతరం రైతులతో మాట్లాడారు. వరి చేల గట్లపై కలుపు గడ్డి ఉంటే పొడ తెగులు, అగ్గి తెగులు వచ్చే అవకాశం ఉందని గడ్డి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాండం తొలిచే పురుగు, ఆకుముడత తెగుళ్లను నివారించవచ్చునన్నారు. తొలి దశలో సస్య రక్షణ కోసం పురుగు మందులు వాడకూడదని దీని వల్ల మిత్ర పురుగులు నశించకుండా ఉండి అనేక తెగుళ్ల నుంచి రక్షణ పొందవచ్చునని అన్నారు. కార్యక్రమంలో ఎంపీఏఓ పద్మావతి, ఎంపీఈవో రేవతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



కలవలపల్లిలో పొలం కార్యక్రమం దృశ్యం

పీహెచ్‌సీకి వాటర్ ఫిల్టర్ బహూకరణ

పెరవలి : కానూరు పీహెచ్‌సీలో బుధవారం వాటర్ ఫిల్టర్ యూనిట్‌ను ప్రారంభించారు. కానూరు అగ్రహారానికి చెందిన మాజీ సర్పంచ్ దాసం మాణిక్యం రూ.20వేల విలువైన వాటర్ ఫిల్టర్ అందజేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండలాధ్యక్షుడు శిరిగినీడి శేషగిరిరావు మాట్లాడుతూ సురక్షితమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ఫిల్టర్ అందజేయడం అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల సెక్రటరీ ఏడిద సత్యనారాయణ, ట్రెజరర్ పాలా వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ మెంబర్‌లు ఎం.రామకృష్ణ, కె.రామకృష్ణ, ఎస్.రామకృష్ణ, సి.హెచ్.రాఘవులు, పీహెచ్‌సీ వైద్యులు లావణ్య, యశోద పాల్గొన్నారు.



వాటర్‌ఫిల్టర్ యూనిట్‌ను ప్రారంభిస్తున్నదృశ్యం

ఉపాధి సిబ్బందితో ఎంపీడీవో సమీక్ష

పెరవలి : మండల పరిష త్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీవో ఎస్వీవీ రాజేశ్వరరావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్లపక్కన శుభ్రం చేయించి మొక్కలు నాటించాలన్నారు. కాల్వల్లో గుర్రపు డెక్కలను తొలగించి రైతులకు సాగునీరు అందేలా కృషి చేయాలన్నారు. బ్యాంకు ఖాతాల్లో సొమ్ములు జమకాని కార్మికులు ఖాతాకు ఆధార్‌కార్డును అనుసంధానం చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎం.సత్యనారాయణ, నరేష్, బాబూరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రమాదానికి కారణమైన ప్రవేటు బస్సు



ఉద్యోగి స్వరం



పని ఒత్తిడి తగ్గించాలి

ఖాసిం సాహెబ్, కార్యదర్శుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు

2002లో కార్యదర్శుల వ్యవస్థ ఏర్పడింది. నాడు ఒక పంచాయతీకి ఒకే కార్యదర్శి ఉండేవాడు.. నేడు ఒక్కో కార్యదర్శికి మూడు నుంచి ఐదు పంచాయతీలు కేటాయిస్తున్నారు. వ్యవస్థ ఏర్పడినపుడు కార్యదర్శికి 64 బాధ్యతలను నిర్వహించేవారు. ప్రస్తుతం కార్యదర్శులపై పని ఒత్తిడి రెట్టింపయ్యింది.. ఖాళీగా ఉన్న కార్యదర్శుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ప్రస్తుతం ఉన్న సిబ్బందిపై ఒత్తిడిని తగ్గించాలి.

● నిడదవోలు రూరల్

రేపు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

సమిశ్రగూడెం(నిడదవోలు రూరల్) : ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకంలో భాగంగా కొత్తగా మంజూరైన 286 మంది పింఛన్లను శుక్రవారం లబ్ధిదారులకు అందజేయనున్నారు. సమిశ్రగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 3గంటలకు పంపిణీ చేస్తామని మండలాభివృద్ధి అధికారి అబ్బిరి ఆంజనేయులు బుధవారం తెలిపారు.

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	వాసుకి
గణపతి	గౌతమ్‌నంద
రాధాకృష్ణ	ఫిదా

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం : వైద్యుడు శ్రీకాంత్

తాడిమళ్ల(నిడదవోలు రూరల్) : తల్లిపాలు బిడ్డకు వ్యాధినిరోధక శక్తిని పెంపొందిస్తాయని వైద్యుడు శ్రీకాంత్ తెలిపారు. మండలంలోని తాడిమళ్ల ఆర్యవైశ్య కల్యాణ మండపంలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణులు, బాలింతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు బిడ్డకు పట్టాలని అన్నారు. తల్లిపాల నుంచి బిడ్డకు కావాల్సిన పోషకాలు సమృద్ధిగా అందుతాయన్నారు. బిడ్డకు పాలివ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ దూరమవుతుందన్నారు. తప్పనిసరిగా బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టాలని శ్రీకాంత్ తెలిపారు. బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటూ బిడ్డకు తగినన్ని పాలు అందేలా చూసుకోవాలి. కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బలక్ష్మీ భరణి, కె.సుందరమణి, సూపర్‌వైజర్ లక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్తలు విజయలక్ష్మీ, మాధవీ కుమారి, మణి, మోహినీ దేవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పిస్తున్న శ్రీకాంత్

కేసుల పరిష్కారంలో న్యాయ వాదుల సహకారం సంతృప్తికరం

నిడదవోలు : సివిల్, క్రిమినల్ కేసుల పరిష్కారంలో నిడదవోలు న్యాయవాదుల సహకారం సంతృప్తికరంగా ఉందని నిడదవోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వై.శ్రీలక్ష్మి అన్నారు. నిడదవోలులో కోర్టు ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బార్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.మంగయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జడ్జి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు న్యాయ విజ్ఞానంపై అవగాహన కలిగించాలన్నారు. అనంతరం కోర్టు ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సి.హెచ్.విజయ్‌కుమార్, ఎం.అర్జునుడు, మాజీ ఏపీపీ కర్రి వెంకటరమణ, సీనియర్ న్యాయవాదులు ఎం.రవికుమార్, వి.లక్ష్మణరావు, సి.హెచ్.సుబ్బారావు, వి.ప్రభాకర్, కోర్టు సూపరింటెండెంట్ మల్లీశ్వరి, గంగరాజు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వై.శ్రీలక్ష్మి



మొక్క నాటుతున్న జడ్జి శ్రీలక్ష్మి

నేషనల్ మజ్దూర్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నిడదవోలు : నిడదవోలులోని ఏపీఎస్ ఆర్టీసీ డిపోలో నేషనల్ మజ్దూర్ యూనియన్ డిపో విస్తృత స్థాయి సమావేశాన్ని మునిసిపల్ బీసీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు.ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి.రాము, డిపో కార్యదర్శిగా ఆర్.వి.రావు, గ్యారేజ్ కార్యదర్శిగా వై.వి.గాంధీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని నేషనల్ మజ్దూర్ యూనియన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జోనల్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మారెడ్డి, సత్యనారాయణ రీజనల్ కార్యదర్శి ఆలపాటి సూర్యచంద్రరావు, అమర సురేష్ బాబు, శ్రీనివాస్, షరీఫ్, సత్యవతి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు



పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు

‘గాంధీజీ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలి’

నిడదవోలు : మహాత్మా గాంధీ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని నరసాపురం గాంధీ అధ్యాయన కేంద్రం సమన్వయ కర్త ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం నిడదవోలులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గాంధీ అధ్యాయన పాఠ్య ప్రణాళిక స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కళాశాల ప్రిన్సిపల్ ఎం.వి.ఎస్.శర్మ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా గాంధీ అధ్యాయన కేంద్రం సమన్వయ కర్త ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గాంధీ అధ్యాయనం నేటి యువతకు చాల అవసరమని అన్నారు. పట్టణంలో విద్యార్థులు గాంధీ అధ్యాయనంపై కోర్సును పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఈ కోర్సులో అత్యధిక మార్కులు సాధించిన ఎస్వీడీ కళాశాల విద్యార్థిని డి.అనంతలక్ష్మిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో నరసాపురం వైఎం విద్యా సంస్థల ట్రెజరర్ డాక్టర్ వై.గోపాలకృష్ణమూర్తి, అధ్యాపకులు సుబ్రహ్మణ్యం, అయినపర్తి మురళీ కృష్ణ, న్యాయవాది వెంకాయమ్మ, కోర్సు నిర్వాహకులు వీర్ల సతీష్ కుమార్, రాగు శివయ్య, శింగంపల్లి జగదీష్ బాబు, బొర్రా దుర్గా మహేష్ పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థినీ విద్యార్థులు

ఆంగ్లంపై అవగాహనకు క్లబ్‌ల ఏర్పాటు

నిడదవోలు : విద్యార్థినీ, విద్యార్థుల్లో సృజనాత్మకత, భాషపై జ్ఞానం పెంచేందుకు ఇంగ్లీష్ క్లబ్‌ల ద్వారా ఎంతో కృషి చేస్తున్నామని రవీంద్ర భారతి పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.పద్మజా రాణి అన్నారు. బుధవారం నిడదవోలులోని రవీంద్ర భారతి పాఠశాలలో ఇంగ్లీష్ క్లబ్ మాసోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర భారతి పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. పద్మజా రాణి మాట్లాడుతూ విద్యార్థుల కోసం కొత్తగా ప్రవేశపెట్టిన సీసీఈ మోడల్ ఆధారంగా పాఠ్య భాగాలను సులువుగా అర్థం చేసుకుంటారనే ఉద్దేశంతో ఇంగ్లీష్ క్లబ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. ఆంగ్ల భాషలో విశేష ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల విలీనం సరికాదు

నిడదవోలు : నిడదవోలులోని 23 అంగన్‌వాడీ కేంద్రాలను ఒకే కేంద్రంగా విలీనం చేయడం సరికాదని సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. విలీనాన్ని వ్యతిరేకిస్తూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి మునిసిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జి.మమత, బి.కరుణకుమారి, కె.పద్మావతి, ఎం.వి. ఎల్.సుజాత, ఎస్.కె.జరీనా, ఎస్వీ రమణమ్మ, యూనియన్ గౌరవాధ్యక్షుడు జువ్వల రాంబాబు పాల్గొన్నారు.

కోటసత్తెమ్మను దర్శించుకున్న మంత్రి పైడికొండల

నిడదవోలు : మండలం తిమ్మరాజు పాలెంలోని కోట సత్తెమ్మ ఆలయంలో జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన మంత్రి పైడికొండల మాణిక్యాలరావు బుధవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా మంత్రికి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న మంత్రికి పండితులు ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



పరామర్శిస్తున్న ఆళ్ల నాని

బాధిత కుటుంబాలకు ఆళ్ల నాని పరామర్శ

నిడదవోలు : కౌన్సిలర్ కఠారి నైటింగేల్ పార్టీకి ఎనలేని సేవలందించారని, ఆమె మృతి పార్టీకి తీరని లోటని వైసీపీ ఎమ్మెల్సీ ఆళ్ల నాని అన్నారు. బుధవారం నిడదవోలులో కఠారి నైటింగేల్ నివాసంలో ఆమె కుటుంబ సభ్యులను ఆళ్ల నాని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అభివృద్ధికి కఠారి నైటింగేల్ ఎంతో కృషి చేశారన్నారు. అలాగే తిమ్మరాజుపాలెంలో సర్పంచ్ బనిడి సత్యవతి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఆయన వెంట పట్టణాధ్యక్షుడు మద్దిపాటి ఫణీంద్ర, కార్యదర్శి గాజుల రంగారావు, పెంటపాటి ప్రసాద్, షేక్ చాన్‌బాషా, పువ్వుల రతీదేవి, ఉసురుమర్తి సరస్వతి, యలగాడ బాలరాజు, ఆరుగొల్లు వెంకటేశ్వర్లు, గంటా శ్రీనివాసరావు, ఎం.డి.అస్లాం ఉన్నారు.

కార్పొరేషన్ రుణాలకు 152 దరఖాస్తుల స్వీకరణ

పెరవలి : 2015-16 కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు గడువు గత నెల 31తో గడువు ముగిసిందని ఎంపీడీవో ఎస్టీవీ రాజేశ్వరరావు తెలిపారు. అప్పటి వరకు 152 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఎస్సీ70, ఎస్టీ 2, బీసీ 46, కాపు 34, ముస్లింలు 2 దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.



ఉద్యోగి స్వరం



279 జీవోను రద్దు చేయాలి

టి.సత్యనారాయణ, సీఐటీయూ నాయకుడు

"మునిసిపల్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇబ్బందికరంగా ఉన్న *279* జీవోను ప్రభుత్వం రద్దు చేయాలి. లేని పక్షంలో వేలాది మంది కార్మికులు, వర్కర్లు రోడ్డున పడే ప్రమాదం ఉంది. కాంట్రాక్టు ఉద్యోగుల్ని తొలగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. దీనివల్ల ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేస్తున్న సిబ్బంది జీవనోపాధిని కోల్పోయే ప్రమాదం ఉంది. అధికారంలోకి వస్తే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు తొలగించేందుకు ప్రయత్నించడం దారుణం."

● నరసాపురం రూరల్

కంపు కొడుతున్న గ్రామాలు

- పూర్తికాని కంపోస్టు యార్డులు
- గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే..



నరసాపురం అర్బన్ : కంపోస్టు యార్డుల ప్రక్రియ పూర్తి కాకపోవడంతో గ్రామాల్లో రోడ్ల పక్కన చెత్త ఎక్కడపడితే అక్కడే దర్శనమిస్తోంది. చెత్త తరలించే మార్గం లేకపోవడంతో మండలంలోని 28 గ్రామాలు కంపుకొడుతున్నాయి. అయితే అధికారులు చెబుతున్న ప్రకారం కొప్పర్రు, చిట్టవరం యార్డులు ప్రారంభమయ్యాయని చెబుతున్నా ఆ గ్రామాల్లో కూడా చెత్త సమస్యకు చెక్ పడలేదు. వర్షాకాలం కావడంతో చెత్త పెరిగి దోమల విజృంభిస్తున్నాయి. దీంతో గ్రామీణులు రోగాల బారిన పడుతూ ప్రైవేటు ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. బియ్యపుతిప్ప, పాత నవరసపురం, లిఖితపూడి, రుస్తుంబాదా గ్రామాల్లో కంపోస్టు యార్డుల కోసం కేటాయించిన స్థలాలు వివాదాల్లో పడ్డాయి. లిఖితపూడి స్థల వివాదం పరిష్కారం కోసం ఈవోపీ ఆర్‌డీ వీరవెంకన్న చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు. ఇటీవలే కొలిక్కి వస్తున్నట్టు ఎంపీడీవో కన్నమనాయుడు తెలిపారు.



లిఖితపూడిలో రోడ్డు పక్కన..

ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నాం..




రాజాపు కాంతారావు, కొత్త కాలనీ, సరిపల్లి

పేరుకుపోయిన చెత్తను తీయడం లేదు. నెలల తరబడి రోడ్డు పక్కనే టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఇంటిల్లిపాది ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నాం. వెంటనే చెత్త సమస్యను పరిష్కరించాలి.

ఈ వారంలో అన్నీ పరిష్కరిస్తాం...

◆ **కె.కన్నమనాయుడు, ఎంపీడీవో**



ఇప్పటికే కొప్పర్రు, చిట్టవరం పంచాయతీల పరిధిలో కంపోస్టు యార్డులు, తడిపొడి చెత్తల విభజన కొనసాగుతోంది. కొన్ని గ్రామ పంచాయతీల యార్డులు స్థలవివాదాన్ని ఎదుర్కొంటున్నాయి. త్వరలోనే అన్ని సమస్యలూ పరిష్కరించి... ఒక్క వారంలో 28 గ్రా మాల్లోని కంపోస్టు యార్డులూ నడిపించగలం.

జనసేనకు నాయకుడెవ్వరో....?

బరిలో నలుగురు పోటీ

నరసాపురం : జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన ప్రకటన ఆపార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. అక్టోబర్ నుంచి జనంలోకి వస్తానంటూ చెప్పడంతో తీరంలోని ఆ పార్టీ నాయకులు, ఇటు పవన్ అభిమానుల్లో కొత్త ఆశలు చిగురింపజేశాయి. జనసేన పార్టీ ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఏ నియోజకవర్గంలో కమిటీలు ఏర్పాటు జరగలేదు. దీంతో పార్టీ కార్యక్రమాలన్నీ అభిమానుల చేతుల మీదుగానే సాగిపోతున్నాయి. ఇప్పటి వరకు ఆపార్టీకి ఒక నాయకుడంటూ ఎవరూ లేరు. దీంతో అభిమానులే అన్నీ తామై నడిపించారు. నరసాపురం, మొగల్తూరు మండలాలతో పాటు పట్టణంలో మెగా ఫ్యామిలీకి భారీగా ఫాలోయింగ్ ఉంది. ప్రధాన పార్టీల్లో చాలామంది నాయకులు పవన్ అభిమానులే. వీరంతా పవన్ అభిమానులు చేపట్టే కార్యక్రమాల్లో కూడా పాల్పంచుకుంటున్నారు. వీరిలో ఇద్దరు వైద్యులతో పాటు ఒక టీడీపీ నాయకుడు, మరో కౌన్సిలర్ ఉన్నారు. ఇప్పటి వరకు అభిమానులు చేపడుతున్న అన్ని కార్యక్రమాలకు తెర వెనుక నుంచి అండదండలు అందిస్తూ వస్తున్నారు. పవన్ క్రియాశీలకంగా రాజకీయాల్లోకి వస్తే వీరు బాధ్యతలను భుజస్కంధాలపై వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే పార్టీ అధినేత వీరిలో ఎవరికి బాధ్యతలు అప్పగిస్తారోన్నది కూడా తేలాల్సి ఉంది. ఏది ఏమైన్నప్పటికీ జనసేన అధినేత పవన్ జనంలోకి వస్తానంటూ చేసిన ప్రకటన ఆపార్టీ శ్రేణులతో పాటు తీర ప్రాంతంలో పెద్ద చర్చనీయాంశమైంది.

మండలంలో భారీ వర్షం

నేల కూలిన వృక్షాలు

పాలకొల్లు రోడ్డు (నరసాపురం అర్బన్) : భారీ వర్షం... గాలులకు మండలంలో కొన్ని ప్రాంతాల్లో వృక్షాలు కూలాయి. బుధవారం ఉదయం కురిసిన వర్షం, గాలులకు పాల కొల్లు రోడ్డులో పద్మశ్రీ కాలనీ సమీపంలో ఓ భారీ వర్షం కూలింది. దీంతో మూడు గంటల పాటు ట్రాఫిక్ స్తంభించింది. రోడ్లు భవనాల శాఖ కల్పించుకుని కూలీలతో చెట్టు కొమ్మల్ని నరికించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం తొలగింది. అప్పటి వరకు బారులు తీరిన వాహనాలు ఒక్కక్కటిగా క్లియర్ అయ్యాయి.



పాలకొల్లు రోడ్డులో కూలిన చెట్టు

ఇంజనీరింగ్ విద్యార్థికి వీహెచ్‌పీ ఆర్థిక సాయం



విద్యార్థికి ఆర్థిక సాయం అందిస్తున్న వీహెచ్‌పీ నాయకులు

నరసాపురం టౌన్ : స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్న అశోక్ అనే పేద విద్యార్థికి వీహెచ్‌పీ బాసటగా నిలిచింది. జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన అశోక్ మెరిట్ విద్యార్థి, ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో మంచి మార్కులు సాధించారు. అతని స్థితిగతులు తెలుసుకున్న వీహెచ్‌పీ అశోక్‌ను ప్రోత్సహించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేపీపాలెం గ్రామానికి చెందిన కాంట్రాక్టు అందే కాశీని సంప్రదించగా రూ.10 వేలు ఆర్థికసాయం అందించేందుకు ముందుకొచ్చారు. ఈ మొత్తాన్ని బుధవారం వీహెచ్‌పీ నాయకులు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, ఉలసి నాగేంద్రప్రసాద్, కటకంశెట్టి నాగేంద్రల ఆధ్వర్యంలో అశోక్‌కు ఆర్థికక సాయం చేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు జి.సాగర్, ఎ.చిన్ని, సీ ప్రసాద్, పాలంకి విశ్వనాథశాస్త్రి, వెంకటేశ్వరావు, పెద్దిరాజు, ఎం.తాతాజీ పాల్గొన్నారు.

850 హెక్టార్లలో ఈ-క్రాప్

నరసాపురం టౌన్ : మండలంలోని 850 హెక్టార్లలో ఈ-క్రాప్ నమోదు చేసినట్టు ఏవో డాక్టర్ రహీమ్ తెలిపారు. ఇంకా 8వేల హెక్టర్లలో ఈ-క్రాప్ విధానాన్ని చేయాల్సి ఉందన్నారు. ఈనెలాఖరు నాటికి ఈ విధానాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పంట ఫొటో, సాగు, రైతు, సర్వే నెంబర్ తదితర విషయాలను ఈ-క్రాప్‌లో నమోదు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 4 గ్రామాల్లో ఈప్రక్రియ పూర్తయిందన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్లు విధిగా వేయించాలి

ఆస్పత్రి కమిటీ చైర్మన్ పటేల్‌నాయుడు

నరసాపురం టౌన్ : ఎంఆర్ వ్యాక్సిన్‌ను పిల్లలకు విధిగా తల్లితండ్రులు వేయించాలని ఆస్పత్రి కమిటీ చైర్మన్ బండారు పటేల్‌నాయుడు అన్నారు. రుస్తుంబాద ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం దీనిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ టీకాలను వేయించడం వల్ల రెండు వ్యాధులను నివారించవచ్చన్నారు. వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల ఎటువంటి అనర్థాలు ఉండవన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ త్రిమూర్తులు, డాక్టర్ రాంబాబు, డైరెక్టర్లు వట్టిప్రోలు సతీష్, పెమ్మాడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ ఎత్తివేసే యోచన విరమించుకోవాలి

సీపీఐ డిమాండ్

నరసాపురం టౌన్ : గ్యాస్ సిలిండర్‌పై ఇస్తున్న సబ్సిడీని ఎత్తివేయాలని కేంద్రం యోచించడం సరికాదని, ఈ ఆలోచనను తక్షణం విరమించుకోవాలని సీపీఐ డిమాండ్ చేసింది. పట్టణంలోని విజయక్రాంతి భవనంలో బుధవారం పార్టీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర నాయకుడు నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ గ్యాస్‌పై సబ్సిడీని తొలగిస్తే పేదలపై పెనుభారం పడుతుందన్నారు. ఈ అలోచనను విరమించుకోని పక్షంలో పార్టీ తరుపున ఉద్యమిస్తామని హెచ్చరించింది. పార్టీ నాయకులు నెక్కంటి సుబ్బారావు, ఆరేటి మృత్యుంయరావు, నెక్కంటి క్రాంతికుమార్, లాల్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతి పత్రం

నరసాపురం టౌన్ : అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రైవేట్ యాజమాన్యాల పెత్తనం సరికాదని సీఐటీయూ విమర్శించింది. దీనిపై బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, కమిషనర్ రమణకు కలసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు టి.సత్యనారాయణ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలపై నారాయణ విద్యా సంస్థలు, ఇతర ప్రైవేట్ వ్యక్తులు పెత్తనం ఆపాలన్నారు. లేని పక్షంలో అంగన్ కేంద్రాలు నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో కె.నీలిమ, మీనాకుమారి, నాగమణి, చిట్టిబాబు, మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

90 శాతం శేషావతారం కాల్వ పనులు పూర్తి

ఇరిగేషన్ డీఈ వెంకట నారాయణ

నరసాపురం టౌన్ : తీర ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించాలన్న లక్ష్యంతో చేపట్టిన శేషావతారం పంట కాల్వ ఆధునికీకరణ పనులు 90 శాతం పూర్తయినట్టు ఇరిగేషన్ డీఈ వెంకట నారాయణ తెలిపారు. ఇంకా కొన్ని చోట్ల కల్వర్టులు నిర్మించాల్సి ఉందన్నారు. వర్షాలు కారణంగా పనులు పెండింగ్ పడ్డాయన్నారు. ఈనెలాఖరు నాటికి వీటిని పూర్తి చేస్తామన్నారు. నూరుశాతం పనులు పూర్తయితే శివారు ప్రాంతాలకు పుష్కలంగా నీరందుతుందన్నారు.

ఉపాధి కూలీలకు ఆధార్‌సీడింగ్

నరసాపురం టౌన్ : ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలను ఆధార్ సీడింగ్ చేస్తున్నట్టు ఎంపీడీవో కన్నమనాయుడు తెలిపారు. బ్యాంకు ఖాతాలకు సరైన ఆధారాలు చూపించపోవడం వల్ల చాలామంది కార్మికులకు వేతనాలు ఖాతాల్లో జమ కావడం లేదన్నారు. దీనిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో గ్రామాల్లో సర్వే చేసి కూలీల బ్యాంకు వివరాలను ఆధార్ సీడింగ్ చేస్తున్నామన్నారు. దీనివల్ల పెండింగ్‌లో ఉన్న సొమ్ము తక్షణం లబ్ధిదారుల ఖాతాల్లో చేరుతుందన్నారు. ఎవరైన కూలీలు ఆధార్ సీడింగ్ చేయని పక్షంలో గ్రామ కార్యదర్శుల్ని సంప్రదించాలన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం	: 99854 08990
,, రూరల్	: 80087 07494
నరసాపురం అర్బన్	: 9491018919
మొగల్తూరు	: 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	గౌతమ్‌నంద
రాజరాజేశ్వరి	మాయామాల్
కనకదుర్గ	ఫిదా

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	ఫిదా
శ్రీదేవి జానకి మినీ	గౌతమ్‌నంద



ఉద్యోగి స్వరం



భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి

టి. బాలకృష్ణ, ఈవో,
అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి దేవస్థానం,
పాలకొల్లు

“ పాలకొల్లు పట్టణంలోని శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామివారి దేవస్థానం వైష్ణవ సాంప్రదాయంతో ప్రసిద్ధి చెందింది. ఆలయానికి భూములు, షాపులు, హుండీలు, పూజా టిక్కెట్లు ద్వారా ఏడాదికి సుమారుగా రూ. 10లక్షలు ఆదాయం సమకూరుతుంది. ఆలయంలో ధనుర్మాసం నెలరోజులు ప్రత్యేక కార్యక్రమాలు, తిరుప్పావై ప్రవచనాలు, ముక్కోటికి 5 రోజులు ప్రత్యేక కార్యక్రమాలు, స్వామివారి పవిత్రోత్సవాలు, బ్రహ్మోత్సవాలు భక్తుల సహకారంతో నిర్వహిస్తాం. ”

● పాలకొల్లు అర్బన్

పాడైన ట్రాక్టర్ల విక్రయ టెండర్‌పై రగడ

డిసెంట్ ఇచ్చిన ప్రతిపక్ష నాయకుడు తాతాజీ

శ్మశానవాటిక స్నానఘట్టం వద్ద కుటుంబాన్ని తరలించాలంటూ స్వపక్ష కౌన్సిలర్ బైఠాయింపు

అందరికీ ఇల్లు పథకంలో పేదలకు స్థలమే కేటాయించాలన్న ప్రతిపక్షం-కుదరదన్న చైర్మన్

చైర్మన్‌కు వ్యతిరేకంగా విపక్షం నినాదాలు



కమిషనర్ పోడియం వద్ద బైఠాయించిన టీడీపీ కౌన్సిలర్ జీవీ

పాలకొల్లు టౌన్: అజెండాలో 42వ అంశానికి ప్రతిపక్ష నాయకుడు యడ్ల తాతాజీ డిసెంట్ ఇచ్చారు. శ్మశాన వాటిక వద్ద సమస్యను పరిష్కరించాలని కోరుతూ టీడీపీ కౌన్సిలర్ గండేటి వెంకటేశ్వరరావు (జివి) చైర్మన్ పోడియం వద్ద బైఠాయించారు.

బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ వల్లభు నారాయణమూర్తి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత చైర్మన్ నారాయణమూర్తి మాట్లాడుతూ అజెండాలోని అంశాలలో సిబ్బంది జీతాలు, మున్సిపల్ అతిథి గృహం, హిందూ శ్మశాన వాటికలకు చెందిన అంశాలు ఉన్నాయని వాటిని పరిశీలించి సభ్యులు అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. అజెండాలోని 43 అంశాలను చర్చించగా వాటిలో 42వ అంశం అయిన కార్యాలయ ఆవరణలో పాడుబడిన ట్రాక్టర్లు, ఇనుప సామాన్లు టెండరు ప్రక్రియపై అతి తక్కువ విలువకు టెండరు నమోదు కావడంపై ప్రతిపక్ష నాయకుడు యడ్ల తాతాజీ అభ్యంతరాన్ని లేవనెత్తి డిసెంట్ ఇచ్చారు. మిగిలిన అంశాలను చర్చించి ఆమోదించారు.

అనంతరం జీరో అవర్‌లో మున్సిపల్ కౌన్సిలర్ గండేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హిందూ శ్మశాన వాటిక వద్ద కేంద్ర మాజీ మంత్రి దాసరి నారాయణరావు ఆర్థిక సహకారంతో నిర్మించిన స్నానఘట్టం వద్ద ఉంటున్న కుటుంబం వల్ల మృతదేహంతో వచ్చినవారు స్నానాలు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చైర్మన్ పోడియం వద్ద బైఠాయించారు. ఇందుకు స్పందించిన కమిషనర్ జవాబు ఇస్తూ తప్పని సరిగా కుటుంబాన్ని అక్కడ నుంచి తొలగిస్తామని అవసరమైతే పోలీసు కేసు పెడతామని సమాధాన పరిచారు.

అనంతరం ప్రతిపక్ష నాయకుడు యడ్ల తాతాజీ, కౌన్సిలర్ ఉమాశైలజ మాట్లాడుతూ అందరికీ ఇల్లు పథకంలో అత్యంత పేదవారు దరఖాస్తు చేసుకుంటారని వారు బ్యాంక్ రుణం పేరుతో నెలకు రూ. 3 వేలు చెల్లించడం సాధ్యం కాదని, పట్టాలు ఇచ్చినవారికి వారు కోరినట్లుగా స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై చైర్మన్ నారాయణమూర్తి మాట్లాడుతూ ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశమని తాము చేయగలిగినది ఏమీ లేదని బ్యాంక్ రుణం తీసుకున్న తరువాత తీర్చాల్సిన బాధ్యత ఉంటుందని, తీర్చలేనివారు ఇంటికి దరఖాస్తు చేసుకోవడం మానేయవచ్చునని తెలుపుతూ సమావేశం ముగిసినట్లు ప్రకటించడంతో తాతాజీ నాయకత్వంలో మిగిలిన ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు తలుపునకు అడ్డుగా బైఠాయించారు. దీంతో మరో ద్వారం గుండా చైర్మన్ బయటకు వెళ్ళిపోవడంతో పారిపోతున్న చైర్మన్ డౌన్‌డౌన్ అంటూ కొంత సేపు నినాదాలు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యుడు మహ్మద్‌జానీ, డాక్టర్ ఆర్‌వి సుబ్బారావు, డిఇ బి నర్శింహారావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



చైర్మన్ తనకు జవాబు చెప్పాలంటూ దారికి అడ్డుగా కూర్చున్న ప్రతిపక్ష నాయకుడు తాతాజీ

కొత్తగా వెయ్యి పింఛన్ల మంజూరు సీఎం చలవే..

ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల



లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల

పాలకొల్లు టౌన్: జన్మభూమిలో కాకుండా మధ్యలోనూ పింఛన్లు ఇవ్వడం సీఎం చంద్రబాబు చలవేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. బుధవారం స్థానిక ఏఎంసీ ఆవరణలో ఏర్పాటుచేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా మాట్లాడుతూ పింఛన్లు కేవలం జన్మభూమి కార్యక్రమంలోనే ఇచ్చేవారని, జన్మభూమి మరో విడత రాకుండానే మధ్యలో 1000 పింఛన్లు ఇవ్వడంపై ప శ్చిమపై సీఎం చంద్రబాబుకు ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందన్నారు. గత ప్రభుత్వాలు లక్షల కోట్లు సంపాదించుకున్నారే తప్ప పేదలకు పింఛన్లు మొత్తాన్ని పెంచలేదన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే రూ. 200లు ఉన్న పింఛన్‌ను రూ. 1000లు చేసిందన్నారు. పట్టణంలో రూ. 8 లక్షలు పింఛన్లను రూ. 52లక్షలకు పెంచిందని, లోటు బడ్జెట్‌లో సైతం ఈ విధంగా పెంచడం అభినందనీయమన్నారు. నియోజకవర్గం మొత్తంపై నెలకు రూ. 40 లక్షలు ఇచ్చే ఫించన్‌ను రూ. 2.43కోట్లు ఇస్తున్నామన్నారు. నియోజకవర్గంలో పాలకొల్లు టౌన్‌లో 282 పింఛన్లు, పాలకొల్లు రూరల్‌లో 327 పింఛన్లు, యలమంచిలిలో 274 పింఛన్లు, పోడూరులో 117 పింఛన్లు చొప్పున అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ తప్పకుండా ఇస్తామని, అర్హులైనవారు దరఖాస్తు చేసుకుంటే వచ్చే జన్మభూమిలో మరలా మరో వెయ్యి పింఛన్లు ఇచ్చేందుకు అవకాశం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారాయణమూర్తి, ఏఎంసీ చైర్మన్ గాంధీ భగవాన్‌రాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ యడ్ల తాతాజీ, టీడీపీ పట్టణ కార్యదర్శి గండేటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు పెచ్చెట్టి బాబు, ధనాని సూర్యప్రకాష్, అనిశెట్టి సూరమ్మ, చందక ఉమాశైలజ, జడ్పీటీసీ కోడి విజయలక్ష్మి, ఎంపీపీలు పెన్మెత్స శ్రీదేవి, బొప్పన సుజాత, నాయకులు మేడిశెట్టి సత్య నారాయణ, కోడి విజయభాస్కర్, కొరగింజల రవి, పొట్నూరి అప్పన్న, మున్సిపల్ కమిషనర్ ఎ రామ్మోహన్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

చెవిలో పువ్వు, కళ్ళకు గంతలతో...

కాపు నాయకుల నిరసన

ముద్రగడ పాదయాత్ర చేస్తారని వెల్లడి

పాలకొల్లు టౌన్: తెలుగుదేశం ప్రభుత్వం కాపుల చెవుల్లో పువ్వులు పెట్టిందని రాష్ట్ర కాపు ఉద్యమ నాయకుడు ముచ్చర్ల శ్రీరామ్ ఆరోపించారు. బుధవారం స్థానిక గాంధీబొమ్మల సెంటర్‌లో కాపు రిజర్వేషన్లు కోరుతూ కళ్ళకు గంతలు కట్టుకుని, చెవులో పువ్వులు పెట్టుకుని తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ రిజర్వేషన్లు ఇస్తామంటూ జాప్యం చేస్తూ కాపులను ప్రభుత్వం అన్యాయం చేస్తోందని చిత్తశుద్ధి ఉంటే ఈ పాటికే రిజర్వేషన్లు అమలు చేసేదన్నారు. ప్రభుత్వం కాపులను అణగదొక్కేందుకు ప్రయత్నిస్తోందని తమ నాయకుడు ముద్రగడ పద్మనాభం పాదయాత్ర చేసి తీరుతారని, రిజర్వేషన్ అమలు చేయకుంటే ఉద్యమం రిజర్వేషన్ ఇచ్చేంత వరకు కొనసాగుతుందని శ్రీరామ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వంగా నర్శింహారావు, జక్కంపూడి కుమార్, మోపిదేవి అప్పారావు, పడాల చినకాపు, యాళ్ళ రవీంద్రనాయుడు, మండెల కృష్ణ, బల్లెం ప్రశాంత్, కాపా సత్యనారాయణ, గనిరెడ్డి శివప్రసాద్, అనిశెట్టి సుబ్బరాజు, ముద్దాల శ్రీను, వాస్కూరి మంజునాథ, చుండూరి రంగయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుడు సురేష్‌బాబుకు డాక్టరేట్

యలమంచిలి: మండలంలోని కలగంపూడిలో నిర్వహిస్తున్న జిట్స్ కళాశాలలో ఫార్మాస్యూటికల్ ఎనాలసిస్ విభాగాధిపతి ఎం. సురేష్‌బాబుకు డాక్టరేట్ లభించింది. యూపీ యూనివర్సిటీ నుంచి గ్యాస్ క్రోమోటోగ్రఫీలో నూతన ఆవిష్కరణలు చేసినందుకుగాను డాకరేట్ పొందినట్లు సురేష్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ డాక్టర్ సిహెచ్ నారాయణరావు, ప్రిన్సిపాల్ హనుమాన్ చౌదరి తదితరులు అభినందించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

యూనివర్శిటీ స్థాయిలో 'చాంబర్స్' విద్యార్థిని ప్రతిభ



పట్టాను అందుకుంటున్న దివ్యజ్యోతి

పాలకొల్లు అర్బన్: స్థానిక ఛాంబర్స్ కళాశాలలో ఎంఎస్‌సి (ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగం)లో ఆంధ్రా యూనివర్శిటీ స్థాయిలో ప్రథమ ర్యాంకును పైలా దివ్యజ్యోతి సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ కెవి కృష్ణవర్మ తెలిపారు. మంగళవారం జరిగిన 83వ స్నాతకోత్సవ కార్యక్రమంలో విద్యార్థిని పట్టాను అందుకున్నట్టు ఆయన తెలిపారు. అదే విధంగా 2013లో ఏయూ స్థాయిలో బిఎస్సీలో ప్రథమ స్థానం సాధించిన డి. లక్ష్మీ దివ్య కూడా పట్టాను, మెరిట్ సర్టిఫికెట్‌ను, నగదు ప్రోత్సాహకాన్ని అందుకున్నట్టు కృష్ణవర్మ తెలిపారు. ఈ సందర్భంగా మంచి శిక్షణ అందించడం ద్వారా విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో ర్యాంకులు, ప్రతిభా పురస్కారాలను అందుకుంటున్నారని తెలిపారు. దీని ద్వారా క్యాంపస్ ఇంటర్వ్యూల్లో పలువురు విద్యార్థులు విజయం సాధించి, ఉన్నతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పు సత్యనారాయణ డిఎస్‌ఆర్ గుప్త, విశ్వనాథరాజు, వేగేశ్న రంగరాజు తదితరలు అభినందించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాలలో సత్కరించారు.

10 మంది వృద్ధులకు పింఛన్ వితరణ

పాలకొల్లు రూరల్: స్థానిక పాలకొల్లు రూరల్ లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో క్లబ్ కార్యాలయంలో బుధవారం 10 మంది వృద్ధులకు రూ. 500లు చొప్పున పింఛన్‌లు అందజేశారు. ఆడిటర్ పెద్దిభొట్ల లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ కళలకు నిలయమైన పాలకొల్లులో ఎంతో మంది వృద్ధ కళాకారులు తమ అవసాన దశలో దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని అటువంటి వారిలో కొంతమందిని గుర్తించి వారికి క్లబ్ నెలవారీ పెన్షన్‌గా రూ. 500లు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా క్లబ్ అద్యక్షుడు కొలుకులూరి జయప్రకాష్‌నారాయణ(జెపి)ని ప్రత్యేకంగా అభినందించారు. జెపి మాట్లాడుతూ ఏ కార్యక్రమైనా విజయవంతంగా నిర్వహించడానికి దాత డాక్టర్ ఆనందరాజు అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ ఆనందరాజు, దాట్ల రామరాజు, రాజా తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

పాలకొల్లు : 99854 11548
పాలకొల్లు అర్బన్ : 97053 46813
పాలకొల్లు టౌన్ : 9966374187
పాలకొల్లు రూరల్ : 92485 25459
యలమంచిలి : 94915 55894

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	ఏజెంట్ భైరవ
శ్రీనివాస మినీ	పటేల్ సార్
శ్రీనివాసా డిజిటల్	శమంతకమణి
రంజని	దర్శకుడు
దాసరి మినీ	వాసుకి
మారుతి	నిన్ను కోరి



ఆధార్ కార్డుల కేంద్రంలో ఆధార్ కార్డులో మార్పులను చేసిన అనంతరం కార్డును లబ్ధిదారుకు అందిస్తున్న సబ్ కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

ఆధార్ కార్డుల అప్‌గ్రేడేషన్ కేంద్రం ప్రారంభం

పాలకొల్లు అర్బన్: స్థానిక హెడ్‌పోస్టాఫీస్ కార్యాలయంలో బుధవారం ఆధార్ కార్డుల అప్‌గ్రేడేషన్ కార్యాలయాన్ని నరసాపురం సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టల్ ఎస్ఆర్‌కెహెచ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కేంద్రం ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సీనియర్ పోస్టల్ సూపరింటెండెంట్ కె మునిస్వామి (భీమవరం), పాలకొల్లు పోస్ట్ మాస్టర్ టిజి ప్రసన్న, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆధార్ కార్డులో మార్పులు చేసుకున్న వినియోగదారులకు నూతనంగా వచ్చిన ఆధార్ కార్డులను సబ్ కలెక్టర్ అందజేశారు.

ఉపాధ్యాయురాలు కుమారికి సత్కారం

మొగల్తూరు: విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయురాలు కేవీవీ కుమారి చేసిన కృషి అభినందనీయమని ఎంపీటీసీ గన్నాబత్తుల లక్ష్మణ్ కొనియాడారు. రామన్నపాలెం పంచాయతీ లక్కువారితోట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు కుమారి బదిలీ అయ్యారు. బుధవారం పాఠశాలలో జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ పాఠశాలకు భవనం లేకున్నా తన ఇంటిని పాఠశాలగా వినియోగించుకునేందుకు ఎంపీటీసీ లక్ష్మణ్ ఇవ్వడం ఆయన సేవా నిరతికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో పీవీ తోట ప్రధానోపాధ్యాయుడు గోపాలకృష్ణ, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.


ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

మొగల్తూరు: స్థానిక కేతకిపుర సామ్రాజ్య భూసమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నూతనంగా నిర్మించిన మండప సంప్రోక్షణ, స్వామివారికి కుంభాభిషేకం కార్యక్రమాల్లో భాగంగా బుధవారం స్వస్తివాచనం, మంత్రజపాదులు, ప్రధాన హోమం, ఉదకశాంతి, వేదస్వస్తి తదితర పూజా కార్యక్రమాలను ప్రముఖ పండితులు అంగర సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.

మొక్కలు పెంపకంపై అవగాహన కల్పించాలి

మొగల్తూరు: మొక్కలు పెంపకంపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించాలని జడ్పీటీసీ గుబ్బల నాగరాజు సూచించారు. మొగల్తూరు పంచాయతీ పరిధి నల్లంవారితోట ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం ఆయన చిన్నారులకు మొక్కలు పంపిణీ చేసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సీహెచ్. సూర్య ప్రకాష్, స్థానికులు నల్లం పెద్దిరాజు, ఏడుకొండలు, పాలా రాంబాబు, వీరవల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలను అడ్డుకోవడం అసాధ్యం

జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు

పాలకొల్లు రూరల్: ప్రజా సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని, జగన్ ఎన్ని ఎత్తులు వేసినా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అడ్డుకోవడం సాధ్యం కాదని జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అన్నారు. బుధవారం మండలంలోని ఆర్టిల్లకట్ట గ్రామంలో రూ. 1.6 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసి, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ. 1.45 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అలాగే కాపవరంలో రూ. 18 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని, రూ. 63 లక్షలతో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీని, రూ. 10లక్షలతో నిర్మించిన పైపులైన్లు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సర్పంచ్ అంగర అనిత అధ్యక్షత వహించారు. సభలో బాపిరాజు మాట్లాడుతూ 16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో అధికారం చేపట్టిన టీడీపీ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయల తో అభివృద్ధి పనులు చేయడంతోపాటు పేద, మధ్య తరగతి ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేశామన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామానాయుడు, అంగర కోట్లాది రూపాయిల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నారని వారిని అభినందించారు. ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలు కాలంలో కాపవరం పంచాయితీలో ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల, జెడ్పీ చైర్మన్ బాపిరాజు, ఎంపిలు గోకరాజు గంగరాజు, సీతారామలక్ష్మి సహకారంతో సుమారు రూ. 4కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయించామన్నారు. అభివృద్ధిని చూడలేకే వైసీపీ నాయకులు చౌకబారు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే నిమ్మల మాట్లాడుతూ 30 ఏళ్ళలో జరగని అభివృద్ధిని 3ఏళ్ళ కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం చేసిచూపించిందని అన్నారు. లోక కళ్యాణం కోసం యజ్ఞాలు చేసిన సంఘటనలు ఉన్నాయని సీఎం పదవికోసం యజ్ఞాలు చేయడం జగన్ అవివేకానికి, పదవీ కాంక్షకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు, ఎంపీపీలు పెన్మెత్స శ్రీదేవి, బొప్పన సుజాత, జడ్పీటీసీలు కోడి విజయలక్ష్మి, బొక్కా నాగేశ్వరరావు, బోణం నాని, జిల్లా సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు కడలి గోపాలరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దిడ్ల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


కాపవరంలో పంచాయితీ భవన ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ముళ్ళపూడి బాపిరాజు, ఎమ్మెల్యే నిమ్మల, ఎమ్మెల్సీ అంగర

దాతల సహకారం అభినందనీయం

నియోజకవర్గ టీడీపీ నాయకుడు బండారు ప్రతాప్ నాయుడు

మొగల్తూరు: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని నియోజకవర్గ టీడీపీ నాయకుడు బండారు ప్రతాప్ నాయుడు తెలిపారు. రామన్నపాలెం పంచాయతీ పులపర్తివారితోట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం దాతలు, పూర్వ విద్యార్థులు అందించిన విద్యాసామగ్రి, బూట్లు ఆయన విద్యార్థులకు అందించారు. విద్యార్థులకు ఆంగ్లమాధ్యమం పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్, నోట్‌బుక్స్, షూస్ సాక్స్, స్కూల్ బ్యాగ్‌లు, తదితర విద్యా సామగ్రిని పులపర్తి రామారావు, రావి రాధాకృష్ణ, ఆగిశెట్టి కిషోర్, పిప్పళ్ళ బాలాజీ, విశ్రాంత ఉపాధ్యాయుడు పి.కరుణాకర్‌ల సహకారంతో అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాయుడు శ్రీరాములు, వైస్ చైర్మన్ ఆరేటి రాజా, క్యాంపుకార్యాలయ ఇన్‌చార్జ్ యాతం పాండురంగారావు, పులపర్తి నానాజీ, నాయుడు, తోట సుబ్బారావు, పిప్పళ్ళ శ్రీను, విజయంబాబు, యాతం మురళీకృష్ణ, ఎంఈవో ప్రభాకరరావు, ఉపాధ్యాయులు వర్ధమాన గజలక్ష్మి, ఏఎస్ఎన్ మూర్తి గ్రామస్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు సామగ్రిని అందిస్తున్న బండారు ప్రతాప్ నాయుడు

విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

మొగల్తూరు: గాలి వీచినా విద్యుత్ సరఫరాకు అవాంతరాలు లేకుండా చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్టు ఏడీఈ ఎస్‌వీ హేమంత్ కుమార్ తెలిపారు. మొగల్తూరు సబ్ స్టేషన్‌ను బుధవారం సందర్శించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో తోటల మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉండటంతో చిరుగాలికే చెట్టుకొమ్మలు, కొబ్బరి ఆకులు పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోందన్నారు. త్వరలో సిబ్బంది కొరత తీరుతుందన్నారు. స్కానర్ ద్వారా మీటర్ రీడింగ్ తీసేలా మొగల్తూరు, నరసాపురం, యలమంచిలి మండలాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టామన్నారు. గ్రామాల్లో ఎక్కువ లోడు గల ట్రాన్స్‌ఫార్మాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.


పింగళి వెంకయ్య జయంతి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న పాలకొల్లు రూరల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

పాలకొల్లు అర్బన్: జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని స్థానిక కొత్తపేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో వివేకానంద సేవా సమితి, పాలకొల్లు రూరల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. కార్యక్రమానికి వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు వెంకటేష్ వడయార్ అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయుడు కె సూర్యకుమార్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ జెండాలోని మూడు రంగులు, అశోక చక్రం విశిష్టతను సూర్యకుమార్ వివరించారు. కార్యక్రమంలో రూరల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ, సేవా సమితి నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకందేలా చూడాలి

యలమంచిలి: ప్రభుత్వం మంజూరు చేసే పథకాలను ప్రజలందరూ సద్వినియోగ పరచుకునేలా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కృషిచేయాలని ఎంపీపీ బొప్పన సుజాత అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. జడ్పీటీసీ బోణం నాని మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగినా ఏ ఒక్క సంక్షేమ పథకం ఆపని ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఏడి డి జాన్సన్ మాట్లాడుతూ కృషి ట్రాక్టర్లు సబ్సిడీపై ఇస్తున్నామని కావాల్సిన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులకు జింక్ సల్ఫేట్ ఉచితంగా ఇస్తున్నామన్నారు. హౌసింగ్ ఏఈ కె సుజాత మాట్లాడుతూ మండలంలో 512 ఇళ్లకు గ్రేడింగ్ అయ్యాయని మరో 512 ఇళ్లు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఛాంబర్ అధ్యక్షుడు కడలి గోపాలరావు, కొప్పినీడి సర్వేశ్వరరావు, ఎంపీడీవో ఆర్‌సి ఆనందకుమార్, ఎంఈవో సిహెచ్ అరుణకుమారి, ఎలక్ట్రికల్ ఏఈ ఎన్‌వి రామ్మోహన్‌రావు, వెలుగు ఏపీఎం ఎస్‌వి ఆచార్యులు, డ్రైన్స్ జేఈ శ్రీనివాస్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో ఇంగ్లీష్ క్లబ్

పాలకొల్లు అర్బన్: స్థానిక రవీంద్రభారతి స్కూల్లో బుధవారం ఇంగ్లీష్ క్లబ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ డి సుభాషిణి మాట్లాడుతూ విద్యార్థులకు ఇంగ్లీషు భాషపై ఆసక్తిని, పరిపక్వతను పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగం గా విద్యార్థులు తమ ఆసక్తిని బట్టి ఒక వ్యాసం రాయడంతో పాటు ఉపన్యసించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల ద్వారా బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ట్రైకార్ సబ్సిడీ రూ.1.82 కోట్లు మంజూరు

బుట్టాయగూడెం : కేఆర్‌పురం ఐటీడీఏ ద్వారా అమలు చేస్తున్న ట్రైకార్ పథకంలోని యూనిట్ల స్థాపనకు కోటి 81 లక్షల 87 వేల రూపాయలు సబ్సిడీ మంజూరైందని ఏపీవో సీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. పీవో అమరావతిలో ఉన్నందున వివరాలను ఏపీవో తెలియజేశారు. 2016-2017 సంవత్సరానికిగాను 282 యూనిట్లు మంజూరుకాగా అందులో 278 యూనిట్లకు 1.81 కోట్లు రూపాయల సబ్సిడీ విడుదలయిందన్నారు. అలాగే 1.32 కోట్ల రూపాయలను బ్యాంకులు రుణాలుగా మంజూరు చేశాయని, సబ్సిడీ సొమ్ములు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు.

ఉద్యోగి స్వరం



బిలీవర్లు లేరని బదిలీలను నిలిపివేయడం సమంజసం కాదు

బోరుసు వెంకట బాలాజీ,
ఎస్‌టీయూ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు

టీచర్ల బదిలీల్లో కొంత మంది తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రమోషన్లు వచ్చిన ఉపాధ్యాయులకు కూడా బిలీవర్లు లేరని బదిలీలను నిలిపివేయడం సమంజసం కాదు. ప్రభుత్వం నుంచి రావల్సిన రెండు డీఏలు, పీఆర్సీ బకాయిలు వెంటనే విడుదల చేయాలి. ప్రభుత్వం హెల్త్ కార్డులు మంజూరు చేసినా వాటిని కార్పొరేట్ ఆసుపత్రులు అంగీకరించడం లేదు. ఆరోగ్య సమస్యలు వస్తే ఉద్యోగులు లక్షల రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది.

● పోలవరం

కుల ధృవీకరణ పత్రాలను ఇప్పించండి

ఏపీవోకు గిరిజన యువతి వినతి

బుట్టాయగూడెం : కుల ధృవీకరణ పత్రాలను ఇప్పించాలని కోరుతూ బింగి లోకేశ్వరి అనే గిరిజన యువతి బుధవారం ఐటీడీఏలో జరిగిన గిరిజన దర్బార్‌లో ఏపీవో సీహెచ్ శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందజేసింది. ఐటీడీఏ 31 సంవత్సరాల చరిత్రలో ఏకైక వినతిపత్రం రావడం బహుశ ఇదే మొదటిసారి కావడం విశేషం. తాము నాయక కులమునకు చెందినవారమని తమకు కులధృవీకరణ పత్రాలను తహసీల్దార్ ఇవ్వడం లేదని ఏపీవో సీహెచ్ శ్రీనివాసరావు దృష్టికి తెచ్చింది. తాను, తన చెల్లెలు డిగ్రీలు పూర్తి చేశామని, ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నందున కులధృవీకరణ పత్రాలను అడుగుతున్నారని, రెవెన్యూ అధికారులు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని వాపోయింది. ప్రస్తుతం కులధృవీకరణ పత్రాలు లేనందున పోటీ పరీక్షలకు వెళ్లలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేసింది. అధికారులు తమకు న్యాయం చేయాలని వినతిలో కోరింది. ఏపీవో వెంటనే ఫోన్లో విషయాన్ని కామవరపుకోట తహసీల్దార్‌ను అడుగగా నాయక కులమునకు ఎస్టీ కులధృవీకరణ పత్రాలను జారీ చేయవద్దని గిరిజనశాఖ కమిషనర్ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నందున ఇవ్వడం లేదని తెలి పారు. దీంతో విషయాన్ని పీవో దృష్టికి తీసుకువెళతామని లోకేశ్వరికి తెలియజేశారు. 2011 వరకు తమకు ఎస్టీ కులధృవీకరణ పత్రాలను ఇచ్చారని, తర్వాత నుంచి నిలు పుదల చేశారని లోకేశ్వరి విలేకరులకు తెలిపింది. నాయక కులమునకు చెందిన వారికి ఎస్టీతోపాటు ఏ కులధృవీకరణ పత్రాలను జారీ చేయకపోవడంతో ప్రస్తుతం వారు ఏ కులమునకు చెందుతామో తెలియక, చదువులు, ఉద్యోగ ప్రయత్నాలు ముందుకు సాగక తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎన్నడూలేని విధంగా రెండు వారాలుగా గ్రీవెన్స్ రోజున వినతిపత్రం ఇచ్చేవారు లేక ఐటీడీఏ వెలవెలబోతోంది. పీవో షణ్మోహన్ సీఆర్‌డీఏ అదనపు కమిషనర్‌గా బదిలీ కావడం, మరలా ఆయన్నే ఐటీడీఏలో డిప్యూటేషన్ కొనసాగించడంతో ఆయన మూడు రోజులు రాజధానిలోను, మరో మూడు రోజులు కేఆర్‌పురం ఐటీడీఏలోను ఉంటున్నారు. గురు, శుక్ర, శని వారాలు పీవో ఐటీడీఏలో ఉంటున్నా బుధవారం జరగవలసిన గ్రీవెన్స్ మాత్రం ఉసూరుమంటోంది. దూరప్రాంతాల నుంచి ఖర్చులు పెట్టుకుని ఐటీడీఏకు వచ్చినా పీవో లేరంటూ సమాధానం రావడంతో గిరిజనులు తమ సమస్యలను మొర పెట్టు కోకుండానే వెనుదిరుగుతున్నారు.



ఏపీవోకు శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందజేసిన గిరిజన యువతి బి.లోకేశ్వరి

తల్లిపాలతోనే రోగ నిరోధకశక్తి పెరుగుదల

కొయ్యలగూడెం : పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవి కన్నాపురం సర్పంచ్ మడకం వెంకటేశ్వరరావు అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కన్నాపురం గ్రామంలో బుధవారం అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన శిశువుకు తల్లి ముర్రిపాలు పట్టించాలని, దీని వల్ల పిల్లలు పూర్తి ఆరోగ్యంతో ఉంటారని అన్నారు. పిల్లలకు ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతోందని, వాటిని తల్లిదండ్రులు సద్వినియోగం పరచుకు నేలా అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అనంతరం తల్లులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యుడు ఎస్‌కె.బాజీ, ఎంపీటీసీలు సొంగం శ్రీను, చాపల చిట్టికుమారి, చాపల చిన్నబాబు , ఐటీడీఏ సూపర్‌వైజర్ బ్యూలా తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా ప్రతినిధులు

దరఖాస్తులు ఆహ్వానం

బుట్టాయగూడెం : బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో 2017-2018 విద్యా సంవత్స రంలో మూడు, ఐదు తరగతుల్లో చేరేందుకు కొండరెడ్డి గిరిజన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి.మల్లికార్జునరెడ్డి తెలిపారు. సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీషు మీడియం స్కూల్ కార్మెల్‌పురం (పోలవరం మండలం), గోకరాజు లైలా గంగరాజు వాల్మీకి విజ్ఞాన కేంద్రం ఓరియంటల్ హైస్కూల్ వంకావారిగూడెం (జీలుగుమిల్లి మండలం)లో చేరేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ విద్యాసంవత్సరంలో అదనంగా 25 సీట్లను పెంచారన్నారు. జిల్లాకు చెందిన పీటీజీలు మాత్రమే అర్హులని, తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం 2.50 లక్షలకు మించరాదని, కుటుంబంలో ఒకరికి మాత్రమే సీటు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఐదో తేది సాయంత్రం ఐదు గంటలలోపు కార్యాలయంలో దరఖాస్తులు అంజేయాలన్నారు.

కాపులను బీసీల్లో చేర్చాలి

పోలవరం : కాపులను బీసీల్లో చేర్చాలని కాపు నాయకులు ఐదో రోజు కూడా దీక్షలు కొనసాగించారు. బుధవారం రిలే దీక్షల్లో సుబ్రహ్మణ్యం, గంగాధర్, చంద్ర శేఖర్, జల్లేపల్లి చిరంజీవి రిలే దీక్షల్లో పాల్గొనగా వారికి మండలంలోని పలువురు కాపు నాయకులు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముద్రగడ చేస్తున్న ఉద్యమాన్ని అణిచి వేయాలని ప్రభుత్వం చూస్తోందని, హామీలు అమలు చేయకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని అన్నారు.

పొలం పిలుస్తోంది

టి.నర్సాపురం : మండలంలోని రాజుపోతేపల్లి, జగ్గవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయశాఖాధికారి డి.ముత్యాలరావు మాట్లాడుతూ ప్రస్తుతం వరి సాగులో జింక్ లోప లక్షణాలు కనిపిస్తున్నాయని, వరి నాటిన రెండు నుంచి నాలుగు వారాల్లో ముదురాకు చివరిలో ఈనెకు ఇరుపక్కల తుప్పు, ఇటుక రంగుమచ్చలు ఏర్పడుతున్నాయని అన్నారు. ఆకులు పెళుసుగా ఉబ్బి వంచగానే శబ్దం వస్తూ విరిగిపోతాయని, మొక్కలు పిడస బారి దుబ్బు చేయవని అన్నారు. నివారణ చర్యగా పలుకులోనే 20 కేజీల జింక్ చల్లుకోవాలని లేదా పైపార్లుగా జింక్ సల్ఫేట్ ఒక లీటర్ నీటికి 2.5 గ్రాములు కలిపి పిచికారి చేయాలని అన్నారు. కాండం తొలుచు పురుగు గమనించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నారుమడి దశ నుంచి ఈనె దశ వరకు కాండం తొలుచు పురుగు ఆశిస్తుందన్నారు. పిలక దశలో పొటించే టప్పుడు మువ్వ చనిపోతుందని, ఈనె దశలో ఆశించితే తెల్ల సంపులు చేస్తాయని అన్నారు. వీటి నివారణకు గుళికలు 4 కేజీలు ఎకరానికి వాడాలన్నారు.

సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

బుట్టాయగూడెం : కేఆర్‌పురంలోని గిరిజన సహకార సంస్థ అభివృద్ధికి ప్రతీ ఉద్యోగి తమ వంతు కృషి చేయాలని జీసీసీ రంపచోడవరం డివిజనల్ మేనేజర్ కె.జోగేశ్వరరావు అన్నారు. కేఆర్‌పురంలోని జీసీసీ, ఎంఎల్ఎస్, సూపర్ బజార్, గ్యాస్ గోడౌన్లను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బం దితో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జీసీసీ అమ్మకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లాలని, భారంగా కాకుండా సంస్థ మనుగడ కోసం పనిచేయాలని అన్నారు. గతంతో పోలిస్తే జీసీసీ అమ్మకాలు పెరిగాయని, ప్రజల్లో మంచి ఆదరణ వస్తోందని అన్నారు. ప్రజల నమ్మకాలకు అనుగుణంగా వస్తువులను విక్రయించి లక్ష్యాలను అధికమించాలని సూచించారు. పనితీరును మరింతగా మెరుగుపరచుకోవాలన్నారు. కార్యక్రమంలో జీసీసీ సీనియర్ మేనేజర్ జె.రామా రావు, సిబ్బంది పాల్గొన్నారు.



కార్మిక కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

సంక్షేమ పథకాల అమలులో అధికారుల నిర్లక్ష్యం

పోలవరం : భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. పోలవరంలోని కార్మిక కార్యాలయం ముందు ప్రగతిశీల, భవన నిర్మాణ సంఘం, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ సంక్షేమ బోర్డు రద్దు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని, దానిలో భాగంగానే భవన నిర్మాణ సంక్షేమ బోర్డుకు నిధులు మంజూరు చేయడం లేదని, కార్మికులకు కొత్త కార్డులు అందించడం లేదని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదని ఎఫ్ఐటీయూ జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ అన్నారు.



ఉద్యోగి స్వరం



బకాయిలు విడుదల చేయాలి

రాజగోపాల్, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

"సర్వీస్‌రూల్స్‌కి రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. సాధ్యమైనంత త్వరలో ఉత్తర్వులు జారీ చేసి ఖాళీగా ఉన్న డీవైఈవో, డైట్ కళాశాల అధ్యాపకులు పోస్టుల, జూనియర్ అధ్యాపకుల పోస్టులు, పదోన్నతులు కల్పించి అమలు చేయాలి. పాఠశాలలను రేషన లైజేషన్ పేరుతో పాఠశాలలను కుదించకుండా పాఠశాల అభివృద్ధి చెందడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి.పీఆర్‌సీ బకాయిలను, కరువుభత్యాన్ని వెంటనే విడుదల చేయాలి."

● తణుకు

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 29,30 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 3న డెలివరీ ఇస్తారు.. ఫోన్ః 222144, 222534

■దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 29,30 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 3న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 28,29 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 3న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776. - తణుకు రూరల్

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9652889592
తణుకు అర్బన్	:	9966228918
తణుకు రూరల్	:	9666662909
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	నిన్ను కోరి
మినీ లక్ష్మి	దండుపాళ్యం -2
నరేంద్ర	పటేల్ ఎస్ఐఆర్
మినీ నరేంద్ర	మాయామహల్
శ్రీచిత్ర	వైశాఖం
వెంకటేశ్వర	డీజే..దువ్వాడ జగన్నాథమ్
ప్రత్యూష	శమంతకమణి
ప్రత్యూష మినీ	ఫిదా

అత్తిలి :

వెంకట్రామ	శమంతకమణి
కనకదుర్గ	నిన్ను కోరి

డ్రైయిలేజీ పనులు!

అధ్వానంగా డ్రైయినేజీలు

తణుకు: పట్టణ ప్రధాన వీధుల్లోని డ్రెయినేజీల్లో చెత్త భారీగా పేరుకుపోతోంది. రాష్ట్రపతి రోడ్డుతో పాటు మరికొన్ని వీధుల్లో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న డ్రెయిన్ ఎప్పుడూ చెత్తతో నిండి ఉంటుంది. ప్లాస్టిక్ వ్యర్థాలు,వాటర్ బాటిల్స్ వంటివి పడేస్తున్నారు. దీంతో మురుగునీరు నిల్వ ఉండి సిల్ట్ పేరుకుపోతోంది.. అంతే కాకుండా దోమలకు ఆవాసంగా మారుతోంది. పట్టణంలో చాలా డ్రెయిన్ల పరిస్థితి ఇంతే.. వ్యాపారులు కూడా పారిశుధ్యంపై దృష్టి సారించడంలేదు. దీంతో ఎక్కడికక్కడ డ్రెయిన్‌కు చెత్త అడ్డుపడుతోంది. ఈ నేపథ్యంలో చినుకు పడితే పట్టణ రోడ్లన్నీ చెరువులా మారిపోతున్నాయి. పారిశుధ్య కార్మికులు ఒక పక్క డ్రెయిన్లలో సిల్టు తొలగిస్తున్నా.. మరో పక్క డ్రెయిన్లలో చెత్త వేయడం మాత్రం మానడంలేదు.. దీంతో బ్యాంక్ కాలనీ, సజ్జాపురం, వేల్పూరురోడ్డు, కప్పలవెంకన్న సెంటర్ తదితర ప్రాంతాల్లో డ్రెయినేజీలన్నీ సిల్ట్‌తో నిండిపోయి దర్శనమిస్తున్నాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరో పక్క దోమల నివారణకు కనీసం పాగింగ్ లేకపోవడంతో రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దీంతో పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



డ్రెయినేజీలో పేరుకుపోయిన సిల్ట్



డ్రెయిన్లలో మురుగు పారుదల ఉండడంలేదు : ఉమాదేవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఎప్పటికపుడు డ్రెయిన్లలో సిల్ట్‌ను తొలగిస్తున్నాం. అక్కడక్కడా కల్వర్టులు వద్ద చెత్త డ్రెయిన్‌లో వేయడం వల్ల మురుగు నీరుపారుదల ఉండడం లేదు. దీని వల్ల ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమే. వెంటనే డ్రెయిన్‌లో ఉన్న చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.

బ్యూటీ క్లినిక్‌లకు ఆదరణ ఉంది : చిట్టూరి

తణుకు : బ్యూటీ క్లినిక్‌లకు మంచి ఆదరణ ఉందని.. శిక్షణ పొందడం ద్వారా ఇంటి వద్దే ఉంటూ మంచి ఆదాయాన్ని పొందవచ్చునని ఎస్‌కెఎస్‌డీ కరస్పాండెంట్ చిట్టూరి సుబ్బారావు అన్నారు.స్థానిక ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాలలో ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో సంవత్సరం వ్యవధి గల బ్యూటీషియన్ డిప్లమో కోర్సును బుధవారం ప్రారంభించి మాట్లాడారు.ఎక్కువ పెట్టుబడి అవసరం లేకుండా బ్యూటీ క్లినిక్ నిర్వహించుకోవచ్చని తెలిపారు.ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అరుణ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువు పూర్తయ్యే సరికి ఏదో ఒక వృత్తి విద్యలో నైపుణ్యం సాధించడం ముఖ్యమన్నారు. దాని ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చునని తెలిపారు.ఏవో డాక్టర్ జె. చంద్రప్రసాద్ మాట్లాడుతూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నాగ పద్మావతి, కోఆర్డినేటర్ ఎస్‌కె హుజూర్ బాషా, సౌందర్య నిపుణులు షేక్ పర్వీన్, డి.లక్ష్మీసరోజ, ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కో ఆర్డినేటర్ కె.వాణి, సభ్యులు జి. అరుణకుమారి, పి. లక్ష్మీదేవి, కె.సాయి మహితి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చిట్టూరి సుబ్బారావు



పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సభ్యులు

ఘనంగా పింగళి జయంతి వేడుకలు

తణుకు: భారత జాతీయ జెండాను రూపొందించి తెలుగు ప్రజలకు అంతర్జాతీయ స్థాయిలో గౌరవం తెచ్చిన మహోన్నత వ్యక్తి పింగళ వెంకయ్య అని అమూల్య మెస్ అధినేత చేకూరి సత్యనారాయణ రాజు అన్నారు. బుధవారం పింగళి వెంకయ్య 140వ జయంతిని అమూల్యమెస్, కారుమంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కారుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కారుమంచి యోహాను, చేకూరి రాజేష్ వర్మ, చేశెట్టి నాని, పులపర్తి కుమార్, నేకూరి కృష్ణ, రాపాక వీరస్వామి, దిర్శిపో కిట్టి, రాపాక సాయిరాం, తక్కేల సాయికుమార్ పాల్గొన్నారు.

నరసింహారావు మృతికి నివాళి

తణుకు అర్బన్: శ్రీ నన్నయ భట్టారక పీఠం తణుకు కార్యవర్గ సభ్యుడు జీఎస్‌వీ నరసింహారావు మృతికి తీరని లోటని అధ్యక్షుడు డాక్టర్ జీఎస్‌వీ ప్రసాద్ అన్నారు. ఆయన కుటుంబ సభ్యులను ప్రధాన కార్యదర్శి సుశర్మ, డాక్టర్ వత్సవాయి వెంకటరాజు, డాక్టర్ తాతిన రామబ్రహ్మం, జీఎస్ సుబ్రహ్మణ్యం, రసరాజు, గమిని రాజా, బీవీవీ ప్రసాద్ తదితరులు కలిసి సంతాపం వ్యక్తం చేశారు.



ఇంగ్లీష్ క్లబ్‌కు ఎంపికైన చిన్నారులు

'చిన్నారుల్లో స్పోకెన్ స్కిల్స్ పెరగాలి'

తణుకు : విద్యార్థులు స్పోకెన్ స్కిల్స్‌పై అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ జీఆర్ఎస్ పి.లక్ష్మి అన్నారు. నెల్లూరి రవీంద్రభారతి స్కూలులో బుధవారం విద్యార్థులకు ఇంగ్లీష్ క్లబ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యతను పెంపొందించే దృష్ట్యా పాఠశాల యాజమాన్యం ప్రతీ నెలా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.ఇటువంటి కార్యక్రమాలపై పిల్లలకు సామాజిక అంశాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రవీంద్ర భారతి జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్, డీన్ సౌజన్య, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న చైర్మన్ వెంకటేశ్వరరావు

పనులు నాణ్యతగా చేయాలి : చైర్మన్

తణుకు : నాణ్యతతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు వేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకటేశ్వరరావు అన్నారు. పురపాలక సంఘం పరిధిలో బుధవారం 14వ వార్డులోని పల్లాలమ్మ సీసీ రోడ్డు పనులు, కొమ్మాయి చెరువు ఆధునీకరణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్రపతి రోడ్డులోని పెద్ద వంతెనపై నుంచి కాల్వలో ప్రజలు చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెద్ద వంతెనపై రెయిలింగ్ శిథిలం కావడంతో పరిశీలించారు.వంతెనకు కుడివైపున రెయిలింగ్ పటిష్టంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సిల్వర్ జూబ్లీ వంతెన నుంచి రాష్ట్రపతి రోడ్డుకు రాకపోకలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా వంతెన వెడల్పుకు ఎస్టిమేట్లు తీసుకో వాలన్నారు. సర్పంచ్ పెనుమర్తి వెంకటలక్ష్మీ దత్తుడు, పెనుమర్తి సూర్యచంద్రరావు,డీఈ చంద్రశేఖర రావు, కమిషనర్ జి. సాంబశివ రావు, కౌన్సిలర్ చిట్టూరి స్వర్ణలత, తాతపూడి మారుతీరావు, వల్లూరి గంగారావు, సొరపల్లి శ్రీనివాసు పాల్గొన్నారు.

కమిషనర్ సాంబశివరావుకు వినతిపత్రం

తణుకు: ఐసీడీఎస్ లక్ష్యానికి విరుద్ధంగా అంగన్‌వాడీ కేంద్రాలను మెర్జ్ చేయవద్దని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్ సాంబశివరావుకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో పలు డిమాండ్‌లను విన్నవించారు. శ్రామిక మహిళా కన్వీనర్ అడ్డగర్ల అజయకుమారి, నాయకుడు పీవీ ప్రతాప్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రైవేటు విద్య సంస్థలు, ప్రైవేటు వ్యక్తులు పెత్తనం వద్దన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలు ఆరు రకాల సేవలను అందిస్తోందన్నారు. ప్రైవేటు విద్యా సంస్థల కోసం అంగన్‌వాడీ కేంద్రాలను విలీనం చేయడం ఆపాలని వినతి పత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కె. నాగరత్నం, గారరంగారావు, టి. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



కమిషనర్ సాంబశివరావుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉదయం 9నుంచే వ్యాక్సిన్లు వేయాలి

తణుకు : ఎంఆర్ వ్యాక్సిన్ ప్రతీ రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రభుత్వాసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శంకరరావు అన్నారు. బుధవారం తణుకులోని ప్రభుత్వాసుపత్రిలో ఎంఆర్ వ్యాక్సిన్ టీకాల వేసే రూమ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేక్సిన్ వేసే పనిదినాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వ్యాక్సిన్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్కూళ్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వెయ్యి పింఛన్ల మంజూరు

ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్

అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం

ఇరగవరం : నియోజకవర్గానికి వెయ్యి పింఛన్‌లు మంజూరయ్యాయని, ఇంకా 500పింఛన్‌లు ఇస్తే నియోజకవర్గంలో అందరికి పింఛన్‌ల పక్రియ పూర్తవుతుందని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి కెఎస్.జవహర్ అన్నారు. బుధవారం ఇరగవరం మండలంలోని రాపాక, ఓగిడి, అయినపర్రు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను జవహర్‌తోపాటు క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ, జడ్పీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు ప్రారంభించారు. జడ్పీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు మాట్లాడుతూ గడిచిన ప్రభుత్వం ఏ విధంగా ఉంది.. ప్రస్తుత ప్రభుత్వం ఏ విధంగా ఉందో ప్రజలు గమనించాలన్నారు. 2008 నుంచి ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం ఉన్నప్పటికీ రాష్ట్రంలో 21 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. గడచిన మూడేళ్లలో రూ.1200 కోట్లతో పనులు చేపట్టామన్నారు. 2 లక్షల 50వేల గ్యాస్ కనెక్షన్‌లు జిల్లాకు అందించామన్నారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ఓగిడి, అయినపర్రు, రాపాక గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులను తెలియజేశారు. ఓగిడిలో రూ.2కోట్లు 4లక్షల అభివృద్ధి జరిగిందన్నారు. అయినపర్రులో రెండు కోట్లు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రాపాకలో బృందావనం రత్నమాణిక్యం ఆధ్వర్యంలో అభివృద్ధికి తార స్థాయికి చేరిందన్నారు. సుమారు 3 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేశామన్నారు. అందులో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కోటి, చెరువులు అభివృద్ధి, సీసీ రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. అనంతరం మంత్రులు పలు సీసీ రోడ్లకు, సొసైటీ భవనాలకు ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం బృందావనం రత్నమాణిక్యం, కృష్ణారావుల షష్టి పూర్తి కార్యక్రమాన్ని అలాగే కృష్ణారావు పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అయినపర్రు, ఓగిడి, రాపాకలో ఎన్టీఆర్ విగ్రహాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైటీ.రాజా, డీసీసీబీ ఛైర్మన్ ముత్యాల వెంకటరత్నం, డీసీఎంఎస్ రఘువర్మ, జడ్పీటీసీలు చుక్కా సాయిబాబు, ఆత్మకూరి బుల్లిదొరరాజు, మేడపాటి కృష్ణకుమారి, ఎంపీపీలు గోపిశెట్టి రత్నకుమారి, కేతా సత్యనారాయణ, కట్టా అనంతలక్ష్మి, ఏఎంసీలు బసవా రామకృష్ణ, దాసం బాబ్జి, వైస్ ఛైర్మన్ వేండ్ర పోతురాజు, ఓగిడి సర్పంచ్ కానూరి సుధ, బొంత పల్లమ్మ, బృందావనం రత్నమాణిక్యం, ఆకేటి నర్శింహరావు, జుత్తిగ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు వేండ్ర నాగరాజేశ్వరరావు, వంక సోమచంద్రరావు, పట్టెం రాంబాబు, అయినపర్రు పీఎస్‌సీఎస్ అధ్యక్షుడు ద్వారపూడి సుబ్బిరెడ్డి, గోపిశెట్టి రామకృష్ణ, కునుకు సత్తిబాబు, కునుకు జనార్ధన్, గొర్తి కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.





రాపాక గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ... రాపాకలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర



ఆర్‌టీసీ సమాచారం

- ❖ విశాఖపట్టణం వెళ్లే సూపర్ లగ్జరీ - 9.15, 9.30 గంటలకు.
- ❖ తణుకు -బీహెచ్‌ఈఎల్ వెళ్లే సూపర్‌లగ్జరీ -రాత్రి 8.30, అదే విధంగా 9.00
- ❖ బీహెచ్‌ఈఎల్ వెళ్లే ఇంద్ర ఏసీ రాత్రి. 11.15
- ❖ తణుకు -విశాఖపట్టణం (సూపర్‌లగ్జరీ) ఉ.9.30
- ❖ తణుకు -బీహెచ్‌ఈఎల్ గరుడ ఏసీ రా. 9.50
- ❖ తణుకు -సింధనూరు వెళ్లే సూపర్ లగ్జరీ మధ్యాహ్నం 12.15
- ❖ తణుకు -తిరుపతి సూపర్ లగ్జరీ రాత్రి 6.45 గంటలకు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9573299422
తణుకు అర్బన్	:	9966228918
తణుకు రూరల్	:	9666662909
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

ఇకనైనా కాపుల సమస్యలు పరిష్కరించాలి

కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చినిమిల్లి



సమావేశంలో మాట్లాడుతున్న చినమిల్లి వెంకట్రాయుడు

అత్తిలి : కాపుల ఓట్లతో అధికారం చేపట్టిన చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు విస్మరించి కాపులను అణగదొక్కడానికి కుట్రలు పన్నుతున్నారని కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చినిమిల్లి వెంకట్రాయుడు అన్నారు. బుధవారం అత్తిలి కాపు నాయకుడు కె.శ్రీనివాసరావు గృహంలో కాపు సంఘ సమావేశం నిర్వహించారు. అధికారం చేపట్టిన ఆరు నెలల్లోపే కాపులను బీసీ జాబితాలో చేరుస్తానని ఏడాదికి వెయ్యి కోట్లు చొప్పున కాపుల సంక్షేమానికి కేటాయిస్తానని ఇచ్చిన హామీ నేటి వరకు అమలు కాలేదన్నారు. ఈ అన్యాయాన్ని ప్రభుత్వానికి తెలిపేందుకు ముద్రగడ పాదయాత్ర చేస్తానని ఎప్పటి నుంచో చెబుతున్నా చంద్రబాబు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కాపు సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో త్వరలోనే దాని ఫలితం చవి చూస్తారన్నారు. కార్యక్రమంలో మండల కాపు నాయకులు పాల్గొన్నారు.



వెబ్‌పేజీలో పొందుపరిచిన అంశాలను పరిశీలిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యే

బ్లడ్350.కామ్ ఆవిష్కరణ

వేల్పూరు (తణుకు రూరల్) : రక్త దాతల సమాచారం అందరికీ అందుబాటులో ఉండేలా వైబ్‌సైట్‌ను రూపొందించడం అభినందనీయమని పలువురు మంత్రులు పేర్కొన్నారు. తణుకు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన బోడపాటి నవీన్, గజవల్లి కృష్ణ ప్రసాద్‌లు ఇటీవల రక్త దాతల సమాచారాన్ని సేకరించి అంతర్జాలంలో బ్లడ్350.కామ్ అనే వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఈ వెబ్‌సైట్‌ను యువజన క్రీడల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ మంత్రి కేఎస్.జవహర్, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌రావు, జడ్పీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, మాజీ ఎమ్మెల్యే వైటీ.రాజా చేతుల మీదుగా అవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యువకుల సేవా దృక్పథాన్ని అభినందించారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ నాయకులు రెడ్డి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

40మందికి పింఛన్ల పంపిణీ

వేల్పూరు (తణుకు రూరల్) : అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. తణుకు మండలం వేల్పూరు గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ పెనుమర్తి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన పాలకవర్గం 4వ వార్షిక వేడుకల్లో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ ఎంతో ఖర్చుతో కూడుకునప్పటికీ ప్రభుత్వం చిత్తశుద్ధితో దీనిని అమలు చేస్తోందన్నారు. ప్రజల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని, అందుకోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. వేల్పూరు గ్రామపాలకవర్గం గ్రామాభివృద్ధి కోసం చాలా కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కొత్తగా 40మందికి మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లిదొరరాజు, తణుకు మండల ఉపాధ్యక్షుడు వల్లూరి రామ్మోహన్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పితాని మోహన్‌రావు, సర్పంచ్ పెనుమర్తి లక్ష్మి, ఉప సర్పంచ్ రెడ్డి నరేంద్రప్రసాద్, మాజీ సర్పంచ్ పెనుమర్తి సోమసూర్య చంద్రరావు, ఎంపీడీవో జి.రమణ, కార్యదర్శి ఏ.కృష్ణంరాజు పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

కృష్ణారావుకు మంత్రి పరామర్శ

తణుకు : మాజీ ఎమ్మెల్యే ముళ్ళపూడి వెంకట కృష్ణారావు అనారోగ్యంగా ఉండడంతో ఆయనను మంత్రి పైడికొండల మాణిక్యాలరావు బుధవారం తణుకు మండలం ముద్దాపురం గ్రామంలోని ఆయన ఇంటి వద్ద పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులు పైడి కృష్ణయ్య, అసెంబ్లీ కన్వీనర్ మల్లిన రాధాకృష్ణ, మండల అధ్యక్షుడు సింహాద్రి లక్ష్మణకుమార్‌గుప్త, సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని వీరాస్వామి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ బూరుగుపల్లి త్రినాధరావు ఉన్నారు.

మండలానికి కొత్త మాస్టార్లు

అత్తిలి : ఇటీవల జరిగిన ఉపాధ్యాయల బదిలీల్లో అత్తిలి మండలం నుంచి 25 మంది ఉపాధ్యాయులు ఇతర మండలాలకు బదిలీపై వెళ్లారని మండల విద్యాశాఖాధికారి సబ్బితి నర్శింహమూర్తి తెలిపారు. బుధవారం ఎంఈవో కార్యాలయంలో జరిగిన సమావేశానికి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వారి బదిలీలతో ఖాళీ అయిన ఆయా స్థానాల్లోకి కొత్తగా వచ్చిన 23 మంది ఉపాధ్యాయులకు జాయినింగ్ ఆర్డర్లను ఎంఈవో అందజేశారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగించుకోవాలి

తాడేపల్లిగూడెం అర్బన్ : ప్రభుత్వం సంక్షేమ పథ కాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగించు కుని లబ్ధి పొందాలని 12వ వార్డు కౌన్సిలర్ శ్రీరాముల విజయ లక్ష్మి కోరారు. స్థానిక 12వ వార్డులో నూతనంగా మంజూ రైన పెన్షన్లను లబ్ధిదారులకు ఆమె బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టు కుని సంక్షేమ పథకాలను రూపొం దించారన్నారు. ఏఎంసీ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకుడు దాట్ల జగన్నాథరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల పక్షాన్న నిలిచిందన్నారు. కార్యక్రమంలో శ్రీరాము ల నాగేశ్వరరావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

క్యూబాపై ఆంక్షలు ఎత్తివేయాలి

తాడేపల్లిగూడెం అర్బన్: క్యూబాపై అమెరికా పెడు తున్న ఆంక్షలను ఎత్తి వేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. రైల్వేగూడ్స్‌షెడ్డు వర్కర్స్ యూనియన్ సమావేశం స్థానిక కార్యాలయంలో బుధవారం సత్తి కోదండ రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యతిథిగా పాల్గొన్న సీఐటీయూ నాయకుడు, యూనియన్ ప్రధాన కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న క్యూబాపై అమెరికా ఆంక్షలు విధించడం తగదన్నారు. కార్యక్రమంలో తేతలి నాగిరెడ్డి, ఎస్‌వీఎస్ రెడ్డి, మేడపాటి గుర్రెడ్డి, అడపా ఆంజనేయులు, బుద్దాల రామారావు, కర్రి శ్రీనివాసరెడ్డి, గాది వెంకట్రావు, కర్రి సుబ్బిరెడ్డి, ఆకుల నారాయణ, జీ భాస్రరరెడ్డి, కర్రి సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● హలో..హలో..

తాడేపల్లిగూడెం మునిసిపల్ అధికారుల ఫోన్ నెంబర్‌లు

నిమ్మగడ్డ బాలాజీ - కమిషనర్ - 98499 05814
సంగీతరావు - అసిస్టెంట్ కమిషనర్ - 98499 08137
ఎం. బ్రహ్మాజీ - మునిసిపల్ ఇంజనీర్ - 76808 42244
ఎ.మధుసూదనరావు - అసిస్టెంట్ సిటీప్లానర్ - 98662 53149
కేవీ నాగశాస్త్రులు - టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ - 94928 34364
పి.వరప్రసాద్ - రెవెన్యూ ఆఫీసర్ - 98499 07170
వై.వెంకటరమణ - డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - 77320 88949
పి.త్రినాథరావు - డీఈ - 95021 55869
బి. విజయదుర్గ - డీఈ - 94407 68373
డి.రామకృష్ణ - ఏఈ - 90306 37489
సీహెచ్ కృష్ణమూర్తి - ఏఈ - 99086 37982
కేవీఎంవీ ఆదినారాయణ - ఏఈ - 94904 79700
కె.వెంకటలక్ష్మి - ఏఈ - 94923 59405
టి.బాలాజీ- టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ - 98499 07173

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

మంత్రి మాణిక్యాలరావు


బలుసులమ్మగుడి వద్ద మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలిస్తున్న మంత్రి మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం అర్బన్ : మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించడం ద్వారా దేశాభివృద్ధికి దోహదపడతారని మంత్రి మాణిక్యాలరావు అన్నారు. స్థానిక పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో బలుసులమ్మ ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉత్పత్తుల ప్రదర్శనను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా వికాశాన్ని పెంచే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను రూపొందిస్తున్నాయన్నారు. ప్రతి మహిళ నెలకు రూ.10వేలు సంపాదించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించిందన్నారు. ప్రతి శుక్రవారం బలుసులమ్మల ఆలయం వద్ద స్టాల్స్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. మునిసిపల్ వైస్‌చైర్మన్ కిల్లాడి ప్రసాద్ స్టాల్స్‌ను ప్రారంభించి మాట్లాడుతూ మహిళా స్వావలంభన దిశగా రాష్ట్రప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. మెప్మా పీడీ ప్రకాశరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా డ్వాక్రా సంఘాల మహిళలకు రుణాలు అందాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కంచుమర్తి నాగేశ్వరరావు, కౌన్సిలర్లు ఎగ్గిన నాగబాబు, సింగం సుబ్బారావు, కొల్లి రమావతి, శ్రీరాముల విజయలక్ష్మి, రామిశెట్టి సురేష్, మునిసిపల్ కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీ, సీఎంఎం ఝాన్సీరాణి, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

'అర్బన్‌హౌసింగ్‌లో నియోజకవర్గంలో అందరికీ అవకాశం'

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

తాడేపల్లిగూడెంలో నిర్మిస్తున్న అర్బన్‌హౌసింగ్‌లో నియోజకవర్గంలో గూడు లేని వారందరికి అవకాశం కల్పించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు వద్ద ప్రతిపాదించనున్నట్టు దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తెలిపారు. రెవెన్యూ, హౌసింగ్ బోర్డు, హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం, పెంటపాడు మండలంలో ఇల్లులేని పేదలకు విమానాశ్రయభూముల్లోనే అర్బన్‌హౌసింగ్ స్కీము పథకంలో ఇళ్ళు మంజూరు చేసే విషయమై ముఖ్యమంత్రి సంప్రదించనున్నట్టు తెలిపారు. మరో 50 ఎకరాల భూమి ఇచ్చే అవకాశం ఉన్నందున నియోజకవర్గంలో అందరికి ఇళ్ళు ఇప్పించే అవకాశం ఉందన్నారు.

ఆసుపత్రిని విమర్శిస్తే ప్రభుత్వాన్ని విమర్శించినట్టే ..

ఏరియా ఆసుపత్రిలో అవినీతి జరుగుతుందంటూ మునిసిపల్ వైస్ చైర్మన్ కిలాడి ప్రసాద్ వ్యాఖ్యానించడంపై మంత్రి ఘాటుగా స్పందించారు. ఏరియా ఆసుపత్రిగా చైర్మన్‌గా ఉన్న గట్టిం మాణిక్యాలరావు, కైండ్‌నెస్ సొసైటీ, లయన్స్ క్లబ్‌ల ద్వారా ఎన్నో సేవలు అందిస్తున్నారని గుర్తుచేశారు. అటువంటి వ్యక్తిని గురించి మాట్లాడే అర్హత ప్రసాద్‌కు లేదన్నారు. అవినీతిని ఆయన నిరూపించాలన్నారు. ప్రభుత్వం ఆసుపత్రుల అభివృద్ధికి ఎన్నోచర్యలు తీసుకుంటుంటే వైస్ చైర్మన్‌గా బాధ్యత మరిచి వ్యాఖ్యలు చేస్తే అది ప్రభుత్వం పై ప్రభావం చూపుతుందన్న విషయాన్ని గ్రహించాలని మంత్రి స్పష్టం చేశారు. సమావేశంలో యెగ్గిననాగబాబు, పట్టణాధ్యక్షులు కర్రిప్రభాకరబాలాజీ, పోతుల అన్నవరం, కౌన్సిలర్‌లు దేవాడ అరుణ, కోటరాంబాబు, పాల్గొన్నారు.

ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలి


కాపునాడు మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం అర్బన్ : ముద్రగడ చేపట్టిన పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని కాపునాడు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణదేవరాయ కాపు కల్యాణ మండపం వద్ద బుధవారం పట్టణ కాపునాడు, కాపుయువత ఆధ్వర్యంలో వినూత్నంగా కంచాలు

కాపునాడు ఆధ్వర్యంలో నిరసన

వాయిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కాపులకు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు ఆమలు చేయాలని ముద్రగడ పాదయాత్ర చేపడితే అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాపునాడు రాష్ట్రనాయకుడు నరిసే సోమేశ్వరరావు, పట్టణ కాపునాడు అధ్యక్షుడు మాకా శ్రీనివాస్, పట్టణ కాపుయువత అధ్యక్షుడు మారిశెట్టి అజయ్, బాలబొమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా విభాగం ఆధ్వర్యంలో.. పట్టణ కాపునాడు మహిళా విభాగం ఆధ్వర్యంలో బుధవారం కంచాలను మోగిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ముద్రగడ పద్మనాభం శాంతి యుతంగా పాదయాత్రకు ఉపక్రమిస్తున్న సమయంలో అడ్డుకోవడం తగదన్నారు. కాపు మహిళ జిల్లా అధ్యక్షురాలు కొత్తపల్లి సుబ్బలక్ష్మి, కర్రా స్నేహశారద ఉద్యమానికి నాయకత్వం వహించారు.

పింగళి వెంకయ్యకు ఘననివాళి

తాడేపల్లిగూడెం అర్బన్ : జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు ఘననివాళి అర్పిస్తూ తాడేపల్లిగూడెం ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ ఆధ్వర్యంలో బుధవారం కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు బీఐ రాజేంద్ర మాట్లాడుతూ 139వ పింగళి జయంతిని ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. జాతీయ పతాకాన్ని రూపకల్పన చేసిన వెంకయ్య ధన్యజీవి అని కొనియాడారు. కార్యదర్శి కేవీ అనిల్‌కుమార్ మాట్లాడుతూ గొప్ప విద్యావేత్త రచయిత స్వాతంత్ర్యసమరయోధులు గాంధేయవాది నిరాడంబరుడు పింగళి వెంకయ్య అని కొనియాడారు. పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని వాకర్స్ అసోసియేషన్ తీర్మానించింది. కార్యక్రమంలో వాకర్స్ నాయకులు బాకా వెంకటేశ్వరరావు, కె.నరసింహమూర్తి, రాగిరెడ్డి ప్రసాద్, పీఎన్ ప్రసాద్ దంపతులు, నూకరాజు, సతీష్, మాకా శ్రీనివాస్, రాచకొండ బుజ్జి, జీఎల్‌జీరావు పాల్గొని వెంకయ్యకు నివాళులు అర్పించారు.


వెంకయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న వాకర్స్ అసోసియేషన్ నాయకులు


తమ కుటుంబ సభ్యులను స్వస్థలానికి రప్పించాలని కోరుతూ గల్ఫ్ హెల్ప్ సేవా కేంద్రం అధ్యక్షుడు గట్టిం మాణిక్యాలరావుకు వినతిపత్రం అందిస్తున్న బంధువులు

● 'గల్ఫ్ హెల్ప్'లో వినతులు

తాడేపల్లిగూడెం టౌన్ : గల్ఫ్ మోజును విదేశాలకు వెళ్ళి అక్కడ రకరకాలుగా చిత్రహింసలకు గురికావడంతో కొందరు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని ప్రవసాంధ్రుల సేవా కేంద్రం అధ్యక్షుడు గట్టిం మాణిక్యాలరావు పేర్కొన్నారు. గల్ఫ్ హెల్ప్ సెంటర్‌లో ప్రతీ బుధవారం నిర్వహించే 'గల్ఫ్ హెల్ప్' కార్యక్రమానికి బాధితుల కుటుంబసభ్యులు పలువురు విచ్చేసి తమ కుటుంబ సభ్యులను గల్ఫ్ నుంచి తీసుకురావాలని వినతిపత్రాలు అందించారు. ఉంగుటూరు మండలం కోనేరుపేటకు చెందిన అమ్మిరాజు, భీమడోలు మండలం గుండుగొలనుకు చెందిన మార్తమ్మ, గణపవరం మండలం పిప్పరకు చెందిన జుత్తిగ పూజ, కొవ్వూరు మండలానికి చెందిన రాపాక రామలక్ష్మిలు గల్ఫ్‌లో చిక్కుకుని కష్టాలు పడుతున్నారని వారిని స్వదేశానికి రప్పించాలని గట్టింకు వినతి పత్రాలు అందించారు. భీమవరం పట్టణానికి చెందిన కొల్లేటి టి. విజయ జీవనోపాధి కోసం ఖత్తర్ వెళ్ళి అక్కడ మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని స్వగ్రామానికి గత నెల 29న తీసుకురావడంతో గట్టింను విజయ కుటుంబసభ్యులు అభినందించారు. కార్యక్రమంలో సాయి శ్రీ, సుమాంజలి, శివ పాల్గొన్నారు.

● 'రవీంద్రభారతి'లో ఇంగ్లీషు క్లబ్ వేడుకలు

తాడేపల్లిగూడెంటౌన్ : విద్యార్థులు భావ వ్యక్తీకరణ విషయంలో స్వేచ్ఛగా నిర్వహించాలనే ఉద్దేశ్యంతో తమ పాఠశాలలో ఇంగ్లీషు క్లబ్ వేడుకలు నిర్వహిస్తున్నట్టు రవీంద్ర భారతి పాఠశాల ప్రిన్సిపాల్ కవితాజ్యోతి పేర్కొన్నారు. జూబ్లీరోడ్డులోని రవీంద్రభారతి పాఠశాలలో బుధవారం ఇంగ్లీషు క్లబ్ వేడుకలను నిర్వహించారు. డీన్‌సౌజన్య, జోనల్‌ఇన్‌చార్జ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

● 'మద్దాల'కు ఘనంగా నివాళులు

తాడేపల్లిగూడెం టౌన్ : ఆరోగ్యం సహకరించకపోయినా సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో సాటి కళాకారుడిగా నటరత్న మద్దాల రామారావు కళాకారులకు, తమకు అందించిన సహకారం చిరస్థాయిగా ఉంటుందని మహిళాశిల్పి దేవికారాణి వడయార్ పేర్కొన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని ఉడయార్స్ అకాడమీ ఆవరణలో బుధవారం నిర్వహించిన మద్దాల రామారావు సంతాపసభ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పౌరాణిక నాటకాల పరంగా కళారంగానికి మద్దాల చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివన్నారు. కార్యక్రమంలో కోపల్లె శ్రీనివాస్, షేక్ ఖాసిం, బొద్దాని శ్రీను, శ్రీనివాస ఉడయార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల రంగస్థల వృత్తి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో...

ప్రముఖ పౌరాణిక రంగస్థల నటుడు, నటరత్న మద్దాల రామారావు మృతి నాటక రంగానికి తీరనిలోటని మండల రంగస్థల వృత్తి కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి దాసి ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. స్థానిక సంఘ కార్యాలయంలో మద్దాల మృతిని పురస్కరించుకుని సంతాపసభ కార్యక్రమం బుధవారం నిర్వహంచారు. సంఘాధ్యక్షుడు ఎమ్మార్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ రంగస్థల పౌరాణిక నాటకాలద్వారా తాడేపల్లిగూడెం కీర్తి ప్రతిష్టలను దశదిశలా వ్యాపింపజేసిన ఘనత మద్దాలదే అన్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు సబ్బినీసు కృష్ణ మోహన్, అల్లం శంకరరావు, దేవేంద్ర, జయకుమార్, పీవీ కృష్ణ, ఎం.కార్తిక్, సుబ్రహ్మణ్యం, పీవీఎస్ రామరాజు, సీహెచ్ సూరిబాబు, మల్లాది సూర్యనారాయణ, తదితరులు మద్దాల మృతికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పరిమెళ్ళ చిన్న శివాలయంలో ప్రత్యేక పూజలు

పెంటపాడు : మండలంలోని పరిమెళ్ళ చిన్నశివాలయంలో శ్రావణమాసం పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక పూజలు చేశా రు. ఆలయ అర్చకులు పూజ్యం శ్రీనివాసశర్మ, పండితులు ఐలూరి సూరిబాబు ఆధ్వర్యంలో ఏకాదశరుద్రహోమం, కుంకుమా ర్చనలు తదితర పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు మండల టీడీపీ సమావేశం

పెంటపాడు : పెంటపాడులోని జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు నివాసం వద్ద గురువారం మధ్యాహ్నం 3 గంటలకు తెలుగుదేశం పార్టీ మం డల అత్యవసర సమావేశం జరగనుంది. మండల టీడీపీ అధ్యక్షుడు మట్టా సత్యనారా యణ బుధవారం తెలిపారు.

ఒకే గూటికి..

- గురుకుల పాఠశాలలుగా సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లు
- వసతిగృహ నిర్వహణ భేష్
- త్వరలో ఆన్‌లైన్‌లో విద్యాబోధన
- విదేశీ ప్రొఫెసర్లతో త్వరలో వీడియో చాటింగ్



కడకట్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో స్టడీ అవర్స్

తాడేపల్లిగూడెం టౌన్ : ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులతో పాటు ఇంటర్మీడియట్ స్థాయి విద్యార్థుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్య క్రమాలను అమలు చేస్తోంది. ఇందుకోసం రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలతోపాటు వెనుకబడిన తరగతుల విద్యార్థుల వసతి గృహాలను సాంఘిక సంక్షేమ శాఖద్వారా గురుకుల పాఠశాలలుగా అభివృద్ధి చేసేందుకు నడుం బిగించింది. దీనిలో భాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని గురుకుల పాఠశాలల పరిధిలోని ఎస్సీ, బీసీ విద్యార్థిని, విద్యార్థుల వసతిగృహాల విలీన కార్యక్రమాన్ని ముందుగా చేపట్టింది. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురు కుల పాఠశాలలకు చెందిన మొత్తం హాస్టల్స్ 189 ఉన్నాయి. జిల్లా విషయానికి వచ్చేసరికి 7 బాలికల గురు కుల పాఠశాలలు, మరో 5 బాలుర, గురుకుల పాఠశా లలను నిర్వహిస్తున్నారు. బాలికల గురు కుల పాఠశాలలు జిల్లాలోని వట్లూరు, పోల సానపల్లి, ద్వారకాతిరుమల, గోపాలపురం, కొవ్వూరు, ఆచంట, జంగారెడ్డిగూడెంలో, బాలుర సంక్షేమ సంఘ గురుకుల పాఠశా లలు పెదవేగి, చింతలపూడి, ఆరుగొలను, తా డేపల్లిగూడెం, నరసాపురం ప్రాంతాల్లో ఉన్నాయి. ఈ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు సుమారు 8వేల మంది విద్యార్థులు చదువుతున్నారు.

తాడేపల్లిగూడెం కడకట్ల ప్రాంతంలో వేర్వేరుగా ఉన్న ఎస్సీ, బీసీ బాలుర వసతిగృహాలను ఏకం చేసింది. ఇక్కడ ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ గురుకులం (వసతిగృహం)లో మొత్తం 240 మంది విద్యార్థులు 5, 6, 7 తరగతులను అభ్యసిస్తున్నారు. గతంలో కడకట్ల ప్రాంతంలో విశాలమైన భవంతులలో విడివిడిగా కొనసాగిన ఈ వసతిగృహాలు నేడు ఒకే ప్రాంగణంలో ఒకే గొడుగుకిందికి సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహణలోకి వచ్చాయి. ప్రస్తుతం ఈ గురుకుల పాఠశాల ఎనిమిది మంది ఉపాధ్యాయులు, ఆరుగురు కాంట్రాక్ట్ కార్మికులు, హాస్టల్ వార్డన్లతో కొనసాగుతోంది. కడకట్లలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు అందరికీ ఆంగ్ల మాధ్యమంలో విద్యాభ్యాసం అందుతోంది. ఇక్కడ నిర్వహిస్తున్న అన్ని తరగతుల విద్యార్థులకూ కంప్యూటర్‌పై పూర్తిస్థాయి అవగాహన కల్పించే ఉద్దేశంతో మరో వారం పదిరోజుల్లో డిజిటల్ తరగతులు ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపాల్ వివరించారు.

ఆన్‌లైన్ తరగతులు... విద్యార్థులను కంప్యూటర్ల వినియోగంలో నిష్ణాతులుగా తయారు చేసేందుకు ఆన్‌లైన్ తరగతులు ప్రారంభించనున్నారు. ప్రధానంగా ఇక్కడ ఉపాధ్యాయులే పాఠాలు చెప్పడానికి బదులుగా విద్యార్థులే సొంతంగా పాఠాలు బోధించే విధంగా బాలబోధకుల (లిటిల్ టీచర్స్) సిస్టంను అమలు చేయనున్నారు. వీడియో చాటింగ్ వంటి అత్యాధునిక సదుపాయాన్ని, స్కైప్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మరీ ముఖ్యంగా వీడియో చాటింగ్ ద్వారా విదేశీ ప్రొఫెసర్లతో విద్యార్థులు మాట్లాడేవిధంగా అవకాశాన్ని కల్పించనున్నారు.

కుంచనపల్లి ఉపసర్పంచ్‌పై అవిశ్వాసం

తాడేపల్లిగూడెం రూరల్ : కుంచనపల్లి ఉపసర్పంచ్ గుమమళ్ల సీతారాముపై గ్రామ పంచాయతీ పాలకవర్గం అవిశ్వాసం ప్రకటించింది. ఈమేరకు ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించాలని ఆర్డీవో కార్యాలయ ఏవోకు సర్పంచ్ జువ్వల మణికుమారి, ఎంపీటీసీ కోనాల మురళీమోహన్ వినతిపత్రం సమర్పించారు. పంచాయతీలో 12 మంది వార్డు సభ్యులు ఉండగా 9 మంది వార్డు సభ్యులు సీతారాముని ఉపసర్పంచ్ పదవి నుంచి తొలగించాలని అవిశ్వాసం ప్రకటించారు. గతంలో ఎన్నికల సమయంలో పెద్దల సమక్షంలో ఒప్పందం ప్రకారం ఉపసర్పంచ్‌గా అయిన సీతారాము ఒప్పందం ప్రకారం రెండున్నరేళ్లకు పదవి నుంచి తప్పుకోవాల్సి ఉందని సర్పంచ్ మణి కుమారి పేర్కొన్నారు. కానీ ఒప్పందం ప్రకారం రాజీనామా చేయకపోవడంతో నాలుగేళ్ల వరకు అవిశ్వాసం ప్రకటిం చరాదనే నిబంధన వల్ల ఇప్పటి వరకూ వేచి ఉన్నామని ఇప్పటికీ ఆయన పదవికి రాజీనామా చేయలేదని దీంతో అవిశ్వాసం ప్రకటించాల్సి వచ్చిందన్నారు.

ఎట్టకేలకు డీటీ కుర్చీ భర్తీ

- నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనురాధ
- ఇంకా ఖాళీగానే సీనియర్ అసిస్టెంట్ కుర్చీ

ఆంధ్రజ్యోతి ABN ఎఫెక్ట్


డీటీగా బాధ్యతలను చేపట్టిన అనురాధ

పెంటపాడు : మండల తహసీల్దార్ కార్యాలయంలో ఎట్టకేలకు డీటీ పోస్టు భర్తీ అయ్యింది. ఇంతకు ముందుకు డీటీగా పనిచేసిన సత్యనారాయణ తన పదవీకాలం ముగి యడంతో గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో పదవీ విర మణ చేశారు. అప్పటి నుంచి ఈ పోస్టు భర్తీకి నోచుకో లేదు. ఎట్టకేలకు ఏలూరు కలెక్టరేట్‌లో సీనియర్ అసి స్టెంట్‌గా పనిచేసిన పి.అనురాధ పదోన్నతిపై బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో డీటీగా బాధ్యతలను చేపట్టారు. అయితే కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పోస్టు కూడా ఇంతవరకు భర్తీకి నోచుకోలేదు. ఇంతకు ముందుకు సీని యర్ అసిస్టెంట్‌గా పనిచేసిన శేషగిరిరావు పదోన్నతి పొంది కుక్కునూరు డీటీగా గత సంవత్సరం జూన్‌లో వెళ్ళారు. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగానే ఉంది. ఈ సంవత్సరం జూన్‌లో కలెక్టరేట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న యశ్వంత్ బదిలీపై పెంటపాడు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. అయితే వారం రోజులు కూడా గడవక ముందే కలెక్టరేట్‌కు తిరిగి వచ్చేయాలని ఆదేశాలు రావడంతో ఆయన మరలా కలెక్టరేట్‌కు వెళ్ళిపో యారు. దీంతో మరలా సీనియర్ అసిస్టెంట్ కుర్చీ ఖాళీగానే మిగిలింది. ‘ తహసీల్దార్ కార్యాలయంలో కుర్చీలు ఖాళీ’ అంటూ ‘ఆంధ్రజ్యోతి’ పలుమార్లు కథనాలను ప్రచురించింది. కనీసం ఇప్పటికైనా కార్యా లయంలో డీటీ పోస్టు భర్తీ కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ అసిస్టెంట్ పోస్టును కూడా త్వరగా భర్తీ చేయాలని కోరుతున్నారు.


వైద్యసేవలను పరిశీలిస్తున్న ఎంపీసీ చైర్మన్ పాతూరి

104 వైద్య సేవలు పరిశీలన

పెంటపాడు : 104 వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి అన్నారు. కె.పెంటపాడు పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన 104 వైద్య సేవలను పాతూరి పరిశీలించారు. డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది లక్ష్మి, గోవర్ధన్, పి.శ్రీనివాస్, కుమారి పాల్గొన్నారు.

ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి

ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి


అంగన్‌వాడీ టీచర్ రోజాకు ప్లేటులు, గ్లాసులు అందజేస్తున్న స్టాఫ్‌నర్స్ సూర్యకుమారి

పెంటపాడు : పుట్టిన పిల్లలకు ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే తాగించాలని ఐసీడీఎస్ గణపవరం ప్రాజక్టు సీడీపీవో పద్మావతి అన్నారు. పెంటపాడు స్థానిక బీసీ వసతి గృహంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీడీపీవో పద్మావతి మాట్లాడుతూ ఆరు నెలలు దాటిన పిల్లలకు రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలను కూడా ఇవ్వాల న్నారు. పుట్టిన గంటలోపు పిల్లలకు తల్లి నుంచి వచ్చే ముర్రుపాలు తప్పనిసరిగా తాగించాలన్నారు. అంగన్‌వాడీ కా ర్యకర్తలు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కల్పిస్తున్న సదుపాయాలను గర్భిణులకు, బాలింతలకు , చిన్నారులకు అందేలా చూడాల న్నారు. అనంతరం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్న సూర్యకుమారి 115 అంగన్‌వాడీ కేంద్రం లో చిన్నారులకు ప్లేటులు, గ్లాసులను అంగన్‌వాడీ టీచర్ రోజాకు అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సెక్టార్ సూపర్ వైజర్లు విశాలాక్షి, రూత్‌కుమారి, శారద, అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు సంజీవని

తాడేపల్లిగూడెం రూరల్ : తల్లిపాలే బిడ్డకు సంజీవని వంటివని అంగన్‌వాడీ కార్యకర్తలు మండలంలోని మారంపల్లిలో ర్యాలీ నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాలపై గర్భిణులు , బాలింతలకు అవగాహ న కార్యక్రమం నిర్వహించారు. ఉపసర్పంచ్ సరిపల్లె చిట్టిబాబు మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు శ్రేష్ఠకరమన్నారు. అంగన్ వాడీ కార్యకర్తలు తాతపూడి అన్నపూర్ణమ్మ, కొత్తా బంగారం, నాయకులు గెడ్డం మోషే తదితరులు పాల్గొన్నారు.

77 మంది ఉపాధ్యాయులు బదిలీ

తాడేపల్లిగూడెం రూరల్ : మండలంలో ఇటీవల నిర్వహించిన బదిలీ ల్లో 77 మంది బదిలీపై వెళ్లినట్లు ఎంఈవో హనుమ తెలిపారు. మండలం నుంచి 53 మంది ఉపాధ్యాయులు వెళ్లగా 50 మంది మండలానికి వచ్చారని మరో ముగ్గురు రావాల్సి ఉంది. రేషనలైజేషన్ ద్వారా మం డలం నుంచి 24 మంది బయట మండలా లకు వెళ్లగా 22 మంది ఇక్కడకు వచ్చారని వివరించారు. ఇందుల్లో మరో ఇద్దరు రావాల్సి ఉందని తెలిపారు.

ధనరాజుకు జడ్పీ చైర్మన్ పరామర్శ

పెంటపాడు : మండల సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షుడు బుద్దన ధనరాజు మాతృమూర్తి వీరమ్మ ఇటీవల మృతి చెందగా బుధవారం దశదిన కార్యక్రమం నిర్వహించారు. జడ్పీ చైర్మన్ బాపిరాజు హాజరై ధనరాజును పరామర్శిం చారు. జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు, ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి, జిల్లా టీడీపీ మహిళా కార్య దర్శి దాసరి కృష్ణవేణి, మండల టీడీపీ అధ్యక్షుడు మట్టా సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ కొల్లూరి బాబు, మం డల మాజీ ఉపాధ్యక్షుడు పడాల ఉమాశంకర్, నీటిసం ఘం అధ్యక్షుడు కొల్లూరి నాగరాజు, తదితరులు కార్యక్ర మంలో పాల్గొన్నారు.

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తాడేపల్లిగూడెం	:99854 11547
,, అర్బన్	:9912838999
,, టౌన్	:9966977066
,, రూరల్	:7386843577
పెంటపాడు	:9989983579

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	ఫిదా
లక్ష్మీనారాయణ-1	వాసుకీ
లక్ష్మీనారాయణ-2	దువ్వాడ జగన్నాథం
శేషమహల్	నిన్నుకోరి
చలపతి	మాయామాల్
వెంకట్రామా	గౌతమ్‌నంద
శ్రీపద్మజ	దండుపాళ్యం-2



ఉద్యోగి స్వరం



కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

జె. శ్రీను, కాంట్రాక్టు ఆరోగ్య కార్యకర్త

‘ వైద్య, ఆరోగ్య శాఖలో డీఎస్సీ ద్వారా మెరిట్ ప్రాతిపదిక పై ఉద్యోగం చేస్తూ ఉన్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. ఆరోగ్య శాఖలోని ఆయా పీహెచ్‌సీల పరిధిలోని గ్రామాల్లో 16సంవత్సరాలుగా మగ ఆరోగ్య కార్యకర్తలు(ఎంపీహెచ్‌ప మేల్) ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నాం. ప్రభుత్వం పర్మినెంట్ చేస్తామని, పీఆర్‌సీ అమలు చేస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చింది. అయితే ఇప్పటి వరకు ఈ విషయంపై ముందడుగు పడలేదు. 16సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్న ఎంతోమంది కాంట్రాక్టు వైద్యసిబ్బంది వివిధ ప్రమాదాల్లో మృత్యువాత పడ్డారు. వారికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందకపోవడంతో కుటుంబసభ్యులంతా రోడ్డున పడుతున్నారు. ’

● పాలకోడేరు

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కాళ్ళ :	9397139966
పాలకోడేరు :	9866283848
ఉండి :	9493476701
ఆకివీడు :	9440364437
„ రూరల్ :	9030966667

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	ఫిదా
విజయ మినీ ఏసీ	గౌతమ్ నంద
వెంకటలక్ష్మి	వాసుకి
సంగీత	మండే సూర్యుడు
శ్రీవెంకట గంగారత్నం	-----

మొరాయిస్తున్న ఫిల్టర్ బెడ్‌లు..

ప్రజలకు కలుషిత నీరే దిక్కు

కాళ్ళ : రక్షిత నీటిని అందించే పథకాలకు రక్షణ కరువైంది. పథకాల వద్ద ఫిల్టర్‌బెడ్‌లు సరిగా పని చేయకపోవడంతో కలుషిత నీరే ప్రజలకు ఆధారంగా మారింది. రక్షిత మంచినీటి పథకాలు సరిగా, సక్రమంగా పని చేయకపోవడం వల్ల తాగునీటిని కొనుగోలు చేయవలసిన దుస్థితి ఏర్పడింది. మంచినీటి పథకాల ఫిల్టర్‌బెడ్‌లు పడకేశాయి.

నెల రోజుల్లోగా ఇసుక మార్పిడి పనులు చేపడతాం..



బొండాడపేటలో ఒక్కో ఫిల్టర్‌ను రూ.1.50లక్షలతో నెల రోజుల్లోగా పనులు చేపడతాం. తాగునీటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయంగా బొండాడ ప్రాజెక్టు నుంచి తాగునీటిని ఒకపూట అందిస్తున్నాం. త్వరలోనే ప్రజల సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

టి శ్రీనివాసరావు(ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ).

స్వచ్ఛమైన నీరు అందక అవస్థలు..

స్వచ్ఛమైన నీటి కోసం బొండాడపేట గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 3వేల జనాభా గల గ్రామంలో మూడు ఫిల్టర్‌బెడ్‌లు ఉన్నాయి. ఫిల్టర్‌బెడ్‌లోకి నీరు ఊటవేస్తోంది. దీంతో ఫిల్టర్‌బెడ్‌లు నిరుపయోగంగా ఉన్నాయి. 40వేల లీటర్ల కెపాసిటీ గల ట్యాంకు ద్వారా చెరువుల్లోని నీటిని నేరుగా కుళాయిలకు అందిస్తున్నారు. ఆ నీరు వాడకానికి ఉపయోగిస్తున్నారు. లక్షా 50వేలు లీటర్ల కెపాసిటీ గల అదనపు ఓవర్‌హెడ్ ట్యాంకును నిర్మించారు. బొండాడ ప్రాజెక్టు చెరువు నుంచి కొత్త ట్యాంకులోకి నింపి నీటిని అందిస్తున్నారు. ఆ నీరు ఫిల్టర్ కావడం లేదు. ఫిల్టర్ బెడ్‌లో ఇసుక మార్పిడి చేసేందుకు రూ.4.50లక్షలతో ప్రతిపాదనలు చేశారు. ఫిల్టర్‌బెడ్‌లు పల్లంలో ఉండటంతో నీరు ఊరిపోతోంది. ఫిల్టర్‌బెడ్‌ల ఎత్తు పెంచి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటే రూ.40లక్షలు వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేశారు.



కలుషిత నీటితో ఉన్న బొండాడ చెరువు, ఫిల్టర్ బెడ్‌లో చేరిన మురుగు నీరు. శిథిలావస్థలో ఉన్న పాత ఓవర్ హెడ్ ట్యాంకు

వాటర్‌ప్లాంట్ నీరే దిక్కు...

మూడు ఫిల్టర్‌బెడ్‌లు పని చేయకపోవడంతో ఫిల్టర్ చేయకుండానే కుళాయిలకు నీటిని సరఫరా చేస్తున్నారు. కుళాయిల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందక ప్రజలు మినరల్ నీటిని కొనుగోలు చేస్తున్నారు.

‘దళితుల డిమాండ్లు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం’

పాలకోడేరు : గరగపర్రు గ్రామంలో సాంఘిక బహిష్కరణకు గురైన దళితుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థి సంఘ నాయకుడు చెరబండ రాజు అన్నారు. గరగపర్రు గ్రామంలోని దళిత వాడలో బుధవారం గరగపర్రు దళిత ఉద్యమ సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకుడు రాజు మాట్లాడుతూ గరగపర్రు దళితులను వెలివేసి నాలుగు నెలలు కావస్తోందన్నారు. హడావిడిగా మంత్రులు వచ్చి పది రోజుల్లో దళితుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి వెళ్ళిపోయారు తప్ప. నేటికీ ఏ సమస్యను పరిష్కరించలేదన్నారు. అదే విధంగా కె. రామకృష్ణ మాట్లాడుతూ గరగపర్రులో ఉద్యమం చేస్తున్న దళితులను విడదీసేందుకు ప్రభుత్వం, పోలీసులు కుట్రలు పన్నుతున్నారన్నారు. ఏదేమైనా దళితుల సమస్యలను నెరవేర్చే వరకు పోరాడుతామన్నారు. అదే విధంగా దళితుల సమస్యలపై ఈనెల 4వ తేదీన భీమవరంలో తలపెట్టిన సంఘీభావ సమావేశానికి దళితులంతా పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటికే ఢిల్లీలో 32మంది ఎంపీలను, ప్రముఖులను కలవడం జరిగిందని, గరగపర్రు సమస్య పై చర్చించి న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ ఉద్యమాన్ని జాతీయ స్థాయిలో ఉన్న నాయకులంతా స్పందించి న్యాయం చేస్తామనే తెలిపారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరిచర్ల రాజేష్, ఏసురత్నం, గిరి, తదితర మహిళలు పాల్గొన్నారు.



గరగపర్రులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

కొల్లేరు సమస్యను పరిష్కరించండి

ఆకివీడు రూరల్ : కొల్లేరు సమస్యను సత్వరమే పరిష్కరించాలని మంత్రి కామినేని శ్రీనివాస్‌కు విన్నవించినట్టు కొల్లేరు రైతు నేత భూపతి రాజు తిమ్మరాజు తెలిపారు. సిద్దాపురం పంచాయితీ కురుపాక సమీపంలోని కృష్ణా జిల్లా కైకలూరు మండలం కొట్టాడ గ్రామంలో మెగా పైపు లైను ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి కామినేనిని సమస్య వివరించామన్నారు. వేలాది మంది రైతుల జీవితంలో వెలుగు నింపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశామని తెలిపారు. సిద్దాపురం రహదారి పూర్తిగా ధ్వంసమైందని, దీనిపై నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయాలని ఆయన కోరానని పేర్కొన్నారు. కొల్లేరులో పంటకాలువలు తవ్వుకోవడాన్ని అటవీశాఖాధికారులు అడ్డుకున్నారని పంటకాల్వలు తవ్వుకోకపోతే సాగునీరు అందే పరిస్థితి ఉండదని ఆయన దృష్టికి తీసుకెళ్ళానని, మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.



మంత్రి కామినేనికి సమస్యను విన్నవిస్తున్న రైతు తిమ్మరాజు



శృంగవృక్షంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు

‘పొలం పిలుస్తోంది’ని రైతులు వినియోగించుకోవాలి

పాలకోడేరు : పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకే ప్రభుత్వం దీనిని చేపట్టిందని, ప్రతీరైతు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సి. జయవాసుకి కోరారు. మండలంలోని శృంగవృక్షం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయాధికారులు నిర్వహించారు. వ్యవసాయాధికారి మాట్లాడుతూ సార్వాసీజన్‌లో రైతులు పంటపొలాలను జాగ్రత్తగా సాగు చేసుకోవాలన్నారు. రైతులకు అవసరమైన విషయాలను ఎప్పటికప్పుడు తెలిపేందుకు తాము అందుబాటులో ఉంటామన్నారు. పురుగులు, చీడపీడలు, తెగుళ్ళను నివారించేందుకు రైతులు ఇష్టానుసారంగా పురుగుల మందులు వాడొద్దని, అధికారులు సూచించిన మేరకే వాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

6న వీఆర్వోల ప్రాంతీయ సదస్సు

కాళ్ళ : ఈనెల 6వ తేదీన విజయవాడలో వీఆర్వోల ప్రాంతీయ సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా వీఆర్వోల సంఘం అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి అప్పలాచార్యులు బుధవారం తెలిపారు. ప్రమోటి వీఆర్వోల గత సర్వీసును పరిగణలోకి తీసుకుని సీపీఎస్ నుంచి మినహాయించి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. జిల్లాల్లోని ప్రమోటి వీఆర్వోలు ఈ సమావేశానికి హాజరుకావాలన్నారు.



తహసీల్దార్‌కు స్వాగతం పలుకుతున్న రెవెన్యూ సిబ్బంది

కాళ్ల తహసీల్దార్‌గా ఎంవీ తిలక్ బాధ్యతల స్వీకరణ

కాళ్ళ : కాళ్ళ తహసీల్దార్‌గా ఎం.వి. తిలక్ బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈయన వీరవాసరం మండల తహసీల్దార్‌గా పని చేశారు. బదిలీ పై కాళ్ళ తహసీల్దార్‌గా వచ్చారు. ఈయన గతంలో కాళ్ళ డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్‌గా కూడా పని చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులు, వివిధ శాఖాధికారులు తిలక్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

గరగపర్రు బాధితులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం సత్వరమే నెరవేర్చాలి

పాలకోడేరు : గరగపర్రు బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున వచ్చిన మంత్రులు పితాని సత్యనారాయణ, నక్కా ఆనందబాబు, కేఎస్ జవహర్, జూపూడి, కారెం శివాజీ ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర సీతారాం డిమాం డ్ చేశారు. ఈ సందర్భంగా సీతారామ్ ఓ ప్రకటన విడుదల చేశారు. సీతారాం మాట్లాడుతూ పాత పంచాయతీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని అదే ప్రదేశంలో శాశ్వతంగా ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఆ కార్యాలయాన్ని అంబేద్కర్ భవనంగా ఏర్పాటు చేయాలని కోరారు. గరగపర్రు దళితులకు రావలసిన రాయితీలు తక్షణమే అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సాంఘిక బహిష్కరణకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

మండలానికి 301 కొత్త పింఛన్లు

ఆకివీడురూరల్ : ఆకివీడు మండలానికి 301 నూతన పింఛన్లు మంజూరు అయ్యాయని మండల అభివృద్ధి అధికారి శ్రీనాథ్ నాయిని తెలిపారు. వృద్ధాప్య పింఛన్లు 152, వితంతు పింఛన్లు 84, వికలాంగ పింఛన్లు 41, కల్లుగీత కార్మికులకు 24 మంజూరు అయినట్లు తెలిపారు. చినకాపవరం గ్రామానికి 11, గుమ్ములూరు 10, అప్పారావుపేట 7, తరటావ 5, కోళ్లపర్రు 10, రాజులపేట 7, చినిమిల్లిపాడు 13, సిద్దాపురం 21, దుంపగడప 23, ఐభీమవరం 12, చెరుకుమిల్లి 20, మందపాడు 6, అజ్జమూరు 5, ఆకివీడు 134, కుప్పనపూడి గ్రామానికి 17 చొప్పున నూతన పింఛన్లు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. మండలంలో 6,536 పింఛన్లు ద్వారా రూ. 73,56,500 అందజేస్తున్నట్లు ఆయన వివరించారు.

ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి

ఆకివీడు: ఆకివీడులో ట్రాఫిక్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించామని ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం రద్దీ సమయంలో ఎస్ టర్నింగ్, మెయిన్ సెంటర్లలో కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియంత్రించడానికి జాతీయరహదారికి ఇరువైపులా ఉన్న దుకాణాల ఎదుట వాహనాలు నిలుపరాదన్నారు. దుకాణాల యాజమాన్యానికి నోటీసులు జారీచేస్తామన్నారు. డివైడర్ బదులు రేడియం స్టిక్కర్స్ ఏర్పాటుచేశామని దాని వలన ట్రాఫిక్ కొంచెం నియంత్రింప గలుగుతున్నామన్నారు. కానిస్టేబుల్ రఘు, సూర్యనారాయణ ఉన్నారు.

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు


నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
ఫాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు




		వనామి రొయ్య ధర కేజీలో	
కట్లా-బొచ్చె	రూ.104=00	30 కౌంట్	రూ.430=00
శీలావతి	రూ.102=00	40 కౌంట్	రూ.350=00
పండుగప్ప	రూ.350=00	50 కౌంట్	రూ.310=00
గడ్డిచేప	రూ. 90=00	60 కౌంట్	రూ.260=00
రూప్‌చంద్	రూ. 85=00	70 కౌంట్	రూ.240=00
బంగారుతీగ	రూ. 90=00	80 కౌంట్	రూ.230=00
వాలుగ	రూ.140=00	90 కౌంట్	రూ.220=00
కొరమీను	రూ.330=00	100 కౌంట్	రూ.210=00
పంగస్	రూ. 59-00		

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్‌ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్‌అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

పంట కాల్వ కలుషితం

- కాలువకు ఆనుకుని రొయ్యల సాగు
- నేరుగా పంటకాల్వలోకే కలుషితనీరు
- అధికారులు, నీటి సంఘాల నిర్లక్ష్య
- రోగాల బారిన పడుతున్న ప్రజలు

కాళ్ళ : ప్రధాన పంటకాలువల వెంబడి రొయ్యలసాగు చేపడుతున్నారు. రొయ్యల చెరువుల్లోని కలుషిత నీరు నేరుగా పంటకాలువల్లోకి వదిలేస్తున్నారు. ఈ నీటినే తాగి వ్యాధుల బారిన పడుతున్నామని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మేడవరం, సీసలి, బొండాడ, కె లంక, అజ్జమూరు పంటకాలువలకు చేర్చి రొయ్యలసాగు భారీగా జరుగుతోంది. రొయ్యల చెరువుల్లోని కలుషిత నీరు యథేచ్ఛగా పంటకాలువల్లోకి వదిలేస్తున్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో ఉప్పునీటి శాతం ఎక్కువగా ఉందని, నీటిని తాగలేకపోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచినీటి చెరువుల్లో ఉప్పునీటి శాతం పెరగడానికి ఇవి ప్రధానకారణంగా నిలుస్తున్నాయి. మంచినీటి చెరువు ఎగువ ప్రాంతంలో రొయ్యల చెరువుల్లోని నీటిని పంటకాలువల్లోకి వదలడంతో ఆ నీటిని మంచినీటి చెరువులకు నింపుతున్నారని, దీనితో నీరు కలుషితమవుతోందన్నారు. ఈ విషయాన్ని అటు అధికారులకు విన్నవించినా పట్టించుకునేవారు కరువయ్యారు. పంటకాలువల్లోకి కలుషిత నీటిని వదులుతున్నా అటు అధికారులు, ఇటు నీటిసంఘాలు పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలుషిత నీటి వల్ల ప్రజల ఆరోగ్యం పై ప్రభావం చూపుతున్న రొయ్యల చెరువుల నీరు పంటకాలువల్లో వదలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



సీసలి గ్రామ పరిధిలో కాల్వ లోకి వదులుతున్న కలుషిత జలాలు

అభివృద్ధే ధ్యేయంగా కృషి భేష్..

మహదేవపట్నం పంచాయతీ సభ్యులకు ఎమ్మెల్యే శివరామరాజు అభినందన

ఉండి: అభివృద్ధే ధ్యేయంగా పనిచేయడం అభినందనీయమని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. బుధవారం ఉండి మండలం మహదేవపట్నం పంచాయతీ పాలకవర్గం నాలుగేళ్ళు పూర్తయిన సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. సర్పంచ్, మండల టీడీపీ అధ్యక్షుడు జుత్తుగ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే శివరామరాజు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సర్పంచ్ శ్రీను, పంచాయతీ పాలకవర్గం కలిసికట్టుగా పనిచేసి మంచి అభివృద్ధిని సాధించారన్నారు. మహదేవపట్నం గ్రామాన్ని పట్నంగా తీర్చిదిద్దారన్నారు. మరిన్ని నిధులు గ్రామానికి అందిస్తానని ఎమ్మెల్యే శివరామరాజు భరోసా ఇచ్చారు. సర్పంచ్ జుత్తుగ శ్రీను మాట్లాడుతూ ఎంపీ గోకరాజు గంగతాతరాజు, ఎమ్మెల్యే శివరామరాజు అందించిన సహకారం మరువలేనిదన్నారు. సుమారుగా 8 కోట్లుతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. దత్తత గ్రామంలో సమస్యలను గుర్తించి వాటిని ప్రాధాన్య క్రమంలో పరిష్కరించడం జరిగిందన్నారు. అంగన్‌వాడి కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించామని, అలాగే తాగునీటిపై దృష్టిపెట్టి ప్రత్యేక ఫిల్టర్‌బెడ్స్‌ను నిర్మించామన్నారు. ఇంటింటికీ మంచినీటి కనెక్షన్ అందించినట్లు ఆయన తెలిపారు. పింఛన్ల పంపిణీ, హౌసింగ్‌లోన్లు, గ్రామంలో వంతెనల నిర్మాణం వంటివి చేశామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ తులసి, ఏఎంసీ వైస్‌చైర్మన్ జుత్తుగ నాగరాజు, ఉపసర్పంచ్ నరసింహమూర్తి, యంపీటీసీలు వనిమా సుబ్బలక్ష్మి, గంధం శ్రీనివాసరావు, వనిమా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మహదేవపట్నం పంచాయతీ సభ్యులను అభినందిస్తున్న ఎమ్మెల్యే శివ



శేషుబాబును సన్మానిస్తున్న గంగానమ్మ యూత్ నాయకులు

నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి

- వైసీపీ కార్యకర్తలకు ఎమ్మెల్సీ శేషుబాబు పిలుపు

ఆకివీడు: జగన్ ముఖ్యమంత్రి అయితేనే రాజన్న కలలు నెరవేరుతాయని మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు అన్నారు. బుధవారం ఒక ప్రైవేటు కార్యక్రమానికి ఆకివీడు వచ్చిన ఆయనను గంగానమ్మ యూత్ సభ్యులు సన్మానించారు. శేషుబాబు మాట్లాడుతూ జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకుడు కట్టా రవి, ఎంపీటీసీ పండు, నిమ్మల నాగు, మోటుపల్లి రాజు తదితరులు ఉన్నారు.

ధ్వంసమైన రహదారి

ఆకివీడు: నరకానికి నిలువెత్తు ఈ రోడ్డు. జాతీయ రహదారి నుంచి ఆకివీడు-దుంపగడప-సిద్దాపురం వెళ్ళేందుకు ముందుగా స్థానిక దొరగారి చెరువు రోడ్డు సుమారు అర కిలోమీటర మేర రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ఇటీవల సంబంధిత అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేసి స్పీడ్ బ్రేకర్లు వేశి చేతులు దులుపుకున్నారు. రైల్వే వ్యాగన్లు లోడ్ చేయడానికి ఈ రహదారి గుండా రైస్ మిల్లర్లకు సంబంధించి బియ్యం లారీలు తరచూ వెళ్ళతుంటాయి, అంతే కాకుండా చేపల లారీలు వెళ్ళతాయి. ఈ అర కిలో మీటర్ మేర రహదారిలో దుకాణాలున్నాయి. ఈ లారీలు వెళ్ళేటప్పుడు రాళ్ళు వెళ్ళి దుకాణాల యజమానులకు తగులుతున్నాయి. బార్బర్ షాపు అద్దం కూడా పగిలిన సంఘటన ఉంది. సీపీఎం నేతలు తదితరులు అనేకసార్లు ఆందోళనలు చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన నిధులు రాలేదంటూ చేతులెత్తేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు-అధికారులు స్పందించి రహదారి పునర్నిర్మించాలని కోరుతున్నారు.



భారీ వర్షాలకు పూర్తిగా ధ్వంసమైన దొరగారి చెరువు రోడ్డు

జగన్మోహన్ సేవలు అభినందనీయం

ఉండి: మార్కెట్‌యార్డులో సహాయ మార్కెట్ సూపర్‌వైజర్‌గా పనిచేసి మంచి సేవలను అందించిన జగన్‌మోహన్ సేవలు అభినందనీయమని మార్కెట్‌యార్డు చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు అన్నారు. ఉండి మార్కెట్‌యార్డులో అసిస్టెంట్ సూపర్‌వైజర్‌గా పనిచేసి పదవీవిరమణ చేసిన జగన్‌మోహన్‌కు అభినందనసభ, సత్కారం జరిగింది. చైర్మన్ సాంబశివరాజు మాట్లాడుతూ ఎంతో నిబద్ధతతో ఆయన బాధ్యతలను నిర్వహించి అందరికి ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు. అనంతరం రిటైర్మెంట్‌కు సంబంధించి ఆయనకు రావలసిన బెనిఫిట్స్‌ను చెక్కురూపంలో అందించారు. ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి సౌందర్యవతి, సూపర్‌వైజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జగన్మోహన్‌ను అభినందిస్తున్న చిత్రం

తాగునీటి పైపులు లీకు..

ఆకివీడు : గ్రామాల్లోని కలుషిత మంచినీటి వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. అనాల చెరువు నుంచి దొరగారి చెరువు ట్యాంకు నింపేందుకు సరఫరా అవుతున్న నీటి గొట్టం స్థానిక వెంకటలక్ష్మి థియేటర్ ఎదురుగా ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్‌రూమ్ దగ్గర పగలడంతో లీకవుతున్న నీటిని పక్కనే ఉన్న గంగానమ్మకోడు మురుగు కాల్వలోకి అధికారులు మళ్లించారు. దీనిపై కార్యదర్శి దాగూర్‌ను ప్రశ్నించగా వర్షాలు వల్ల వర్కర్లు రావడంలేదని వచ్చిన వెంటనే మరమ్మతులు చేయిస్తామన్నారు.



లీకవుతున్న పైపు

నీటి వృథా. అరికట్టేదెలా

కళింగపాలెం(ఆకివీడురూరల్) : కుళాయికి పైపులేకపోవడంతో నీరు వృథాగా కారిపోతున్నది. ఇచ్చే కొద్దిపాటి నీరు సక్రమంగా కుళాయి లేకపోవడంతో నేలపాలవుతున్నదని చినమిల్లిపాడు గ్రామస్థులు వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



లీకవుతున్న కుళాయి

అర్హులకు అందని పథకాలు

గడపగడపకు వైసీపీలో కన్వీనర్ వాసుబాబు

ఉంగుటూరు: ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరి స్తోందని కనీసం అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అమ లు చేయడంలో విఫలమైందని ఉంగుటూరు నియోజక వర్గ వైసీపీ కన్వీనర్ పుప్పాల వాసుబాబు ఆరోపించారు. బుధవారం ఉంగుటూరు మండలం నాచుగుంట శివారు యర్రమళ్ళలో గడపగడపకు వైసీపీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల వైసీపీ కన్వీనర్ మరడా వెంకట మంగారావు, స్థానిక నాయకులు సోమశేఖర్, వంకిన వెంకటరత్నం, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగి స్వరం



ఆరోగ్య సహాయకుల పోస్టులు భర్తీచేయాలి

నామాలరాజు, వైద్య,ఆరోగ్య ఉద్యోగుల సంఘం నాయకులు

ఖాళీగా ఉన్న పురుష ఆరోగ్య సహా యకుల పోస్టులు భర్తీ చేయాలి. ఒప్పంద ఆరోగ్య సహాయకులుగా ఆర్డర్ ఆఫ్ మెరిట్ రోస్టర్ పద్ధతుల్లో నియమింపబడి కొన్నేళ్లుగా పనిచే స్తున్న వారిని రెగ్యులర్‌చేయాలి. ఒప్పంద ఉద్యోగులందరికీ రెగ్యులర్ ఉద్యోగులతో పాటు బాండ్‌తో నిమిత్తం లేకుండా ప్రతి నెల 1వ తే దీ జీతాలు చెల్లించాలి. వెంటనే కొన సాగింపు ఉత్తర్వులు ఇవ్వాలి.

● గణపవరం

మద్దాల మృతికి సంతాపం

ఉంగుటూరు: ప్రముఖ రంగస్థల కళా కారుడు మద్దాల రామారావు మృతికి జిల్లా కళాకారుల సంఘం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం ఉంగుటూరులో జరిగిన సభకు నియోజకవర్గ కన్వీనర్ చల్లా సూర్యారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా రంగస్థల క ళాకారుల అధ్యక్షులు బొడ్డేపల్లి అప్పారావు మాట్లాడుతూ మద్దాల రామారావు మృతి కళారంగానికి తీరనిలోటన్నారు. సంతాపం తెలిపిన వారిలో వెజ్జు చౌదరయ్యనాయుడు తదితరులు ఉన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఉంగుటూరు	:9848050089
భీమడోలు	:9440396818
గణపవరం	:9949396998
నిడమర్రు	:8341412277

సినిమా గైడ్

గణపవరం :

మహాలక్ష్మి	ఫిదా
కుమారి	గౌతమ్ నంద

భీమడోలు :

శ్రీనివాస	గౌతమ్ నంద
శ్రీ వెంకటేశ్వర	---

విరిగిన చెట్లు.. ఒరిగిన స్తంభం



భీమడోలు జంక్షన్‌లో పడి పోయేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్‌స్తంభం

భీమడోలులో భారీ వర్షం

గణపవరం మండలంలో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం

భీమడోలు: భీమడోలు గ్రామంలో బుధ వారం ఉదయం కురిసిన భారీ వర్షం కారణంగా పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈదురుగాలులతో కూడిన వర్షం సుమారు అరగంటపాటు కురవడంతో పలుచోట్ల చెట్లు నేలకొరిగాయి. గ్రామాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లాయి. దీంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. గ్రామంలో నెంబరు-3 ప్రాథ మిక పాఠశాల ప్రాంగణంలోకి వర్షపునీరు చేరి విద్యా ర్థులు ఇక్కట్లకు గురయ్యారు. భీమడోలు జంక్షన్‌లో ఆరోగ్య మాత ఆసుపత్రి ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభం ఈదురు గాలులకు ఒరిగిపోవడంతో ఈ రహ దారి గుండా వెళ్ళే ప్రయాణికులు స్తంభం ఎప్పుడు ప డిపోతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. స్తంభం పడిపోయే స్థితిలో ఉన్నప్పటికీ విద్యుత్ శా ఖాధికారులు దీనిపై దృష్టి సారించకపోవడం గమనార్హం.

గణపవరం, నిడమర్రు మండలాల్లో...

గణపవరం: బుధవారం ఉదయం కురిసిన భారీ వర్షా నికి గణపవరం, నిడమర్రు మండలాల్లో పల్లపు ప్రాంతాలు, రహదారులు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కురిసిన భారీవర్షాలకు, ఈదురు గాలులకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నిడమర్రు మండలంలోని భువనపల్లి, నిడమర్రు, తోకలపల్లి, బైనేపల్లి, అడవికొలను, చానమిల్లి, పత్తేపురం, మందలపర్రు రహదారు లన్నీ నీటితో నిండాయి.

గణపవరం మండలంలోని గణపవరం, సరిపల్లె, కోమర్రు, డికెవల్లి, చిలకంపాడు, పిప్పర, కేశవరం, అప్పన్నపేట, జల్లికా కినాడ, అర్ధవరం తదితర గ్రామాల్లో రహదారులు, పల్లపు ప్రాంతాలు నీట మునిగాయి. గణపవరం, చేబ్రోలు రహదా రిలో కూడా మోకాలు లోతు నీటితో నిండిపోవడంతో వాహ నదారులు ఇబ్బందులు పడ్డారు. ఆయా గ్రామాల్లో పారిశుధ్య పనులను వేగంగా చేపట్టి బ్లీచింగ్ చల్లేలా చర్యలు చేపట్టా లని వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది కూడా చర్యలు తీసు కోవాలని పలువురు కోరుతున్నారు.

గ్యాస్‌పై సబ్సిడీని కొనసాగించాలి : సీపీఎం



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

గణపవరం: కేంద్ర ప్రభుత్వం పేదలపై పెనుభారం మోపుతోందని సీపీఎం గణపవరం డివిజన్ కార్యదర్శి ఆంజనేయులు ఆరోపించారు. గ్యాస్‌పై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా బుధవారం గణప వరం సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చే శారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధి పనులకు నిధుల కోతను విధించారని, అంగన్‌వాడీలకు అందించే సౌకర్యాన్ని కుదించారన్నారు. ఇప్పుడు ప్రజలకు గ్యాస్ మరింత భారం చేసేలా విధానాలు ఉన్నాయన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం విధానాలు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నరసింహామూర్తి, శామ్యూల్, సుబ్బారావు, సువర్ణరాజు, గంగావతి తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

చేబ్రోలు లయన్స్ క్లబ్ ప్రమాణ స్వీకారం

ఉంగుటూరు: లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకో వాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కిషోర్‌బాబు అన్నారు. బుధ వారం చేబ్రోలు లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారో త్సవం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి లయన్స్ అధ్యక్షుడు రామచంద్రరాజు అధ్యక్షత వహించారు. లయన్స్ మాజీ గవర్నర్ ఈపూరి సత్యనారాయణ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షునిగా నగరపాటి వెంకట సత్యనారా యణ, కార్యదర్శిగా కడియాల వీరరాఘవరాజు, ఉపాధ్యక్షులుగా బళ్ళ త్రిమూర్తులు, చిట్టూరి గంగాధర రావు, కోశాధికారిగా అల్లూరి రామకృష్ణంరాజు, జాయింట్ సెక్రటరీగా మరడా వెంకట మంగా రావు, పలువురు కార్యవర్గసభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న చినమిల్లి వెంకట్రాయుడు

ముద్రగడ పాదయాత్రను అడ్డుకుంటే ఉద్యమం: చినమిల్లి

ఉంగుటూరు: ముద్రగడ పాదయాత్ర గురువారం ప్రారంభమవుతుందని జిల్లా కాపు సంఘం అధ్యక్షులు చినమిల్లి వెంకట్రాయుడు అన్నారు. బుధవారం కైకరంలో మండల కాపు సంఘం అధ్యక్షుడు యెగ్గిన ఇంద్రజిత్ ప్రసా దరావు నివాసంలో జరిగిన సమావేశంలో వెంకట్రాయుడు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ముద్రగడ పాదయాత్ర అడ్డుకుంటే జిల్లాస్థాయిలో ఉద్యమాన్ని నిర్వహిస్తామని అం దులో ప్రతి కాపు కుటుంబం నుంచి ఒకరు ఉద్యమంలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో కాపు సంఘం జిల్లా నా యకులు సోమేశ్వరరావు, మాకా శ్రీనివాస్, కొమ్మిన రామ కృష్ణ, కూనా పోతురాజు, పాపారావు బాబ్జి, పైడిముక్కల రామకృష్ణ, పుప్పాల గోపి, బాదరాల సుబ్రహ్మణ్యం, చల్లా సూర్యారావు, తోట రంగారావు, రౌతు రాములు పాల్గొన్నారు.



గణపవరంలో మాట్లాడుతున్న సీడీపీవో పద్మావతి

తల్లిపాలే దివ్యౌషధం

ఐసీడీయస్ ప్రాజెక్టు అధికారి పద్మావతి

గణపవరం: శిశువుకు తల్లిపాలు దివ్య ఔషధమని గణ పవరం ఐసీడీయస్ ప్రాజెక్టు అధికారి పద్మావతి అన్నారు. తల్లిపాల వారోత్సవాలను గణపవరంలో బుధవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పసిబిడ్డకు తల్లిపాలు పట్టించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఎంపీడీవో జి.పద్మ మాట్లాడుతూ క్రమం తప్పకుండా తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతులుగా ఉంటార న్నారు. పిల్లల్లో సహజ సిద్ధమైన రోగ నిరోధకశక్తి పెరుగు తుందని, తల్లిపాలు పిల్లలకు ఇవ్వడం వల్ల తల్లి, బిడ్డ మధ్య అనుబంధం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు డిఎల్ సరోజిని, ధనలక్ష్మి, జోషి, అంగన్‌వాడీ లు, బాలింతలు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు సత్కారం

ఉంగుటూరు: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధ్యాయుల సేవలు అమూల్యమని అక్కుపల్లి గోపవరం సర్పంచ్ మన్నే పోతురాజు అ న్నారు. బుధవారం అక్కుపల్లి గోకవరం పాఠశాల నుంచి బదిలీపై వెళ్ళిన గోళ్ళ సుబ్బారావుతో పాటు మరో ఇద్దరు ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆనందరావు, పాఠశాల విద్యాకమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి



చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు

భీమడోలు: ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగప రుచుకోవాలని ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సహా యనిధి చెక్కులను పంపిణీ చేశారు. ముప్పర్తిపాడు గ్రామా నికి చెందిన కొప్పాక సూర్యవతి ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. వైద్య ఖర్చు లకు ఇబ్బందులు పడుతున్న బాధితురాలు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయగా వైద్య ఖర్చులకు రెండు లక్షల రూపాయలను మంజూరు చేసింది. చెక్కును ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

'తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలి'

నిడమర్రు: కొల్లేటి గ్రామాల్లో మహిళలు తల్లిపాల ప్రాముఖ్య తను తెలుసుకోవాలని నిడమర్రు సర్పంచ్ ఇంటి ఉదయ్‌భాస్కర్ కోరారు. నిడమర్రులో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ మహిళల్లో అవగాహన రాహిత్యం వల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరగకపోవడానికి కారణమవుతుంద న్నారు. సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా క్రమం త ప్పకుండా తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరు గుతుందని అన్నారు. గ్రామ కార్యదర్శి నరసింహస్వామి, హెల్త్ ఆఫీసర్ రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.